


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

మంగళవారం 9-9-2025 పేజీలు : 24




# సిబ్బందిపై పోలీస్ బాస్ బాధ్యత

◆ విశాఖ పోలీసుశాఖలో ప్రత్యేక స్థానం
◆ పోలీసుల సంక్షేమానికి ప్రాధాన్యత



◆ సమస్యలపై సానుకూల స్పందన ◆ సాహసోపేతమైన నిర్ణయాలతో కొత్త ఒరవడి
◆ సీపీకి జై కొడుతున్న పోలీసు సిబ్బంది ◆ సిబ్బంది ఆరోగ్య భద్రత పై ప్రత్యేక దృష్టి
◆ కమిషరేట్ చరిత్రలో సిబ్బంది కి తొలి అడుగు





మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ విశాఖ పోలీసు శాఖలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఇదివరకు ఇక్కడ పని చేస్తున్న సిపిల కంటే భిన్నంగా ఈయన తన విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖ గౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నారు. తన మీద ఎన్ని ఒత్తిళ్లు ఉన్నప్పటికీ కూడా వాటికి తలంచకుండా

(తరువాయి 2వ పేజీలో)



## 553 కోట్లు ఐఎఫ్‌సీ నిధులతో
# స్మార్ట్ సిటీ అభివృద్ధి

● రూ.553 కోట్లతో జోన్ 2లో మురుగు నీటి శుద్ధికర్మాగారం
● జీవీఎంసీ-ఐఎఫ్‌సీ మధ్య కుదిరిన ఒప్పందం
● దేశంలో ఐఎఫ్‌సీ రుణం పొందిన తొలి కార్పొరేషన్‌గా జీవీఎంసీ రికార్డ్


6వ పేజీలో

# కార్పొరేటర్ల జల్సాలకు రెడీ..!

● ఉత్తర భారతదేశ విహార యాత్రకు షెడ్యూల్ ఖరారు ● అధ్యయన యాత్ర పేరుతో ఎంజాయ్‌మెంట్‌కు సిద్ధం ● 15 నుంచి 23 వరకు జైపూర్, జోధ్‌పూర్, జైసల్మర్, ఢిల్లీల్లో షికార్లు ● ఇందుకోసం రూ.1.54 కోట్లు ప్రజా ధనం ఖర్చు

2వ పేజీలో





● నేవీ సహకారం కోరిన అధికారులు
● హెలికాప్టర్ల సాయంతో రెస్క్యూ ఆపరేషన్

# మళ్లీ చెలరేగిన మంటలు..

2వ పేజీలో

## కూటమి ప్రభుత్వంలో
# మహిళకు రక్షణ లేదు

● సీతమ్మధారలో జరిగిన మూగ బాలిక అత్యాచారం ఘటన దారుణం ● విశాఖ అత్యాచారాలకు అడ్డాగా మారిపోయింది ● విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షులు కేకే రాజు

2వ పేజీలో






7వ పేజీలో

## పాండ్రంగిలో
# తప్పినపెను ప్రమాదం

● అతి వేగంతో అదుపు తప్పిన స్కూల్ బస్సు ● 30 మంది విద్యార్థులు, ఇద్దరు టీచర్స్‌కు తీవ్రగాయాలు ● స్ప్రింగ్ ఫీల్డ్ స్కూల్ యాజమాన్య నిర్లక్ష్య వైఖరి

# కార్పొరేటర్ల జల్సాలకు రెడీ..!

● ఉత్తర భారతదేశ విహార యాత్రకు షెడ్యూల్ ఖరారు
● అధ్యయన యాత్ర పేరుతో ఎంజాయ్‌మెంట్‌కు సిద్ధం
●15 నుంచి 23 వరకు జైపూర్, జోధ్‌పూర్, జైసల్మర్, ఢిల్లీల్లో షికార్లు ● ఇందుకోసం రూ.1.54 కోట్లు ప్రజా ధనం ఖర్చు

**మేజర్ న్యూస్, సిటీ బ్యూరో**

అధ్యయన యాత్ర పేరుతో కార్పొరేటర్లు విహార యాత్రకు సూట్ కేసులు సర్దేసుకుంటున్నారు. రూ.కోట్ల ప్రజాధనంతో ఉత్తర భారతదేశంలో జల్సాలకు సిద్ధమైపోతున్నారు. 9 రోజుల పాటు నాలుగు పర్యాటక నగరాల్లో షికార్లు కొట్టేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. వీరి టూర్‌కు సంబంధించి షెడ్యూల్ కూడా ఖరారైపోయింది. ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకు జైపూర్, జోధ్‌పూర్, జైసల్మర్, ఢిల్లీల్లో విహరించనున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జీవీఎంసీ కార్పొరేటర్లు అధ్యయన యాత్ర పేరులో ఏకంగా రూ.1.54 కోట్లు ఖర్చు చేస్తుండడాన్ని అందరూ తప్పుబడుతున్నారు. అయితే మరో ఆరు నెలల్లో పాలకవర్గ పాలన ముగుస్తుంది. దీంతో ఈలోగా ఖరీదైన విహార యాత్రకు ప్లాన్ చేసేశారు. దీనికి అధ్యయనం ముసుగు తొడిగారు.

**ప్రజా ధనం వృథా**

కార్పొరేటర్ల రవాణా, వసతి ఖర్చులకు భారీగా నిధులు ఖర్చు చేయడం పట్ల అన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అయినప్పటికీ కార్పొరేటర్లు వెనక్కు తగ్గడం లేదు. కార్పొరేటర్లతో పాటు అధికారులు మొత్తంగా 118 మంది ఈ టూర్‌కు వెళ్లనున్నారు. ఇందుకోసం జీవీఎంసీ నుంచి రూ.1.54 కోట్లు ప్రజాధనాన్ని ఖర్చు చేయనున్నారు. ఈ నిధులకు సంబంధించి కౌన్సిల్ సమావేశంలో ఆమోద ముద్ర వేశారు. ఇదిలా ఉంటే ఆరు నెలల్లో వీరి పదవీ కాలం ముగియనుంది. ఈ సమయంలో వీరు చేసిన అధ్యయన యాత్రతో ఎవరికి ఉపయోగమన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. కార్పొరేటర్లు గతంలో కూడా అధ్యయన యాత్ర పేరుతో షికార్లు చేశారు. కానీ ఇప్పటి వరకు వారు పర్యటించిన ప్రాంతాల్లో ఉన్న ప్రాజెక్టులను విశాఖలో అమలు చేసిన దాఖలాలు లేవు. కనీసం వాటిపై చర్చించిన సందర్భాలు లేవు. అయినప్పటికీ మరోసారి యాత్రకు నిర్ణయించారు.

**15 నుంచి 23 వరకు యాత్ర**

ఈ నెల 15 నుంచి 23 వరకు పలు పర్యాటక నగరాల్లో 118 మంది కార్పొరేటర్లు, అధికారులు పర్యటించనున్నారు. ఈ నెల 15న విశాఖ నుంచి విమానంలో జైపూర్‌కు వెళతారు. అక్కడకు వెళ్లిన తర్వాత సాయంత్రం హోటల్‌లో రెస్ట్ తీసుకుంటారు. 16వ తేదీ ఉదయం 10 గంటలకు జైపూర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను సందర్శిస్తారు. మధ్యాహ్నం భోజనం అయిన తర్వాత స్థానిక సందర్శనీయ స్థలాలను పర్యటిస్తారు. రాత్రి అక్కడే హోటల్‌లో బస చేస్తారు. మరుసటి రోజు 17వ తేదీ ఉదయం జైపూర్ నుంచి 335 కిలోమీటర్ల దూరంలో ఉండే జోధ్‌పూర్‌కు పయనమవుతారు. ఆరు గంటల ప్రయాణంలో మధ్యలో అజ్మీర్,పుష్కర్‌లను సందర్శిస్తారు. సాయంత్రం జోధ్‌పూర్‌కు చేరుకుని రాత్రి అక్కడే హోటల్‌లో బస చేస్తారు. 18వ తేదీ ఉదయం 10 గంటలకు అక్కడి మున్సిపల్ కార్పొరేషన్‌ను సందర్శించిన అనంతరం స్థానిక ప్రాంతాల్లో పర్యటిస్తారు. రాత్రి అక్కడే బస చేస్తారు. 19వ తేదీ ఉదయం జోధ్‌పూర్ నుంచి 288 కిలోమీటర్ల దూరంలో ఉండే జైసల్మీర్‌కు వెళతారు. రాత్రి అక్కడే బస చేస్తారు. 20వ తేదీ మొత్తం స్థానిక పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తారు. అలాగే అక్కడి డజర్ట్ సఫారీ చేస్తారు. రాత్రి అక్కడే ఉంటారు. 21వ తేదీ ఉదయం 7 గంటలకు ఢిల్లీకి పయనమవుతారు. 22వ తేదీ రోజంతా స్థానిక సందర్శనీయ స్థలాల్లో పర్యటించిన అనంతరం షాపింగ్, ఇతర వ్యక్తిగత వ్యవహారాలు చూసుకుంటారు. రాత్రి అక్కడే బస చేస్తారు. 23వ ఉదయం ఢిల్లీ నుంచి విమానంలో విశాఖకు చేరుకోవడంతో టూర్ ముగుస్తుంది.

## మళ్లీ చెలరేగిన మంటలు..

●మంటలను అదుపులోకి తెచ్చేందుకు కొనసాగుతున్న చర్యలు ● ట్యాంకర్ పేలితే భారీ ప్రమాదం సంభవించేదని స్థానికుల భయాందోళన ●ప్రమాదం లేదన్న అధికారుల వెల్లడి



విశాఖపట్నం :సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్

విశాఖలో ఈస్టిండియా పెట్రో కెమికల్స్(ఈఐపీఎల్) లో ఆదివారం మధ్యాహ్నం పిడుగుపడి మంటలు ఏర్పడిన ట్యాంకర్ పై భాగంలో తాజాగా మరోసారి మంటలు చెలరేగాయి.ఇథనాల్ ట్యాంకర్ పైభాగంలో పెద్ద ఎత్తున మంటలు అలుముకున్నాయి. పక్కనే ఉన్న ట్యాంక్‌లకు మంటలు అంటుకునే అవకాశం ఉన్న తరుణంలో పోర్ట్ అధికారులు ఇండియన్ నేవీ సహకారం కోరారు. నేవీ హెలికాప్టర్ల సాయంతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగింది. ఆదివారం మధ్యాహ్నం భారీవర్షం కురవగా 7,500 టన్నుల సామర్థ్యం గల పెట్రోల్ ట్యాంక్‌పై పిడుగు పడింది. దీంతో పైకప్పు పడిపోయి మంటలు చెలరేగాయి. అధికారులు 10 అగ్నిమాపక శకటాలను తీసుకొచ్చి మంటలను అదుపు చేశారు. తాజాగా మరోసారి మంటలు చెలరేగడంతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ట్యాంకర్ లోపల ఇంకా చమురు మండుతోంది. టెంపరేచర్ పెరగకుండా కంట్రోల్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.సోమవారం కూడా ఈ పరిస్థితి నెలకొనడంతో స్థానికంగా ఉంటున్న ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.గత ఘటనల నేపథ్యంలో ఏదైనా భారీ అగ్ని ప్రమాదం సంభవిస్తుందని ఆందోళన చెందుతున్నారు.అయితే ఇది ప్రకృతి వైపరీత్యం వల్ల జరిగిన సంఘటన కావడంతో ప్రమాదం మరింత తీవ్ర స్థాయికి వెళ్లకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారు.ఆదివారం నాడు తీసుకున్న చర్యలు కొద్దిపాటి ప్రభావం చూపించాయి.అయితే సోమవారం కూడా మళ్లీ మంటలు చెలరేగడంతో అధికారులు మరింత ఆందోళనకు గురి అయ్యారు. పరిస్థితి చేయి దాటి భారీ ప్రమాదం జరిగితే తీవ్ర ఆస్తి నష్టం తో పాటు ప్రాణ నష్టం కూడా జరిగే అవకాశాలు ఉన్నట్లు భావిస్తున్నారు.అయితే ప్రమాద స్థాయి మరింత పెరగకుండా ఉండేందుకు నేవీ సహకారం కోరారు. నేవి రంగంలోకి దిగి ఆ మంటలను అదుపులో తెచ్చేందుకు ప్రయత్నాలు చేపట్టింది.

## కూటమి ప్రభుత్వంలో
# మహిళకు రక్షణ లేదు

**విశాఖపట్నం : సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని విశాఖ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేకే రాజు ఆరోపించారు.కూటమి ప్రభుత్వం మహిళల భద్రత కోసం సరైన చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు.విశాఖ సీతమ్మధార లో ఆదివారం ఇద్దరు యువకులు చేతిలో అత్యాచారానికి గురైన మూగ బాలిక తల్లిదండ్రులు ను కె.కె రాజు సోమవారం ఉదయం కె.జి.హెచ్ లో పరామర్శించారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రాష్ట్రంలో ఎక్కడికక్కడ వైన్ షాపుల ద్వారా బెల్ట్ షాపులు పెట్టి విచ్చలవిడిగా సమయం, సందర్భం లేకుండా మద్యాన్ని ఏరులై పారిస్తున్నారని ఆరోపించారు. మద్యాన్ని విచ్చలవిడిగా సప్లై చేయడం ద్వారా ఈ రాష్ట్రంలో నేరాలు ,అఘాయిత్యాలు జరుగుతున్నాయని మండపడ్డారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు, అత్యాచారాలు,శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు , రోడ్డు ప్రమాదాలు, మద్యం విచ్చలవిడిగా ఏరులై పారడం వలనే జరుగుతున్నాయి దుమ్మెత్తి పోశారు.ఇద్దరు యువకులు ఒక మూగ బాలికపై అఘాయిత్యానికి పాల్పడడం చాలా విచారించదగ్గ విషయం అని విచారం వ్యక్తం చేశారు. ఆ బాలికకు,తల్లిదండ్రులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆ బాలిక త్వరగా కోలుకోవాలని భగవంతుని కోరుకుంటూనని అన్నారు. తక్షణమే ఈ ప్రభుత్వం ఈ ఘటన పై పూర్తిగా విచారణ చేసి దోషులకు కఠిన శిక్ష విధించి ఆ బాలికకు ఆ కుటుంబానికి ఈ ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్తలు మొల్లి అప్పారావు, తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి జిల్లా విభాగ అధ్యక్షులు పెడాడ కుమారి , రవీంద్ర భరత్ తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది పై పోలీస్ బాస్ బాధ్యత

మొదటిపేజీ తరువాయి

తాను చేయాల్సిన పనులను చేసుకుని వెళ్ళిపోతున్నారు.ముఖ్యంగా పోలీసుల సంక్షేమానికి ఆయన అవిరళ కృషి చేస్తున్నారు.పోలీసు కుటుంబాలు ఏమాత్రం కూడా అధైర్య పడకుండా ఉండే విధంగా వారికి భరోసా ఇస్తూ ప్రతి ఒక్క కుటుంబంలో ఒక కుటుంబ సభ్యుడిగా చేరిపోయారు.తాను సిపిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తన మార్కు పాలన కొనసాగిస్తూ నేరస్తులు పై ఉక్కు పాదం మోపుతూనే ఉన్నారు. నేరాల నియంత్రణకు కృషి చేస్తూ ఉన్నారు.అయితే సీఐలు, ఎస్ఐల బదిలీల విషయంలో మాత్రం ఆరోపణలు ఎదుర్కొంటున్నట్లు ప్రచారం జరుగుతుంది.ఈ ఒక్క విషయం తప్ప మిగతా విషయాలలో ఆయన దూకుడుగా పని చేస్తూ పోలీసు సిబ్బందిని పరుగులు పెట్టిస్తున్నారు.నేరగాళ్లకు చుక్కలు చూపిస్తున్నారు.కొంతమంది పాత నేరస్తులు సిపి దూకుడు చూసి అజ్ఞాతంలోకి వెళ్లడం కూడా జరిగింది.అయితే ఇంక కొందరు రౌడీషీటర్లు బరితెగించి బహిరంగంగా రౌడీయిజం చూపిస్తున్నారు.వారి ఆగడాలకు కూడా చెక్ పెట్టేందుకు సిపి ప్రయత్నాలు చేస్తున్నారు.మరోపక్క పోలీసు శాఖలో ప్రక్షాళన కూడా మొదలుపెట్టారు.తప్పు చేసిన సిబ్బందికి పనిష్మెంట్లు,సస్పెన్షన్లు వేసిన సిబ్బంది భద్రత విషయంలో ఏ మాత్రం తగ్గలేదు. హోంగార్డు నుండి కానిస్టేబుల్,హెడ్ కానిస్టేబుల్,ఏఎస్ఐ ల వరకు వారి ఆరోగ్యాలపై దృష్టి సారించారు.వేలల్లో విలువ చేసే టెస్టులు సిబ్బందికి ఉచితంగా చేస్తూ వారి ఆరోగ్య బాధ్యత తీసుకున్నారు.తప్పు చేస్తున్న కిందిస్థాయి సిబ్బంది పై కక్ష కట్టి సస్పెన్షన్లు చేస్తున్నారనే ఆరోపణలు ఇటీవల కాలంలో అనేకసార్లు పోలీసు గోడలే చెప్పేవి. కానీ వాస్తవంగా చూసుకుంటే ఆయన చేస్తున్న మంచి పనులు కంటే చెడే బయటకి త్వరగా వస్తుంది. విశాఖపట్నం పోలీసు శాఖలో మంచి వ్యక్తిత్వానికి నిదర్శనం విశాఖ పోలీస్ కమిషనర్ అని పలువురు ప్రశంసలు తెలియజేస్తున్నారు.గతంలో సిపి పై అనేక విమర్శలు ఆరోపణలు చేసిన అదే సిబ్బంది నేడు సిపి ఆదేశాలను తూ.చ తప్పకుండా పాటిస్తూ పోలీసు గౌరవాన్ని మరింత ఇనుమడింప చేస్తున్నారు. ఇదిలా ఉండగా అడిగిన సిబ్బందికి నచ్చిన పోస్టింగ్ ఇవ్వడం, నిజాయితీగా పని చేయాలని పదేపదే చెప్పడం నేడు సీపీ స్టయిల్ గా మారింది.సీపీలో వచ్చిన ఈ మార్పుకు క్రిందస్థాయి సిబ్బంది మరింత ఆశ్చర్య పోవడం తమ వంతవుతుంది.విధి నిర్వహణలో ప్రాణాలు పోగొట్టుకున్న సిబ్బంది,అనారోగ్యంతో చనిపోయిన సిబ్బంది కోసం నేరుగా హాస్పిటల్స్,లేదా సిబ్బంది ఇంటికి వెళ్లి పరామర్శ చేసిన మొదటి సీపీగా ఆయన గుర్తింపు పొందారు.ఒక సీఐల పోస్టింగ్ విషయంలో.. అలాగే అవినీతి ఆరోపణలు ఉన్న సీఐ లపై మైతకవైకిరి ప్రదర్శించారనే ఆరోపణలు మాత్రమే ప్రస్తుతం వినిపిస్తున్నాయి.వాస్తవానికి సమాజ సేవలో దూకుడు ప్రదర్శిస్తూ ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.ఇటీవలే జ్యోతిగ్రమయా అనే కార్యక్రమాన్ని చేపట్టి ఆ కార్యక్రమం ద్వారా భిక్షాటన చేసిన వాళ్లకు ప్రభుత్వ సెలటర్లలో ఆశ్రయం కల్పించి, వారిని తమ బంధువులకు అప్పగిస్తున్నారు.ఇది చాలా మంచి కార్యక్రమం ,గొప్ప కార్యక్రమం కూడా.ఇటువంటి వారికిఅత్యవసర వైద్యం అందించి వారు ఆరోగ్యం నిలకడగా ఉండే విధంగా ఆయన చూసేవారు.అటువంటి వారికిచివరికి ఆధార్ కార్డులు సైతం చేయించిన ఘనత సీపీకే దక్కుతుంది.అయితే కొన్ని విషయాలలో ఆయనపైవిమర్శలు ఉన్న సిబ్బంది సేవల విషయంలో మాత్రం సానుకూలంగా స్పందిస్తూ అందరివాడిగా పలువురు మనసులలో చెరగని ముద్ర వేసుకున్నారు.విశాఖలో ఇటువంటి ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టిన ,రాజకీయ సభలో సమావేశాలు జరిగిన, జాతీయ అంతర్జాతీయ సదస్సులు నిర్వహించిన, సీఎం, పిఎం బహిరంగ సభలు జరిపిన ఆ కార్యక్రమాల విజయవంతంలో విశాఖ పోలీసులు కీలకపాత్ర పోషించడంలో సిపి కీలకంగా మారారు.కొన్ని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గల సిపిని ప్రశంసించడం జరిగింది.ప్రస్తుతం ఆయన దృష్టి అంతా విశాఖలో ప్రశాంత వాతావరణం నలకొలపడమే తన లక్ష్యంగా పెట్టుకున్నారు.విశాఖలో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో క్రైమ్ రేటు కూడా పెరుగుతూ వస్తుంది.నేరస్తులపై ఉక్కు పాదం మోపుతూ నేరాల నియంత్రణకు ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారు.






## 200 ఎకరాల లేఅవుట్లకి సంబంధించిన 20 ఎకరాల పంచాయతీ స్థలాలు ఎక్కడా.....?

**ప్రశ్నించిన వైకాపా జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయి బాబా**



**పాయకరావుపేట, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** ఇప్పటివరకు పాయకరావుపేట పరిధిలో సుమారు 200 ఎకరాల లేవట్లు వెయ్యగా 10 శాతం కమ్యూనిటీ స్థలాలకు కేటాయించిన 20 ఎకరాలు పంచాయతీ స్థలాలు ఉండాలని కానీ కనీసం రెండు మూడు ఎకరాల కమ్యూనిటీ స్థలాలు కూడా నాడు పాయకరావుపేటలో కానరాని పరిస్థితి ఉందని విలేకరుల సమావేశంలో వైకాపా జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా ప్రశ్నించారు.దీనిని బట్టి 2011 నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారులు,పంచాయతీ అధికారుల అండదండలతో ఏ స్థాయిలో అవినీతికి పాల్పడ్డారు ప్రజలకు అర్థమవుతుందన్నారు.రాష్ట్ర హోం శాఖ మంత్రి పంచాయతీ స్థలాల పై విజిలెన్స్ కమిటీ విచారణకు ఆదేశించడం శుభ పరిణామం అని అన్నారు.అయితే 2014లో వంగలపూడి అనిత ఎమ్మెల్యే గా ఉన్నారని అప్పటినుంచి ఇప్పటివరకు వేసిన లేఔట్లు అన్నింట్లో కూడా విజిలెన్స్ కమిటీ ద్వారా నిష్పక్షపాతంగా విచారణ జరిపి అనధికార లేఅవుట్లు గుర్తించి అక్రమణకు గురైన పంచాయతీ స్థలాలు స్వాధీనం చేసుకోవడంతో పాటు అందుకు కారణమైన అధికారుల పై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.హోం మంత్రి అనిత విచారణకు ఆదేశించడంతో పంచాయతీ స్థలాల పై చర్యలు తీసుకుంటారని న్యాయం జరుగుతుందని పాయకరావుపేట ప్రజలు ఎంతో ఆశతో ఉన్నారని అది జరగని పక్షంలో ప్రజలు ప్రస్తుత ప్రభుత్వం పై విశ్వాసం కోల్పోయే అవకాశం ఉందని దగ్గుపల్లి సాయి బాబా అన్నారు.ఇటీవలే జిల్లా పంచాయతీ అధికారి సిబ్బందితో పాటు వెళ్లి పలు పంచాయతీ స్థలాల్లో బోర్డులు పాతి రియల్ వ్యాపారులు అనధికార లేవట్లు రెగ్యులరైజ్ చేసుకోవాలని ఆదేశించారని,అసలు అనధికార లేవట్లు వేసి అమ్మేస్తున్న పట్టించుకోని అధికారుల పై ముందు చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని ప్రశ్నించారు.

# అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

**• పి జిఆర్.ఎస్.కు 232 అర్జీలు**

**• కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.అర్.ఎస్.) లో వచ్చిన అర్జీలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, ప్రత్యేక ఉప కలెక్టర్ (ఏ పీ ఐ ఐ సి) అనిత లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి సత్వరమె చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు అధికారులకు సూచించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా, తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. ఈ రోజు జరిగిన పి.జి.అర్.ఎస్.లో 232 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి, భూపరిపాలన ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్ సుబ్బలక్ష్మి, రామ మణి, జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు, జిల్లా గృహ నిర్మాణ, డ్వామా, డిఆర్డిఎ పథక సంచాలకులు శ్రీనివాస్, పూర్ణిమ దేవి, శచి దేవి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుదీర, వివిధ శాఖ ల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోగాలుకు గురి కాకుండా దోమతెరలు రక్షణ కల్పిస్తాయి

**ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు**



**రావికమతం, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** మలేరియా టైఫాయిడ్, డెంగ్యూ వంటి రోగాలకు గురి కాకుండా దోమతెరలు ఉపయోగపడతాయిని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు తెలిపారు మండలంలో కవ్వగుంట గ్రామస్తులకు ప్రభుత్వం మంజూరు చేసిన దోమతెరలు ఆయన సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వర్షాకాలం ముంచే వరకు ప్రతి ఒక్కరు దోమతెరలు మధ్యనే నిద్రించాలని సూచించారు. పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తడి పొడి చెత్తను వేర్వేరుగా పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అంబేద్కర్, ఎండిఓ సీతారామస్వామి మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు, మాజీ అధ్యక్షుడు రాజా నా కొండ నాయుడు, మాజీ ఎంపిటిసి బంటు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**డెక్కన్ రెమెడీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ప్రమాదం**

## చికిత్స పొందుతూ కార్మికుడి మృతి



**పరవాడ, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** ఫార్మా సిటీలో డెక్కన్ రెమెడీస్ ప్రైవేట్ లిమిటెడ్ లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ కెమిస్ట్ ఎం పోల్ నాయుడు( 41) సోమవారం మృతి చెందాడు. పరిశ్రమలో కార్మికుడు తీవ్ర అస్వస్థతకి గురైన రియాక్టర్ ప్రాంతాన్ని సిఐటియు నాయకులు సత్యనారాయణ పరిశీలించారు. అనంతరం ఆయన పరిశ్రమ గేటు వద్ద మీడియాతో మాట్లాడుతూ యాజమాన్యం నిర్లక్ష్యంగా భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వలన ఒక నిండు ప్రాణం బలైందని ఆవేదన వ్యక్తం చేశారు. భద్రత ప్రమాణాలు పాటించాలని కార్మికులకు రక్షణ భద్రత సంక్షేమం అమలు చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. యాజమాన్యం విషయాన్ని గోప్యంగా ఉంచడం పట్ల గని శెట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమలో భద్రత ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించడంతోపాటు కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తున్నట్లు గని శెట్టి తెలిపారు.

## కేజీబీవీలో కంప్యూటర్ భవనానికి శంకుస్థాపన

**- కంప్యూటర్ విద్యకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుంది**

**- ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి**



**దేవరాపల్లి, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** మండలంలోని బేతపూడి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నూతనంగా నిర్మించిన కంప్యూటర్ భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలికలతో మాట్లాడిన ఎమ్మెల్యే విద్యా సౌకర్యాలు, వసతి సదుపాయాలపై అరా తీశారు. విద్యార్థుల ప్రతిభ, అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థను పటిష్టపరిచినప్పుడే భవిష్యత్తు తరాలకు మెరుగైన దారి చూపగలమని, అదే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే సత్యనారాయణమూర్తి



మాట్లాడుతూ నూతన సాంకేతిక విద్య, డిజిటల్ శిక్షణ ప్రస్తుత కాలంలో అత్యవసరమైన అంశమన్నారు. ఇందుకోసం ప్రభుత్వ వనరులతో పాటు సామాజిక భాగస్వామ్యం కూడా అవసరమని అన్నారు. రౌండ్ టేబుల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సహకారంతో బేతపూడి కేజీబీవీలో 12 కంప్యూటర్లను సమకూర్చగలిగామని అన్నారు. భవిష్యత్తులో అన్ని ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ విద్యను ప్రోత్సహించేందుకు స్వచ్ఛంద సంస్థల సహకారంతో మరిన్ని కంప్యూటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ ద్వారా నియోజకవర్గంలోని కె. కోటపాడు, బేతపూడి కేజీబీవీలకు 25 కంప్యూటర్లు సమకూర్చామని అన్నారు. ఈ సందర్భంగా వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం ఎస్ఓ సిహెచ్ భువనమాధురి, ఉపాధ్యాయ బృందం, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పోతల పాత్రునాయుడు, టిడిపి మండల అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు చల్లా నానాజీ, ఎస్ఎంసి చైర్మన్ భారతి, సర్పంచు చల్లా లక్ష్మీనాయుడు, మాజీ సర్పంచ్ చల్లా తాతీయ్యలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా కొరత అనేది అవాస్తవం



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం సెప్టెంబర్ ఎలమంచిలి నియోజక వర్గంలో అచ్యుతా పురం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో ఉన్న ప్రజలకు మంచి పాలన అందిస్తుంటే, వైసీపీ ప్రభుత్వం మా ప్రభుత్వంపై బురదగా జల్లుతుంది అని,నీచ రాజకీయాలు చేస్తుందని, ప్రతి సచివాలయంలో ఉన్న రైతు సేవ కేంద్రంలో రైతులకు సరిపడినంత యూరియా అందుబాటులో ఉందని, త్వరలోనే అంతకుమించి యూరియాను ప్రతి రైతు సేవా కేంద్రంలో మరియు పిఎసిఎస్‌ల వద్ద నిల్వ ఉంచాలని అధికారులను ఇప్పటికే చంద్రబాబు నాయుడు గారు ఆదేశించారని, కావాలనే దీనిపై వైసీపీ పార్టీ రాద్ధాంతం చేస్తుందని, వైసీపీ పార్టీ ప్రజలకు చేసే మంచిని తట్టుకోలేక విమర్శలకు పాల్పడుతుందని, సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని, ఈనెల 10వ తేదీ అనగా బుధవారం అనంతపురంలో కూటమి పార్టీల ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రజలకు మా ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజలకు వివరించేందుకు పెద్ద ఎత్తున సభ నిర్వహిస్తున్నామని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రివర్యులు మా యువ నాయకులు లోకేష్ రాష్ట్ర పురోగతికి ఎంతో కృషి చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ దశా దిశ మార్చడానికి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.




## పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 8:మేజర్ న్యూస్ :** నగరంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. నగరంలో సోమవారం ఉదయం అనేక ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలని చెప్పారు. కాలువల్లో మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని నల్లనయ్య హెచ్చరించారు.

## ఏఎంసీ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, సెప్టెంబర్ 08: మేజర్ న్యూస్ :** బొబ్బిలి నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం సోమవారం ఏఎంసీ కార్యాలయంలో నిర్వహించారు. ఏఎంసీ గౌరవ అధ్యక్షులు మరియు శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, ఏఎంసీ చైర్మన్ శ్రీ నర్సుపల్లి వెంకటనాయుడు మరియు డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా మార్కెట్ కమిటీ సభ్యుల బాధ్యతలపై అవగాహన కల్పించుకుని, అధికారులతో చర్చించి వార్షిక ఆదాయ మార్గాలు మరియు ఆదాయ అభివృద్ధి కోసం తీసుకోవలసిన నిర్ణయాలను గురించి చర్చించారు. రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలు గురించి, మరియు ఏఎంసీ ద్వారా రైతులకు కల్పించాల్సిన మౌళిక సదుపాయాలను గురించి మాట్లాడడం జరిగింది. ఏఎంసీ ద్వారా రైతుల అభివృద్ధి కోసం పనిచేయాలనేదే తమ ఆకాంక్ష అని, అందుకు ఏఎంసీ చైర్మన్ మరియు డైరెక్టర్లు అందరూ పూర్తి సహకారం అందిస్తారనే నమ్మకం తనకు ఉందని అన్నారు.అనంతరం, ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గౌరవ ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యంగా, ఎరువుల లభ్యతపై ప్రతిపక్షం వారు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ, ఎరువుల సరఫరా కోసం తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకోసం కావలసిన ఎరువుల సేకరించిందని, సమృద్ధిగా సరఫరా జరుగుతుంది అని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ శ్రీ నర్సుపల్లి వెంకటనాయుడు, ఎంపీపీ మరియు జెడ్పీటీసీ ప్రతినిధి నర్సుపల్లి వెంకటేష్, బేతనపల్లి శ్రీరామ్మూర్తి,మింది రామకృష్ణ, పసుమర్తి గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి 10 వేల జరిమానా



**రామభద్రపురం, సెప్టెంబరు 8 (మేజర్ న్యూస్) :** మద్యం సేవించి వాహనం నడిపన వ్యక్తి 10 వేల జిరిమానా విధించినటు ఎస్ఐ వెలమల ప్రసాద్ తెలిపారు. ఇటీవల నిర్వహించిన వాహన తనిఖీల్లో బీహార్ రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ రాంబాలి కుమార్ మద్యం వాహనం నడుపుతూ పట్టుబడడంతో కేసు నమోదు చేశామని, సోమవారం సాలూరు కోర్టు మెజిస్ట్రేట్ రూ.10వేల జరిమానా విధిస్తు తీర్పు చెప్పారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానదారులు మద్యంతాగి వాహనాలు నడపడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని, కావున మద్యం తాగి వాహనాలు నడపరాదని సూచించారు.

## లోకనాథుని చెంత ఎమ్మెల్యే లోకం దంపతులు



**భోగాపురం, సెప్టెంబర్ 8: మేజర్ న్యూస్ :** ఈ లోకాన్ని ఏలే అధిపతుని చెంత కోరిన కోర్కెలకు మార్గ దర్శకుడిగా ఉన్న శివనామ స్మరణ ఉచ్చరించడం ఎంతో భాగ్యం. నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, ఆమె భర్త ప్రసాద్‌తో కలసి భోగాపురం శివాలయంలో సోమవారం నిర్వహించిన రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. స్వామివారి చెంత శివనామ స్మరణ చేస్తూ దంపతులిద్దరూ భక్తి పరవశ్యంలో మునిగితేలారు. ఆధ్యాత్మిక చింతనే ఆనందం ఉంటుందని సమయం దొరికినప్పుడల్లా స్వామి వారిని పూజించడం ఎంతో అదృష్టమని ఎమ్మెల్యే మాధవి తెలిపారు. గ్రామ అభివృద్ధితోపాటు ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

# అశోక్ గజపతి రాజుపై బొత్స వ్యాఖ్యలు తగవు

### - రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం, సెప్టెంబరు 08 (మేజర్ న్యూస్) :** రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజమే అయినా శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ ఆదర్శవంతమైన ప్రజానేత పూసపాటి అశోక్ గజపతి రాజుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో అన్నారు. ప్రస్తుతం విదేశీ పర్యటనలో వున్న మంత్రి శ్రీనివాస్ వైకాపా నేత బొత్స సత్యనారాయణ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై స్పందించి ప్రకటన విడుదల చేశారు. దేశంలోనే ఆదర్శవంతమైన నాయకుల్లో పూసపాటి అశోక్ గజపతి రాజు ప్రథమ వరుసలో నిలిచే నాయకుడనీ, 45 ఏళ్ళుగా విలువలతో కూడిన రాజకీయాలకు నిలువెత్తు రూపమైన అశోక్ గజపతి రాజు గురించి అవాకులు చవాకులు పేలడం తగదని హితవు పలికారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో మంత్రిగా వారు నిర్వర్తించిన బాధ్యతలు నేటికీ ఆదర్శంగా నిలుస్తున్నాయనీ, ఆర్థిక, రెవెన్యూ శాఖల మంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన వ్యక్తి అశోక్ గజపతి రాజు అని అన్నారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రిగా పని చేసినఅశోక్ గజపతి రాజు పౌరవిమానయాన సేవలను మరింత మెరుగు పరిచి, ఎన్నో విమానాశ్రయాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో వారి కృషి అమోఘమని, విజయనగరం పట్టణాభివృద్ధికి, ఉమ్మడి విజయనగరం జిల్లా ప్రగతిలో వారి పాత్ర అనిర్వచనీయమనీ మంత్రి తెలిపారు. అటువంటి గొప్ప నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాననీ అన్నారు. అటువంటి వ్యక్తిని ఎవరో మెప్పు కోసం విమర్శించడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని, సుదీర్ఘ కాలంగా రాజకీయాల్లో ఉన్న బొత్స సత్యనారాయణ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించటం తగదని హితవు పలికారు. బొత్స సత్యనారాయణ తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పి వెనకకు తీసుకోవాలని ఈ ప్రకటన ద్వారా మంత్రి శ్రీనివాస్ హితవు పలికారు.

## భూ ఆక్రమణదారులపై చర్యలు చేపట్టాలి



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ :** మా భూమిని ఆక్రమించి గట్లు వేసిన వారిపై పోలీసులు, రెవెన్యూ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని, రైతులు రెడ్డి అప్పలస్వామి, పాలూరి నారాయణమ్మ డిమాండ్ చేశారు. నెల్లిమర్లలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. తంగుడిబిల్లి గ్రామ రెవెన్యూ పరిధి సర్వే నెంబరు 72/1 లో 2.40 ఎకరాల భూమిపై యాజమాన్య హక్కులకు సంబంధించి పత్రాలు మా వద్ద ఉన్నాయని చెప్పారు. గ్రామానికి చెందిన కొంత మంది రైతులు అర్ధరాత్రి అక్రమంగా తమ పొలంలోనికి ప్రవేశించి భారీ యంత్రాలతో మట్టిని తవ్వి, గట్లుగా వేశారని వారిపై తక్షణమే కేసులను నమోదు చేయాలని కోరారు. దీనిపై ఇప్పటికే పోలీసులకు రెవెన్యూ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని చెప్పారు. భూమిని కోలాపు నారాయణరెడ్డి, నీలాపు చిన్నారెడ్డిలు నుంచి సుమారు 35 ఏళ్ల క్రితం కొనుగోలు చేశామని తెలిపారు. భూమికి సంబంధించి ఒప్పంద పత్రాలు తమ వద్ద ఉన్నాయని వారు వివరించారు. అయితే ఆ భూమిని ప్రభుత్వ చెరువుగా చిత్రీకరించడానికి కొంతమంది రైతులు కుట్రపన్నుతున్నారని విమర్శించారు. ఆ భూములో ఏనాడు ఇంత వరకు చెరువు లేదని సదరు రైతులు అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని అప్పలస్వామి, నారాయణమ్మ వివరించారు. రెవెన్యూ అధికారులు తమ వద్దనున్న రికార్డులను పరిశీలించి ఆ భూమి జిరాయితీదిగా ప్రకటించారని ఈ విషయాన్ని రైతులు తెలుసుకోవాలని సూచించారు. ఆ భూమిలో చెరువు లేదన్న విషయంపై ఇరిగేషన్ విభాగం అధికారులు కూడా స్పష్టం చేశారని గుర్తుచేశారు. రైతులకు అనుమానాలు ఉంటే నేరుగా అధికారులను ఆశ్రయించి వివరాలను తెలుసుకోవాలని చెప్పారు. తమపై దౌర్జన్యం చేసేందుకు రైతులు వెనుకాడడం లేదని తమ కుటుంబాలకు ప్రాణరక్షణ కల్పించాలని కోరారు. విలేకరుల సమావేశంలో పాలూరి ఆదినారాయణ, పాలూరి ప్రసాద్, కోరాడ శైలజ తదితరులు పాల్గొన్నారు.

### బాడంగి మెయిన్ రోడ్డులో గుంతలు..

## తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలి



**బాడంగి, సెప్టెంబర్ 8 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రం బాడంగి మెయిన్ రోడ్డుపై గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, ఇప్పటికే ఒకరి ప్రాణం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని గ్రామ సర్పంచ్ కండి రమేష్ మండల సర్వసభ్య సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఎంపీపీ భోగి గౌరీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ, ఆర్ అండ్ బి అధికారులు తక్షణం మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆర్ అండ్ బి జేఈని అడిగారు. ఈ సందర్భంగా గజరాయనవలస ఎంపీటీసీ పాలవలస గౌరు మాట్లాడుతూ చిలకపాలెం-బాడంగి రామభద్రపురం-రాయగడ రహదారిని ఫోర్ లైన్‌గా అభివృద్ధి చేస్తే ట్రాఫిక్ సమస్యలు తగ్గడం దీనివల్ల మండల అభివృద్ధికి దోహదం చేయడంపై రహదారి విస్తరణ కొలతల గురించి ఆమె దృష్టికి తీసుకుని వచ్చారు. దీనిపై స్పందించిన ఆర్ అండ్ బి జేఈ, బాడంగి మరియు ఆకులు కట్ట, పినపింకి రహదారి పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు.రేషన్ డీలర్ మరియు గ్రామ వీఆర్వో ప్రజలకు అందుబాటులో లేరని మల్లంపేట సర్పంచ్ వంగపండు పద్మావతి సమస్యను లేవనెత్తగా, తహసీల్దార్ వరప్రసాద్ వెంటనే స్పందించి, కొత్తగా తాసిల్దార్ గా వచ్చిన నేను ఇకపై ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని, న్యాయమైన రెవిన్యూ సమస్యల న్నింటినీ సకాలంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గొల్లాది, గజరాయనవలస గ్రామాల్లో ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలని బాడంగి పిఎసిఎస్ అధ్యక్షుడు ఎల్.సత్యం ఎలక్ట్రికల్ ఏఈ జి.శివశంకర్ దృష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయ రంగంలో నానో యూరియా వాడకం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక పంటలు సాధ్యమని, రైతులు దీన్ని విస్తృతంగా ఉపయోగించుకోవాలని ఎంపీడీవో ఎస్.రామకృష్ణ, ఎంఏఓ జి.సూర్యప్రకాశ్‌లు సభ్యులకు అవగాహన కల్పించారు. తెల్ల రేషన్ కార్డులు కు దరఖాస్తు చేసి ఉన్నామని త్వరగా మంజూరు చేయాలని సి ఎస్ డి టి స్వర్ణ లత దృష్టికి గజరాయునివలస ఎంపిటిసి పాలవలస గౌరు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామారావు, వైస్ ఎంపీపీలు రమేష్, భాస్కరరావు, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పనకు అధిక ప్రాధాన్యత

### ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ బాబూరావు



**పలాస, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి లో గల ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు అన్నారు.పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి,29 వార్డు రాజమ్మకలనీ,హాస్టల్ వీధిలో కాలువల విస్తరణ పనులు ఎం.పి.నిధులతో కౌన్సిలర్ జోగ త్రివేణి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 120 మీటర్లు పొడవు గల కాలువ విస్తరణపనులను సుమారు 5 లక్షల రూపాయలు వ్యయం తో దీనిని నిర్మించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లోడగల కామేశ్వరరావు,గాలి కృష్ణారావు, గురిటి సూర్యనారాయణ,జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు టాంకాల రవిశంకర్ గుప్తా,కొరికాన శంకరరావు,సవర రాంబాబు,తాతయ్య,నొక్కు రాజారావు తోపాటు కార్యకర్తలు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఎరువుల కొరత ఆందోళన విజయవంతం చేయాలి

### ధర్మాన కృష్ణదాస్




**నరసన్నపేట సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్ :**
ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈనెల 9న మంగళవారం నిర్వహించనున్న ఆందోళన కార్యక్రమా లను విజయవంతం చేయాలని వైసిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. పలాస టెక్కలి డివిజన్ కేంద్రా లలో ఆర్డీవోలకు వినతి పత్రాలు ఇవ్వాలని, శ్రీకాకుళం, ఆమదాలవలస నరసన్నపేట ఎచ్చెర్ల లో నియోజకవర్గ కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. నరసన్నపేట కార్యక్రమంలో భాగంగా రైతులతో కలిసి అంబేద్కర్ జంక్షన్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లనున్నామని అన్నారు. ఎరువుల కొరత సమస్యలపై రైతుల తరఫున వినతిపత్రాన్ని స్థానిక తహసీల్దార్‌కు అందజేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా మంగళవారం నాటి కార్యక్రమాలను పార్టీ కుటుంబ సభ్యులు, రైతు సోదరులు జయప్రదం చేయాలని చెప్పారు.

## ఏపీ దళిత మహాసభ రణస్థలం, లావేరు మండలాల నూతన కార్యవర్గం ఏర్పాటు



**రణస్థలం, సెప్టెంబర్ 9, మేజర్ న్యూస్:** రణస్థలం మండల కేంద్రంలో ఏపీ దళిత మహాసభ రణస్థలం మండల శాఖ ఆధ్వర్యంలో ఈ సమావేశం లో రణస్థలం, లావేరు మండలాల నుంచి దళిత నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో రణస్థలం, లావేరు మండలాల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఏపీ దళిత మహాసభ రణస్థలం మండల శాఖ అధ్యక్షులుగా పల్ల నీలయ్య, ప్రధాన కార్యదర్శిగా ముక్కు రాము, గౌరవ అధ్యక్షులుగా సాకేటి పోతయ్య, ఉపాధ్యక్షులుగా యామల గోపాల్, బోనెల పరశురాం, సామాధుల రమణ, కార్యదర్శులుగా ,మామిడి జగదీష్, లండ రామప్పుడు, మజ్జి సుధాకర్, కుప్పిలి నవీన్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కుప్పిలి పైడిరాజు, కోశాధికారిగా కోంద్రు రాంబాబు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీ దళిత మహాసభ లావేరు మండల శాఖ అధ్యక్షులుగా నేతల ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శిగా గంట్లాన మారీష్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఉప్పాడ చలపతి రావు, డోకో రామకృష్ణ, బోనెల రవి, కార్య దర్శిలగా డాకి రామారావు, గంధవరపు పైడి రాజు, లుట్ట సూర్య నారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి శ్రీను, కోశాధికారి రాకోటి ఆదినారాయణ లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి సీనియర్ దళిత నాయకులు పల్ల అప్పన్న, దుక్క ఆదినారాయణ, దత్తి గోవింద, టి సూరప్పుడు హాజరయ్యారు.

## రైతులు సమస్యలపై వినతి పత్రం ఇస్తున్న ధర్మాన కృష్ణ చైతన్య

**సారవకోట, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** రైతులు ఈ ఏడాది వరి పంట వ్యవసాయం కోసం యూరియా మరియు ఎరువులు కొరతపై రైతులు పడుతున్న కష్టాలు సమస్యలపైఈరోజు మంగళవారం నరసన్నపేట అంబేద్కర్ జంక్షన్ వద్ద నుండి మండల తహసిల్దార్ కార్యాలయం కు వెళ్లి వినతి పత్రం తహసిల్దార్ కు అందజేస్తున్నారుపోలాకి జడ్పిటిసి ధర్మాన కృష్ణ చైతన్య ప్రభుత్వం నుండి గాని ప్రైవేటు డీలర్లు నుండి గాని ఎరువులు సకాలంలో పంపిణీ చేయనందున ఎరువులు బ్లాక్ మార్కెట్ పై నిరసన శాంతియుత కార్యక్రమానికి సారవకోట మండలం నుండి వైయస్సార్సీపి ముఖ్య నాయకులు నరసన్నపేట పార్టీ కార్యాలయం కుహాజరు కావాలని మండల పార్టీ అధ్యక్షులు వరుదు సోమవారం వంశీకృష్ణ తెలిపారు.




## పేదలకు అన్నదానం



**ఆమదాలవలస, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్:** ఆమదాలవలస కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో ఆమదాలవలస మున్సిపాలిటీ మెట్టక్కివలసకు చెందిన సకలబ త్తుల జగదీశ్ జయసుధ దంప తుల తన యురాలు ఐశ్వర్య పుట్టినరోజు సందర్భంగా సుమారు 50మంది అనా థలకు సోమవారం అన్న ప్రసాద విత్తరణ కార్యక్రమం చేశారు. అన్న ప్రసాద వితరణ చేసిన దంపతులకు కృత్విక్ ఫౌండేషన్ చైర్మన్ చిగురుపల్లి. చిన్ను ధన్యవాదములు తెలియచేసారు. సమాజంలో పేదరిక నిర్మూలిం చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి శుభకార్యానికి అన్న ప్రసాద వితరణ పేదలకు చేయడం వలన మేలు జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో బమ్మిడి. రాము, బొడ్డేపల్లి శేఖర్ పాల్గొన్నారు.

## ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు ఖర్చులపై సోషల్ ఆడిట్



**సారవకోట, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** సారవకోట మండలంలో 2024 ఏప్రిల్ నెల నుండి మార్చి 2025 ఒక సంవత్సర కాలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి ఖర్చు చేసిన పనులపై సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి సోమవారం గ్రామ సభ లు నిర్వహించారు బుడితి పంచాయతీ పరిధిలో 99 లక్షల 19,850 ధర్మ లక్ష్మీపురం పంచాయతీలో 48 లక్షల 79231 ఖర్చుఅయినట్లు వాన రాయి పంచాయతీ పరిధిలో ఏ 87లక్షల 33 వేల ఎనిమిది వందల ఎనిమిది రూపాయలు ఖర్చులు అయినట్లు చీడిపూడి పంచాయతీ పరిధిలో 77 లక్షల 14001 ఖర్చు అయినట్లు సోషల్ ఆడిట్ బృందం పంచాయతీ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శుల సమక్షంలో ప్రజల వద్ద గ్రామ సభలో డిఆర్పీలు చదివి వినిపించి వెల్లడించారు ఎం.జి ఎన్ఆర్ఈజీఎస్ శాఖతోపాటు పంచాయతీరాజ్ శాఖ మరికొన్ని శాఖలు ఈ నిధులు వినియోగిం చి పనులు చేయించారు ఈ బృందం కొన్ని పనుల్లో తేడాలు గుర్తించారు ఈ గ్రామ సభలో ఎస్ ఆర్ పి సూర్యనారాయణ ధర్మ లక్ష్మీపురం లోసర్పంచ్ జన్ని అనిరుద్రుడు వైస్ ఎంపీపీ ప్రతినిధి శోభనాపురం మురళి టిడిపి యువ నాయకులు దువారి జయరాం మాజీ సర్పంచ్ కాల సింహాచలం మరియు గ్రామ పెద్దలు చీడిపూడిగ్రామ సభలో సర్పంచ్ నీకు వెంకట కృష్ణారావు ఎంపీటీసీ చంచల సింహాచలం టిడిపి నాయకులు వరుదు రామసేకర్ రావు గ్రామ పెద్దలు స్థానిక ప్రజలు బుడితిగ్రామ సభలో ఎంపీటీసీ మెండ మురళీకృష్ణ పంచాయతీ కార్యదర్శి డి శ్రీనివాసరావ గ్రామ పెద్దలు ప్రజలు వాంద్రాయి పంచాయతీలో సర్పంచ్ పి చిన్నబాబు మాజీ సర్పంచ్ గెల్లంకి వెంకటరావు టిడిపి నాయకులు సంపత్ రావు మురళీధర్ రావుకార్యదర్శి పి సింహాచలం గ్రామ పెద్దలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## యూరియా కొరతపై స్పందించని ప్రభుత్వం

- ఎరువులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు.
- రైతు సమస్యలపై పోరాటాలు తప్పవు.
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్

**నరసన్నపేట సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్ :**
యూరియా, డీఏపి వంటి ఎరువులు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్ అన్నారు. సోమవారం నరసన్నపేట మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. యూరియాతోపాటు వారికి అవసరమైన ఎరువులు అందించకుండా ప్రభుత్వం రైతులను ఇబ్బందికి గురిచేస్తుందని అన్నారు. యూరియాను బ్లాక్ మార్కెట్ కు యదేచ్ఛంగా తరలిస్తున్నారని అన్నారు. శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా అని, ఈ జిల్లాలో రైతులు వ్యవసాయం చేసుకోవడానికి ఎరువులు సక్రమంగా అందించకపోవడం సిగ్గుచేటునన్నారు. నరసన్నపేట నియోజకవర్గంలో పెత్తందారులు యూరియా పై అదనంగా




సొమ్మును కలిపి బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్నప్పటికీ విజిలెన్స్, ప్రభుత్వాధికారులు, పోలీసులు చోద్యం చూస్తున్నారని అన్నారు. బ్లాక్ మార్కెట్లో విక్రయాలు కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోనందునే ఈ పరిస్థితి ఏర్పడినదని, బ్లాక్ మార్కెటింగ్ ను అరికట్టి నియోజకవర్గ వ్యాప్తంగా రైతాంగానికి ఎరువులను సక్రమంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎన్. నారాయణరావు, లవకుమార్, భాస్కరరావు, మన్మధ,వాసు, రాజు,కుమార్, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# 553 కోట్లు ఐఎఫ్‌సీ నిధులతో స్మార్ట్ సిటీ అభివృద్ధి



● రూ.553 కోట్లతో జోన్ 2లో మురుగు నీటి శుద్ధికర్మాగారం
● జీవీఎంసీ-ఐఎఫ్‌సీ మధ్య కుదిరిన ఒప్పందం
●దేశంలో ఐఎఫ్‌సీ రుణం పొందిన తొలి కార్పొరేషన్‌గా జీవీఎంసీ రికార్డ్

**మేజర్ న్యూస్, సిటీ బ్యూరో**

ఐఎఫ్‌సీ-జీవీఎంసీ అధికారులు మధ్య సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఒప్పందం జరిగింది. విశాఖ నగరాభివృద్ధి కోసం అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నుంచి నిధులు విడుదల కానున్నాయని సమావేశం స్పష్టం చేసింది. విశాఖపట్నం మహానగర పాలక సంస్థ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివిధ సంస్థలతో పలు ఒప్పందాలకు శ్రీకారం చుట్టారు. జీవీఎంసీ అధికారులు ముఖ్యమంత్రితో సమావేశమై త్వరలో చేపట్టే అభివృద్ధి ప్రాజెక్టు వివరాలను వెల్లడించారు. ఈ ఒప్పందంతో భారతదేశంలో మొదటిసారిగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థ నుంచి ప్రత్యక్ష రుణం పొందిన మున్సిపల్ కార్పొరేషన్‌గా జీవీఎంసీ నిలిచిందని అధికారులు తెలిపారు. విశాఖపట్నంలోని మధురవాడ జోన్-2లో ఆధునిక మురుగునీటి వ్యవస్థను ప్రాజెక్టులో భాగంగా అభివృద్ధి చేయనున్నారు. దీనికి మొత్తం రూ.553 కోట్లు వ్యయం కాగా ఈ ప్రాజెక్టులో రూ.498 కోట్లు ఐఎఫ్‌సీ రుణంగా ఇవ్వనుంది. మిగిలిన మొత్తంలో అమృత్ 2.0 నుంచి రూ.45.64 కోట్లు, జీవీఎంసీ సొంత నిధులు రూ. 9.36 కోట్లు వినియోగించనుంది. జీవీఎంసీ తన సొంత ఆదాయ వనరుల ద్వారా ఈ రుణాన్ని తిరిగి ఐఎఫ్‌సీకి చెల్లించనుంది. 15 సంవత్సరాల కాలపరిమితి కలిగిన ఈ రుణానికి వడ్డీ రేటు 8.15 శాతం (ఫ్లోటింగ్)గా నిర్ణయించారు.

త్వరలో మొదలయ్యే మధురవాడ మురుగునీటి ప్రాజెక్టుతో 100 శాతం అండర్‌గ్రౌండ్ మురుగునీటి నెట్‌వర్క్, ఆధునిక పంపింగ్, లిఫ్టింగ్ స్టేషన్లు, అత్యాధునిక శుద్ధి కేంద్రం, నీటి పునర్వినియోగం, రీసైక్లింగ్ చేయనున్నారు. 30 ఏళ్లకు సరిపడా జనాభా వృద్ధి అవసరాలను దృష్టిలో పెట్టుకొని దీనిని డిజైన్ చేశారు. నీటి శుద్ధివల్ల వ్యాధులు తగ్గడంతో పాటు, భూగర్భజలాలు కలుషితం నివారించవచ్చు. తద్వారా పర్యావరణానికి మేలు చేస్తుంది. వరద నీటి నిర్వహణ సాధ్యమవుతుంది. ఈ ప్రాజెక్టు పరిధిలో నివసిస్తున్న రెండున్నర కోట్ల మందికి ఉపయోగకారిగా ఉంటుంది. ఈ ఒప్పందం ద్వారా భారతదేశంలో నగరాల ఆర్థిక స్వయంప్రతిపత్తికి కొత్త దారి చూపినట్టయ్యింది.

# కలెక్టరేట్ పిజిఆర్ఎస్ కు 315 ఫిర్యాదులు

**విశాఖ సిటి, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్:** విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో బాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై 315 పిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. రెవెన్యూ సమస్యలపై 115, జీవీఎంసీ విభాగానికి చెందినవి 85,పోలీస్ డిపార్ట్ మెంట్ కు సంబంధించి 21, ఇతర సమస్యలపై 90 పిర్యాదులు ఉన్నాయి. ఇందులో అనందపురం మండలం ఎన్ జె పురంలో గత పది రోజులుగా కరెంటు లేక సుమారు 500 కుటుంబాలు చీకటిలో మగ్గుతున్నట్లు గ్రామ ప్రజల నుండి పిర్యాదులు అందాయి. పిల్లా పాపలతో చీకటిలో జీవిస్తున్నామని త్వరిత గతిన మరమత్తులు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించాలని వారు కలక్టర్ హరింద్రా ప్రసాద్ ను వేడుకున్నారు. పద్మనాభం మండలం మద్ది గ్రామ పంచాయతీలో గత వైసిపి ప్రభుత్వంలో నిధులు గొల్మాల్ అయ్యాయని, పనులు చేయకుండానే నిధులు కాజేశారని, ప్రజలు ఇచ్చిన చందాలతో అభివృద్ధి చేసిన పనులకు కూడా అధికారులు బిల్లులు చెల్లించారని గ్రామ ప్రజలు ఫిర్యాదు చేశారు. గత



ప్రభుత్వంలో ముస్లిం ముళ్ళాలకు, హిమంలకు భృతి కల్పించిందని ఇప్పుడు ప్రభుత్వం నిలుపుదల చేసిందని ఆ పథకం కొనసాగించాలని ఆ వర్గానికి చెందిన మత పెద్దలు ప్రజలు జిల్లా కలక్టరుకు వినతిపత్రం అందించారు.

# ఉత్తమ ఉపాధ్యాయురాలుగా శైలజ



**ఆనందపురం సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్:** ఆనంద పురం మండలం బంటుపల్లి గ్రామపంచాయతీ వేముల వలస ఎఫ్ హెచ్ లో విధులు నిర్వహిస్తు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా శైలజ ఎంపికయ్యారు. 1996లో ఉపాధ్యాయ వృత్తిలో చేరి, విద్యార్థుల ప్రగతి కి ఉన్నత బాటలు వేస్తూ, ఉన్నత జ్ఞానవంతులుగా చేయుటకు, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి, అహర్నిశలు ప్రయత్నించారు,ఆమె శ్రమను ఉత్తమ మార్గాన్ని గుర్తించి, జిల్లా ఉపాధ్యాయ ఉత్తమ అవార్డు ప్రకటించడం హర్షణీయము..ఇప్పటివరకు సర్వీస్ మొత్తాన్ని పరిగణంలోకి తీసుకున్న ఆమెను విద్యార్థులు తీర్చిదిద్దడంలో విద్యారంగానికి సహకరిం చడంలోనూ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు. సెప్టెంబర్ 5 ఉపాధ్యాయదినోత్సవ సందర్భంగా ప్రకటించిన జాబితాలో అవార్డును శైలజ ప్రకటించారు. అందులో భాగంగా విశాఖ జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, విశాఖ జిల్లా ఇన్చార్జ్ డోల బాల వీరాంజనే యు లు, పార్లమెంట్ సభ్యులు భరత్ చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు. అవార్డురావడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శైలజ తెలిపారు .

# విష్ణుకుమార్ రాజుకు కాంట్రాక్ట్ అసోసియేషన్ వినతి



**విశాఖపట్నం,సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్:** కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లింపులు అంశంపై ఎమ్ ఎస్ ఎం ఈ నేషనల్ బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకు, ఏపీ ఎంఎస్ ఎం ఇ డిసి చైర్మన్ పి శివ శంకర్ రావు కాంట్రాక్ట్ అసోసియేషన్ సోమవారం వినతిపత్రం అందజేసింది. జీవీఎంసీ సాధారణ పద్దు లో గత 13నెలలుగా దాదాపు 420 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉందని అసోసియేషన్ ప్రతినిధులు వారి దృష్టికి తీసుకెళ్లారు. ఆరు నెలల బిల్లులు చెల్లింపులు జరిపి కాంట్రాక్టర్లను ఆర్థిక భారం నుంచి విముక్తి కల్పించాలని, లేనిపక్షంలో పనులు చేసే పరిస్థితుల్లో లేరని విన్నవించుకున్నారు. కాంట్రాక్టర్లకు ఎం ఎస్ ఎం ఈ ద్వారా ట్రేడ్స్ అనే ప్లాట్ఫారం నుంచి డిస్కౌంట్ బిల్లులు చెల్లించడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. దీనిపై జీవీఎంసీ కాంట్రాక్టర్లతో అవగాహన సదస్సును కూడా నిర్వహించారని వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకొని ఎం ఈ ఎం ఎస్ ద్వారా కాంట్రాక్టులకు బిల్లులు చెల్లించేలా కృషి చేయాలని విష్ణుకుమార్ రాజును, టి శివ శంకర్ ను అసోసియేషన్ ప్రతినిధులు అభ్యర్థించారు. దీనిపై స్పందించిన వారు ఇరువురు ఎంఎస్ ఎం ఈ ద్వారా చెల్లింపులకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పివివి నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎం సంజీవరెడ్డి, జి సింహాచలం, మద్దాల రమేష్, తిరిగి శ్రీనివాసరావు, షేక్ షిలార్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్లో గంజాయి పట్టివేత



**మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో**

విశాఖ రైల్వే స్టేషన్లో అక్రమ గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరిని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు వారి నుంచి సుమారు 23 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కందిన ముందస్తు సమాచారం తో రైల్వే స్టేషన్ మొత్తం జల్లెడు పట్టి తనిఖీలు నిర్వహించారు.విశాఖ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ రైల్వే పోలీస్ బి.మోహనరావు ఆదేశాలు ప్రకారం జి.ఆర్.పి ఇన్స్పెక్టర్ సిహెచ్ ధనుంజయ నాయుడు ఆద్వర్యం లో రాబడిన సమాచారం మేరకు సబ్-ఇన్స్పెక్టర్ వి.బాలాజీ రావు ఇతర పోలీసు ఆర్పీఫ్ సిబ్బంది తో కలిసి రైల్వేస్టేషన్ ప్లాట్ ఫారం లలో ముమ్మర తనికీలు చేస్తుండగా కేరళ రాష్ట్రం, ఎర్నాకులం జిల్లా, ఫోర్ట్ కోచి ఏరియా కు చెందిన ఫరూక్ కె.బి.(26),మహమ్మద్ సఫవన్ కె.ఏ(20)అనే వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించారు. అరకు నుండి కేరళకు రైలు ద్వారా గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు విచారణలో వెల్లడయింది.దీంతో వారిని అదుపులోకి తీసుకుని ఇరువురి నుండి 12 కేజీల గంజాయి ని స్వాదీనం చేసుకున్నారు. అనంతరం వారిని అరెస్ట్ చేసి, రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచారు.సదరు మాదకద్రవ్యాల స్మగ్లింగ్ ముఠాలను వెలికితీయడంలో విశాఖ గవర్నమెంట్ రైల్వే పోలీస్ వారు ప్రత్యేక టీంల సహాయంతో నిఘా వర్గాలను ఏర్పాటు రైల్వే స్టేషన్ పరిధిలో గాంజాయి అక్రమ రవాణా చేసిన వారిపై ఉక్కుపాదం మోపుతామని రైల్వే పోలీసులు తెలియజేశారు.

# శివశక్తినగర్‌లో ప్రభుత్వ భూమిలో నిర్మాణాన్ని తొలగించిన రెవెన్యూ సిబ్బంది







**మధురవాడ,సెప్టెంబర్ 07మేజర్ న్యూస్ :** మధురవాడ శివశక్తి నగర్ స్మశానం ఎదురుగా ప్రభుత్వ స్థలంలో కొంత భూమి ఇటీవల అక్రమణకు గురయ్యింది. అక్రమనకు గురయ్యిన భూమిపై రెవెన్యూ ఉన్నత అధికారులకు స్థానికులు పిర్యాదు చేసారు. ఆ పిర్యాదులు పై స్పందించిన మధురవాడ రెవెన్యూ అధికారి కిషోర్ తక్షణమే ప్రభుత్వ భూమిలో ఆక్రమణ చేస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు అని సచివాలయం విఆర్ఓ ప్రియాంక కు ఆదేశాలు జారీ చేసారు. ఆర్ ఐ కిషోర్ ఆదేశాలతో సోమవారం సాయంత్రం స్థానిక సచివాలయం విఆర్ఓ ప్రియాంక మరో విఆర్ఓ వంశీ సహకారంతో ప్రభుత్వ భూమిలో నిర్మించిన నిర్మాణాలను జేసీబీ సాయంతో పూర్తిగా తొలగించారు. ఆక్రమణ భూమిలో నిర్మాణం చేపట్టిన నిర్మాణదారులకు మళ్లీ ఎటువంటి నిర్మాణానికి ప్రయత్నించిన చట్ట పరమైన చర్యలు తీసుకోవలసి వస్తుంది అని హెచ్చరించారు.

# జీవీయంసీ పీజీఆర్ఎస్‌కు 105 వినతులు



**విశాఖపట్నం,సెప్టెంబర్ 8 మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 105 వినతులు వచ్చాయని జివిఎంసి అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జివిఎంసి అదనపు కమిషనరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 105 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 01, 2వ జోన్ కు 19, 3వ జోన్ కు 12, 4వ జోన్ కు 15, 5వ జోన్ కు 19, 6వ జోనుకు 14, 8వ జోన్ కు 11, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 14 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %ఽ% అకౌంట్సు విభాగమునకు 04, రెవెన్యూ విభాగమునకు 13, ప్రజారోగ్య విభాగమునకు 08, పట్టణ ప్రణాళిక విభాగమునకు 57, ఇంజినీరింగు విభాగమునకు 14, యుసిడి విభాగమునకు 09 కలిపి మొత్తంగా 105 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను అదనపు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, సిసిపి ఏ.ప్రభాకర రావు, పర్యవేక్షక ఇంజనీర్లు పల్లమరాజు, కె.శ్రీనివాసరావు, డిడిహెచ్ ఎం.దామోదర రావు, డీసీపీ లు– కె .వెంకటేశ్వరరావు రామ్మోహన్, మధుసూదనరావు, యు సి డి – డిపిఓలు విజయశంకర్, శాంతి కుమారి, ఏసీపీ లు, సివిఐ డా. ఎల్.రవికుమార్, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, టి.పి.ఆర్.ఒ రజినికుమారి, తదితరులు పాల్గొన్నారు.

# 10వవార్డులో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ

ఆరిలోవ, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్: జీవీఎంసీ, 10వ వార్డు,సుందర్ నగర్ జీవీఎంసీ పార్కు , వినాయక గుడి నుండి బూత్ నెంబర్ 77 లో గడప గడపకు బాబు షూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు నాయకత్వంలో,వార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో గడప గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచి ప్రజలకు పొడుస్తున్న వెన్నుపోటు గురించి ప్రజలకు వివరిస్తూ,విశాఖ అభివృద్ధిని గత వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని విశాఖ ను అభివృద్ధి పథంలో నడిపిన ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచారని అన్నారు. స్టీల్ ప్లాంట్ విషయంలో కూటమి వెనక్కు తగ్గే వరకు వైసీపీ పోరాటం చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏపీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, జిల్లా కార్యదర్శి బోండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కంట్రెడ్డి కన్నబాబు,యువజన అధ్యక్షుడు కంటుబోతు తులసీరామ్ , వైస్, సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడు రవీంద్ర చౌదరి ,మైనార్టీ సెల్



అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ రావుఫ్ , గంగుల ఆనంద్, భగవత్ రావు, బీటీ.నాయుడు,హరిబాబు,వీర వెంకట రమణ,ఎమ్.శ్రీదేవి, గోవిందమ్మ, ముంతాజ్ , కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాండ్రంగిలో తప్పిన పెను ప్రమాదం

**●అతి వేగంతో అదుపు తప్పిన స్కూల్ బస్సు**

**●30 మంది విద్యార్థులు, ఇద్దరు టీచర్స్‌కు తీవ్రగాయాలు**

**● స్ప్రింగ్ ఫీల్డ్ స్కూల్ యాజమాన్య నిరక్ష్య వైఖరి**

పద్మనాభం, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్: పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ పరిధిలో బంక వారి కల్లాలుకి ఎదురుగా ప్రధాన రహదారిపై స్ప్రింగ్ ఫీల్డ్ స్కూల్ కి సంబంధించిన స్కూల్ బస్సు అతి వేగంతో వచ్చి బీభత్సం సృష్టించింది. బస్సు ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 30 మంది విద్యార్థులు, ఇద్దరు టీచర్స్ ఉన్నారు. ఈ ప్రమాదంలో ఇద్దరు మూడవ తరగతి చదువుతున్న సరగడ సాహిత్య, 9వ తరగతి చదువుతున్న కనకల యశస్వి నలకు స్వల్ప గాయాలు తగిలాయని యాజమాన్యం వారు చెబుతున్నారు. హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న యాజమాన్యం వారు సమీపంలో ఉన్న రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అయితే గాయాలు బలంగా తగలడం వలన, తగరపువలస మెడికేర్ హాస్పిటల్ కు, విజయనగరం చిట్టి రామారావు హాస్పిటల్‌కు తరలించి, చికిత్స చేయించారు. ఈ విషయంపై యాజమాన్యం వారిని ఆరా తీయుగా బస్సుకి ఎదురుగా రెండు ఆటోలు రావటం వలన, బస్సును ఎడమవైపుకు తప్పించే క్రమంలో రోడ్డుపై బురద ఎక్కువగా ఉండటం వలన బస్సు కంట్రోల్ తప్పి బస్సు పూర్తిగా ఒరిగిపోవడంతో ప్రమాదం జరిగిందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులకు మాత్రమే గాయాలు తగిలాయని, మిగిలిన వారెవరికీ కూడా ఎటువంటి గాయాలు తగలలేదని స్ప్రింగ్ ఫీల్డ్ స్కూల్ డైరెక్టర్ అలివర్ రాయ్ తెలిపారు. ఇదిలా ఉండగా



చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన సీఐ శ్రీధర్

బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులలో 20 మందికి పైగా విద్యార్థులకు గాయాలు తగిలాయని, ఇద్దరు టీచర్స్, క్లీనర్ కు కూడా కనిపించని బలమైన గాయాలు తగిలాయని పలువురు చర్చించుకుంటున్నారు. పద్మనాభం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీధర్ ను ఈ ప్రమాదంపై వివరణ కోరగా బస్సు అతివేగంతో రావటం వలన , ఎదురుగా ఆటోలు రావటం వలన బస్సు డ్రైవరు బస్సుని కంట్రోల్ చేయలేకపోయాడని తెలిపారు. బస్సు యొక్క ఫిటినెస్ కోసం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నాగరాజును పిలిపించి బస్సు ను చెక్ చేయించు గా స్కూల్ బస్సు ఫిటినెస్ లో ఏ సమస్య లేదని రిపోర్టు ఇచ్చినట్లు సిఐ తెలిపారు. అదేవిధంగా బస్సులో ప్రమాదానికి గురైన భీమిలి మండలం తాటితూరు గ్రామానికి చెందిన కనకల యశస్విని (9వ తరగతి) తండ్రి ఫిర్యాదు మేరకు, కేసు ఫైల్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బొడ్డపాలెంలో అనుమానాస్పద స్థితిలో యువత మృతి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**ఆనందపురం,సెప్టెంబర్ 8 మేజర్‌న్యూస్ :** ఆనందపురం మండలం బొడ్డపాలెం గ్రామంలో ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు. రాయగడ తలకెడ గ్రామానికి చెందిన తానే నిశిక కుమార్తె, మిట నిశిక (14) సంవత్సరాలు ప్రస్తుతం బొడ్డపాలెం ఎవర్గ్రీన్ ప్లైవుడ్ కంపెనీలో పనిచేస్తున్నట్లు సమాచారం. కంపెనీ నుండి పనులు ముగించుకొని ఇంటికి వచ్చి ఉరివేసుకొని ఆత్మహత్య చేస్తుందని తెలుస్తుంది. అందిన సమాచారం మేరకు స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతురాలు బంధువులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తామని ఆనందపురం పోలీసులు తెలిపారు. అయితే మృతురాలు వేరే అతనితో ఒకే ఇంట్లో ఉండటం వల్ల పలు అనుమానాలకు దారితీస్తుంది ఆత్మహత్య చేసుకుందా హత్య అనే విషయంపై పోస్ట్ మాత్రం నివేదిక వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## 10న జెడ్పీ స్థాయీ సంఘ సమావేశం

విశాఖ సిటీ, సెప్టెంబర్8, మేజర్ న్యూస్: జిల్లా పరిషత్ స్థాయి సంఘం సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు జె పి సిఇఒ పి.నారాయణ మూర్తి సోమవారం ప్రకటనలో తెలిపారు. బుధవారం జరిగే సమావేశానికి జె పి ఛైర్పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన జరుగుతుందన్నారు. బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వి.సి.హాలులో జడ్పీ స్థాయీ సమావేశాలు జరగనున్నాయి. జడ్పీ సమావేశ మందిరంలో 1 నుంచి 7 వరకు గల స్థాయీ సంఘ సమావేశాలు వేర్వేరుగా ఉదయం 10.00 నుంచి 12.00 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. 2, 5వ స్థాయీ సంఘ, ఉదయం 10.00 గంటలకు, 3, 4వ స్థాయీ సంఘ ఉదయం 11.00 గంటలకు, 1, 6, 7వ స్థాయీ సంఘ సమావేశాలు ఉదయం 12.00 గంటలకు జరుగుతాయని వివరించారు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, ఎంపీపీలు, సంబంధించిన ప్రగతి నివేదికలతో అధికారులు సమావేశాలకు హాజరుకావాలని సి ఇ ఓ కోరారు.

## భీమిలి తీరంలో బ్రేక్ వాటర్ కట్టాలని కలక్టర్‌కి వినతి పత్రం



భీమిలి సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్ : సోమవారం స్పందన కార్యక్రమంలో విశాఖ జిల్లా కలెక్టర్ కి భీమిలి నియోజక వర్గం సముద్రం దగ్గర మత్స్యకారులకు ఎంతగానో ఉపయోగపడే బ్రేక్ వాటర్ నిర్మాణం కోసం అర్జీ సమర్పించడం జరిగింది. వారు అర్జీ స్వీకరించి ఈ విషయమై స్థానిక అధికారులను వివరణ కోరుతూ సానుకూలంగ స్పందించారు. ఈ సందర్భంగా భీమిలి నియోజక వర్గ మత్స్యకార చైర్మన్ పొట్టి అన్న రజినీకాంత్ మాట్లాడుతూ భీమిలి సముద్రం ఒడ్డున బ్రేక్ వాల్ లేని కారణంగా మత్స్యకారుల ప్రాణాలకు వారి పడవలకు ఎంతగానో ప్రమాదం కలుగుతుందని అందుకే కాంగ్రెస్ పార్టీ తరపున నేను పోరాటం చేస్తున్నానని, భీమిలీ మత్స్యకారులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 3 వ వార్డు అధ్యక్షుడు పొడుగు రామారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు అందరుకు అందేలా చూడాలి

**విశాఖ సిటి, సెప్టెంబర్ 08, మేజర్ న్యూస్:** స్మార్ట్ రేషన్ కార్డ్స్ పంపిణీపై డీలర్స్ అసోసియేషన్ సభ్యులతో అత్యవసర సమీక్ష సామావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న సివిల్ సప్లయ్ , రెవెన్యూ సిబ్బంది,డీలర్లు వి.ఆర్.ఓలు ఉన్నారు. స్మార్ట్ కార్డ్స్ పంపిణీని త్వరితగతిన పూర్తి చేయాలని జె సి ఆదేశించారు. కార్డుదారులు అందరూ వారి యొక్క స్మార్ట్ రైస్ కార్డ్ లను సంబంధిత డిపో వద్ద గాని, సచివాలయ సిబ్బందిని సంప్రదించి కార్డ్స్ ను పొందాలని తెలిపిపారు. సమావేశంలో జిల్లా సివిల్ సప్లై అధికారి భాస్కర్ రావు, ఎ ఎస్ ఓలు పాల్గొన్నారు.




## పాలకొండ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ.ప్రసాదరావు



**పాలకొండ, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ :** పాలకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఆమిటి ప్రసాదరావు. సోమవారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా పాలకొండలోని శ్రీ కోట దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని అనంతరం పాలకొండ సిఐగా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఎస్సై నుంచి సిఐగా పదోన్నతి పొందిన తర్వాత విశాఖపట్నం టౌన్ లోని కంచరపాలెం ట్రాఫిక్ సిఐగా, పార్వతీపురం డిటిసి సిఐ గా విధులు నిర్వహించి బదిలీపై పాలకొండ సిఐగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్ర పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. గంజాయి నాటు సారా వంటి అసాంఘిక శక్తులు పట్ల భరతం పడతానని ప్రసాదరావు హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచి మార్గంలో పయనించాలని సీఐ ప్రసాదరావు సూచించారు.

# దశాబ్దాల డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి కృషి

### డంపింగ్ యార్డ్‌లో ఉన్న వ్యర్థాలను రీసైక్లింగ్ చేసేందుకు తరుణి అసోసియేట్స్ సంస్థకు అనుమతులు జారీ

### సోమవారం నుంచే పనులు ప్రారంభం : విలేకరుల సమావేశంలో తెలియజేసిన తెలుగుదేశం పట్టణ కార్యవర్గం



**పార్వతీపురం, సెప్టెంబర్ 08, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో గల రాయగడ రోడ్డు శివారు గల డంపింగ్ యార్డ్ తరలించేందుకు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర చొరవ తీసుకున్నారని తెలుగు దేశం పార్టీ కార్యవర్గం అన్నారు. డంపింగ్ యార్డ్ ను తరుణి అసోసియేట్స్ కంపెనీ వాళ్లతో తెలుగుదేశం కౌన్సిల్ సభ్యులు మరియు ఇతర నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ లో ఉన్న వ్యర్థాలను రీసైక్లింగ్ చేసేందుకు తరుణి అసోసియేట్స్ కి వర్క్ పర్మిట్ ఇవ్వడం జరిగిందని అన్నారు. నేటి (సోమవారం) నుంచే ఈ పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.

శాసనసభ్యులు బోనెల విజయచంద్ర ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలలో అతి కీలక సమస్య అయిన పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలో గల డంపింగ్ యార్డ్ క్లీనింగ్ అండ్ రీసైక్లింగ్ ప్రాసెస్ అని, అది నేటికి నెరవేరిందని అన్నారు. శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర ఆదేశాల ప్రకారం ఇదివరకే ఒప్పందం చేసుకున్న తరుణి అసోసియేట్స్ బృందంతో పాటు మున్సిపల్ అధికారులు, తెలుగుదేశం పార్టీ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, ఇతర వార్డుల కీలక నాయకులు ఆ ప్రదేశాన్ని ఏజెన్సీ బృందంతో పర్యవేక్షించడం జరిగినదని అన్నారు. గత ప్రభుత్వ అసెంబ్లీ సమావేశాలలో మన గత ప్రజాప్రతినిధులు ప్రవేశపెట్టిన అంశాలు గత ప్రభుత్వపాలనా సమయంలో నెరవేరక, ఈనాటికి పరిష్కారానికి నోచుకుంటున్నందుకు, ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర చేసిన కృషికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ ప్రక్రియలో స్వచ్ఛాంధ్ర మిషన్‌తో పాటు భాగస్వామ్యమైన తరుణి అసోసియేట్స్ సిబ్బంది ఈ ప్రక్రియ గూర్చి తెలిపిన వివరాల ప్రకారం , ఇప్పటివరకు కొన్ని దశాబ్దాలుగా పేరుకుపోయిన సుమారు 20వేల టన్నులకు మించిన వ్యర్థాలను, పర్యావరణ సురక్షిత విధానాల్లో, ప్రాసెసింగ్ చేసి ప్లాస్టిక్, ఆర్‌డిఎల్, స్టోన్, పేపర్ వేస్ట్, మెటల్, గ్లాస్ వ్యర్థాలను వేరు చేసి వాటిని రీసైక్లింగ్ పద్ధతిలో ఉపయోగపడే విధముగా ముడిసరుకుగా ఆయా సంబంధిత పరిశ్రమలకు పంపించడం జరుగుతుందని అన్నారు. తద్వారా ఇక్కడ కీలక సమస్యగా ఉన్న డంపింగ్ యార్డ్ కు సుమారు 3 నెలలలో పరిష్కారం రానుండడం పార్వతీపురం పట్టణ అభివృద్ధికి, శాసన సభ్యులు చేసిన కృషికి , కూటమి ప్రభుత్వం ప్రజల పక్షాన చేస్తున్న పురోగతికి నిదర్శనం అని అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అలాగే ఇటీవల భువనేశ్వర్ లో జరిగిన సదస్సులో ఒడిస్సా ముఖ్యమంత్రితో జంఝావతి సమస్యపై ఎమ్మెల్యే చర్చించారని అన్నారు. పార్వతిపురం మన్యం జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరుకు ఎమ్మెల్యే కృషి చేయడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, పట్టణ కార్యదర్శి మజ్జి సమావేశంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ బెలగాం, బార్నాల సీతారాం, జయప్రకాష్ ,కౌన్సిల్ సభ్యులు టి. వెంకటరావు, ఎం.రవికుమార్, బడే గౌర్నాయుడు,కోరాడ నారాయణ రావు, సీనియర్ నాయకులు డాక్టర్ గరిమెళ్ళ భాను ప్రసాద్, కోలా మధుసూదనరావు, సారికగణేష్, భాష, పారినాయుడు, పాలకొండ రాజశేఖర్, బలగ మధుసూదనరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్‌ను సత్కరించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 8 (మేజర్ న్యూస్) :** విద్యార్థుల పట్ల అంకితభావంతో విధులు నిర్వహించినవారికి ఇలాంటి సత్కారాలు ఎన్నో లభిస్తాయని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. సోమవారం తన స్వగృహంలో గురుపుజోత్సవం సందర్భంగా,సెప్టెంబర్ 5న విజయవాడలో జరిగిన ఉత్తమ అధ్యాపక ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మానవ వనరుల అభివృద్ధి,విద్యా శాఖా మాత్యులు నారా లోకేష్ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు అందుకున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తెర్లి రవి కుమార్ ను సత్కరించారు.రవికుమార్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత సత్కారాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రత్నం, గోవింద రావు, రాజారావు, రామ్ కుమార్, మహేష్, సన్యాసి రావు సృజన, గజపతి రావు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## నేత్ర దానంపై అవగాహన కార్యక్రమం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక ఏరియా ఆసుపత్రిలో వైద్యవిద్యార్థులకు నేత్ర దానం కోసం డా.కె.భరణీ నేత్ర వివరించారు. దాన పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా నేత్ర దానం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ డా.కిచి డా. చిరంజీవి, ఆర్‌యంఓ డా.కే.రవికుమార్, వైద్యులు పాల్గొనడం జరిగింది.

## లుంబేసు,చెముడుగూడలో ఉపాధి పనులపై సామాజిక తనిఖీలు





**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 8, (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండలంలో ఉన్న 27 గ్రామ పంచాయతీల్లో 2024-25 సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి సామాజిక తనిఖీల విభాగం స్టేట్ రిసోర్స్ పర్సన్ ఈదుబిల్లి పున్నపు నాయుడు ఆధ్వర్యంలో సామాజిక తనిఖీలను నిర్వహిస్తున్నారు. ఈమేరకు మండల పరిధిలోని లుంబేసు, చేముడుగూడ గ్రామ పంచాయతీలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పలు పనులపై సామాజిక తనిఖీలను చేపడుతున్నామని అయినా తెలిపారు.గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన మట్టి రోడ్లు, చెరువుల అభివృద్ధి పనులు, సిమెంట్ రహదారుల నాణ్యతను పరిశీలించడంతో పాటు నిర్దేశించిన కొలతలు ప్రకారం పనులు నిర్వహించారా లేదా అనే విషయమును పరిశీలించడం జరుగుతుందన్నారు.

సామాజిక తనిఖీల్లో భాగంగా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన చెరువుల అభివృద్ధి పనులు, మామిడి తోటల్లో నీరు నిల్వ ఉండేలా నిర్మాణం చేపట్టిన ఫారం పాండ్స్ పనులను డి ఆర్ పి లు, గ్రామస్థాయి సామాజిక కార్యకర్తలు చేపడుతున్నారన్నారు. గ్రామాలలో తనిఖీలు చేపట్టిన అనంతరం ప్రజా ప్రతినిధుల సమక్షంలో గ్రామ సభలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

ప్రస్తుతం 19 విడత మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబంధించి సామాజిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయిలో జరిగిన ఉపాధి హామీ పథకం పనుల పై సామాజిక తనిఖీలు పూర్తయిన అనంతరం గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామ పంచాయ తీల్లో చేపట్టిన సామాజిక తనిఖీలుపై గ్రామ సభలు పూర్తయిన అనంతరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ప్రజావేదిక కార్యక్రమంను ప్రజా ప్రతినిధులు అధికారుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని ఎస్ఆర్‌పి పున్నపునాయుడు పేర్కొన్నారు.

## పలు గ్రామాల్లోని ఆలయాల్లో గ్రహణ సంప్రోక్షణ కార్యక్రమం

**- తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి, కోదండరామస్వామి ఆలయాల్లో సంప్రోక్షణ కార్యక్రమం**

**- దేవస్థానం ఈవో వి.వి.సూర్యనారాయణ - గరుగుబిల్లి శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గ్రహణ సంప్రోక్షణ**



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 8,మేజర్ న్యూస్ :** చంద్ర గ్రహణం సందర్భంగా ఆదివారం మూసివేసిన ఆలయాలను సోమవారం ఉదయం తెరిచిన అనంతరం ఆలయాల అర్చకులు గ్రహణ సంప్రోక్షణ కార్యక్రమంను చేపట్టారు.ఈమేరకు ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీకోదం దరామస్వామి ఆలయాలను చంద్రగ్ర హణం సందర్భంగా మూసివేశారు. అనంతరం సోమవారం ఉదయం ఉభయ ఆలయాలను తెరిచిన అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వి.వి. అప్పలాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వ హించడంతో పాటు గ్రహణ సంప్రోక్షణ కార్యక్రమమును నిర్వహించా రు.గ్రహణ సంప్రోక్షణ కార్యక్రమం అనంతరం భక్తులకు సర్వదర్శనం కార్యక్రమానికి అనుమతించడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వా హన అధికారి వి.వి.సూర్యనారాయణ తెలిపారు. అదే విధముగా చంద్ర గ్రహణం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయమును మూసి వేసిన అనం తరం సోమవారం ఉదయం గ్రహణ సంప్రోక్షణ కార్యక్రమమును నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనంకు అనుమతించడం జరిగిందని ఆలయ అర్చకులు నల్లకాంతం శ్రీనివాస రావు తెలిపారు.



## పలుపత్ర ద్రావణంతో అధిక దిగుబడే లక్ష్యం



బాడంగి, సెప్టెంబర్ 8 (మేజర్ న్యూస్) : పంట పొలాల్లో పలుపత్ర ద్రావణాన్ని వినియోగించడం ద్వారా తక్కువ పెట్టుబడితోనే అధిక దిగుబడులు సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలోబొబ్బిలి మండలం గొల్లపల్లి యూనిట్ పరిధిలోని కోటిపల్లి గ్రామంలో రైతులతో కలిసి సామూహికంగా 400 లీటర్ల పలుపత్ర ద్రావణం తయారుచేసి పలుపత్ర ద్రావణం పంటలకు పుష్కలమైన పోషకాలు అందించడమే కాకుండా, నేలలోని సూక్ష్మజీవుల క్రియాశీలతను పెంచి పంటను ఆరోగ్యంగా ఉంచుతుందని ఎల్ వన్ సూర్య లక్ష్మి తెలిపారు. దీని వలన పంటలు వ్యాధులపై రోగ నిరోధక శక్తిని పొందడంతో పాటు, ధాన్యాలు మెరుగైన నాణ్యతతో లభిస్తాయని ఆమె వివరించారు, రసాయన ఎరువులపై రైతుల ఆధారాన్ని తగ్గించి సహజ పద్ధతిలోనే పంట ఉత్పత్తిని పెంచే అవకాశం కూడా కల్పిస్తుందని ఐ సి ఆర్ పి ఎస్ శ్రీరామ్ స్పష్టం చేశారు. రైతులు ఈ విధానాన్ని అనుసరిస్తే తక్కువ ఖర్చుతో మంచి లాభాలు సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ ఎంపీటీసీ గొట్టపు సత్యనారాయణ , అగ్రికల్చర్ వివిఏ పార్వతీ ,వెలమల కృష్ణమనాయుడు , గ్రామ పెద్దలు రైతులు, ఐసిఆర్పిలు పువ్వల కన్నమనాయుడు, గౌర్రె శ్రీరాములు, వంజరపు రాధా, తేలు సునీత, గొర్ల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## బిగ్ బాస్ హౌస్‌లో భోగాపురం బుల్లోడు

### అగ్ని పరీక్షలో నెగ్గి హౌస్ లోకి ఎంట్రీ ఇచ్చిన పవన్ కళ్యాణ్




భోగాపురం, సెప్టెంబర్ 8: మేజర్ న్యూస్ : బిగ్ బాస్ హౌస్‌లో భోగాపురం మండలం సుందరపేట గ్రామానికి చెందిన పడాల. పవన్ కళ్యాణ్ చేరారు. బిగ్ బాస్ హౌస్ లో చేరేందుకు నిర్వహించిన అగ్ని పరీక్షలలో నెగ్గి హౌస్‌లో తొలి పేరుతోనే ఎంట్రీ ఇచ్చారు. ఇందులో భాగంగా కోట్లాది మంది వీక్షకుల సపోర్టుతో ఈ స్థానం లభించడం ఎంతైనా అభినందనీయం. సినీ హీరో నాగార్జున నిర్వహించే బిగ్ బాస్ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు కొందరు సెలబ్రిటీలుగా గుర్తింపు పొందుతున్నారు. గత కొన్నేళ్లుగా నిర్వహిస్తున్న బిగ్ బాస్ లో విజేతలు అనేకమంది సినీ రంగంలో రాణిస్తున్నారు. సిఆర్పిఎఫ్ జవాన్ గా విధులు నిర్వహిస్తున్న కళ్యాణ్ బిగ్ బాస్ హౌస్ లో చేరి. బిగ్ బాస్ విజేత అయి తిరిగి వస్తానని ఈ సందర్భంగా తెలిపారు. కేవలం వ్యవసాయ కుటుంబంలో జన్మించిన కళ్యాణ్ కి చిన్నతనం నుంచి సినీ రంగంపై ఎంతో మక్కువ ఉండేది. హీరోగా రాణించాలనే అతని తపన బిగ్ బాస్ నెరవేర్చబోతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. బిగ్ బాస్ లో ప్రవేశించిన మొదటి యువకెరటం కళ్యాణ్ కావడం అతను హౌస్‌లో నెగ్గాలని ప్రతి ఒక్కరు ఆకాంక్షిస్తున్నారు.

## బాడంగి బాలికల వసతి గృహం ప్రారంభోత్సవానికి సిద్ధం




బాడంగి, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అనుబంధంగా నిర్మించబడిన బాలికల వసతి గృహం నేడు మంగళవారం ఉదయం 10 గంటలకు ఘనంగా ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి బొబ్బిలి శాసనసభ్యులు బేబీ నాయన ముఖ్య అతిథిగా హాజరై వసతి గృహాన్ని ప్రారంభించ నున్నారు. బుడా చైర్మన్ తెంటు లక్ష్మన్నాయుడు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యనారాయణ మాట్లాడుతూ "ఈ వసతి గృహంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న బాలికలకు ఉచిత వసతి, నాణ్యమైన భోజన సౌకర్యం కల్పించబడుతుంది. తొమ్మిదో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా ఈ వసతి గృహం ఏర్పాటు చేయబడింది. మొత్తం 100 సీట్లు అందుబాటులో ఉన్నాయి. చుట్టుపక్కల గ్రామాల విద్యార్థినులు ఈ సదుపా యాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము" అని తెలిపారు. ఈప్రారం భోత్సవ కార్యక్రమానికి జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు హాజరు కానున్నారు అని ఆయన తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం



బాడంగి, సెప్టెంబర్ 8 (మేజర్ న్యూస్) : "సమాజంలో మనం చేసే మంచి సేవలే మనకు గుర్తింపునిస్తాయి" అని బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు.సోమవారం బొబ్బిలి కోటలో జరిగిన కార్యక్రమంలో బాడంగి కేజీబీవీ పాఠశాలలో సి.ఆర్.టి ఇంగ్లీషు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న టి. అనిత కుమారిని ఘనంగా సన్మానించారు.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ అంబేద్కర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు పురస్కారం అందుకున్న సందర్భంగా ఈ సన్మానం జరిగింది. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడంలో ఆమె కృషిని ఎమ్మెల్యే బేబీ నాయన ప్రశంసించారు. అనితకుమారి మరింత ఉత్సాహంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆకాంక్షించారు.

## అతిథి గణిత అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం



పూసపాటిరేగ, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ : పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జస్ట్ ఫ్యాకల్టీ కింద మ్యాథ్స్ సబ్జెక్టులో పనిచేయుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన ఆచార్యులు ఎం హనుమంతరావు ఓ ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కలిగి ఉండి 50% పైబడి మార్కులు వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. అదే విధంగా గతంలో ప్రభుత్వ కళాశాలలో పనిచేసే అనుభవజ్ఞులైన వారికి తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. దరఖాస్తులను పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 11వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు ఆసక్తి కలిగిన వారు దరఖాస్తులు చేసుకునేందుకు చివరి గడువు అన్నారు. దరఖాస్తు చేసుకునేవారు ఈ నెల 12వ తేదీ విజయనగరం ప్రభుత్వ కళాశాలలో అర్హత ఆధారంగా ఎంపిక ప్రక్రియ చేయడం జరుగుతుందని హనుమంతరావు స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు ప్రభుత్వ కళాశాల సిబ్బందిని శాస్త్రించాలని ప్రధాన ఆచార్యులు హనుమంతరావు తెలిపారు.

# అక్షరాస్యతోనే మానవాభివృద్ధి

### పరస్పర అవగాహన...శాంతికోసం ...అక్షరాస్యత : రోటరీ జిల్లా చైర్మన్ జెసి రాజు





రామభద్రపురం.మేజర్.న్యూస్ : మానవాభివృద్ధికి అక్షరాస్యతే కీలకం అక్షరాస్యత లేకుండా ఏ సమాజం, మానవజాతి అభివృద్ధి చెందలేదని రోటరీ మరియు కారుణ్య సంస్థల చైర్మన్ జె సి రాజు అన్నారు అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని బొబ్బిలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నాయుడువలస గ్రామంలో అవగాహన... శాంతి కోసం ...అక్షరాస్యత ర్యాలీని నాయుడువలస సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ రాజశేఖర్, మహిళ పోలిస్ మాలతి సహకారంతో నిర్వహించారు.

ఈ సందర్భంగాగ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రోటరీ జిల్లా చైర్మన్ జె సి రాజు మాట్లాడుతూ ప్రతివారు అక్షరాస్యులు ఐనప్పుడే సమాజం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు..అక్షరాస్యత అంటే కేవలం చదవటం,రాయటం మాత్రమేకాదనిస్వతంత్ర ఆలోచన,సమాచారం తోకూడిన నిర్ణయం తీసుకోవడం అని అన్నారు. ప్రపంచంలో ఏ దేశంలోనైన అక్షరాస్యత సామాజిక,ఆర్ధిక పురోగతికి కీలకం అని అన్నారు.

ఈ ఏడాది ఐక్యరాజ్య సమితి బహుభాషా విద్యపై దృష్టి సారించటం ద్వారా అభ్యాసంలో స్థానిక భాషల పాత్రను బలోపేతం చేస్తున్నదని అన్నారు. ప్రజలంతా అక్షరాస్యులు అయితేనే మానవాభివృద్ధిలో ముందంజలో ఉండడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. కనుక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అక్షరాస్యత పెంపుకు చర్యలు తీసుకోవాలన్నారు.అక్షరాస్యత,విద్య, ఆరోగ్యం స్త్రీ సమానత్వం పై కృషి చేయాలన్నారు.విద్యార్థులు ప్లకార్డ్స్ ను ప్రదర్శించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఏ ఎన్ ఎమ్ భవాని, మాలతి, శేఖర్ పెద్దలు రామి నాయుడు తదితరాలు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని ఉద్యోగులపై కఠిన చర్యలు



రామభద్రపురం, సెప్టెంబరు 8 (మేజర్ న్యూస్) : సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఎంపీడీవో రత్నం తెలిపారు. మండల అభివృద్ధి కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ ఉద్యోగులంతా సరైన సమయానికే కార్యాలయానికి చేరుకోవాలని సూచించారు. అలాగే గ్రీవెన్స్ ఇచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడంలో అలసత్వం చూపరాదని తెలిపారు. గ్రామ పంచాయతీల్లో ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని కోరారు. అలాగే ఇళ్ల పన్నుల వసూళ్లు వేగవం తం చేయాలని సూచించారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో అంతరాయం రాకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో రామభద్రపురంమేజరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సూరిబాబు కూడా పాల్గొన్నారు.

## యూరియా లోటు లేదని రైతులకు తెలియజేయాలి

**– అమ్మవారి పండగ ఏర్పాట్లను ఇచ్చిన గడువులోగా పూర్తి చేయాలి**

**– జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్**



**విజయనగరం, సెప్టెంబర్ 08, మేజర్ న్యూస్ :** జిల్లాలో యూరియా లోటు లేదనే విషయాన్ని రైతులకు అర్థం అయ్యేలా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ అధికారులకు తెలిపారు. రెండో విడత కోసం ఇండెంట్ పెట్టడం జరిగిందని, వచ్చిన వెంటనే అందజేయడం జరుగుతుం దని తెలియజేయాలన్నారు. పిజిఆర్ఎస్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ఆదివారం మండల ప్రత్యేకాధికారులంతా ఆర్.ఎస్.కే లను తనిఖీ చేసి నివేదికలు అందజేశారని తెలిపారు. అయితే మొదటి విడత పంపిణీ ఇంచుమించుగా పూర్తి చేసామని, రెండో విడత కూడా 30 శాతంపై బడి పూర్తి చేసామని, మిగిలినవి వారం లోగా పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టం చేసారు. ప్రతి రైతు రెండో విడత యూరియ సరఫరా పైనే ఆందోళన చెందుతున్నారని, సరఫరాకు సమయం ఇంకా ఉందని అన్నారు. రెండో విడత ఎంత వస్తుంది, ఎక్కడ ఎప్పుడు ఎంత సరఫరా చేస్తామో ఒక షెడ్యూల్ ను సిద్ధం చేయాలనీ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి తారక రామా రావు కు ఆదేశించారు. మండల తహసిల్దార్ , ఎం.పి.డి.ఓ, ప్రత్యేకాదికారులు వారి పనులు చూస్తూనే యూరియా సరఫరా పై కూడా పర్యవేక్షణ చేయాలనీ , రానున్న రెండవ విడత పంపిణీ సక్రమంగా జరిగే వరకూ పర్యవేక్షించాలని ఆదేశించారు. పైడి తల్లి అమ్మ వారి పండగ ఏర్పాట్ల పై సమీక్షిస్తూ ఎవరికీ కేటాయించిన విధులను వారు ఇచ్చిన గడువు లోపలే పూర్తి చేయాలనీ అధికారులకు సూచించారు. ప్రభుత్వం మంజూరు చేసిన 50 లక్షల విడుదల కోసం డి.ఓ లేఖ రాయడం జరిగింది, ఆ నిధులు వస్తే ఎలా ఖర్చు చేయాలో జేసి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ వెంటనే ఒక నోట్‌ను తయారు చేసి డి.ఆర్.ఓకు సమర్పించాలని ఆదేశించారు.

## ప్రజల నుంచి వినతులు స్వీకరించిన కమిషనర్



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 8: మేజర్ న్యూస్ :** విజయ నగరం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కమిషనర్ పల్లి నల్లనయ్య ఈ మేరకు వినతులను స్వీకరించారు. ఆయా వినతులను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత విభాగాధిపతులకు కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ హరిబాబు, ఈఈ ప్రసాదు పాల్గొన్నారు.

## చెరువు సమస్య పరిష్కారానికి కృషి



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ :** చెరువు సమస్య పరిష్కారానికి రెవెన్యూ అధికారులతో మాట్లాడినట్లు ఎమ్మెల్యే లోకం మాధవి వెల్లడించారు. ఆక్రమణకు గురైన తంగుడిబిల్లి చెరువును సోమవారం ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఈ చెరువు సుమారు 60 కుటుంబాలకు జీవనాధారమని ఎమ్మెల్యేకి తెలియజేశారు. రైతుల పొలాలకు ప్రధాన నీటి వనరని వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చెరువు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు లోకం ప్రసాద్, చనమల్లు వెంకటరమణ, కరిమజ్జి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20వ తేదీ నాటికి అభివృద్ధి, మరమ్మతు పనులు పూర్తి

### నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య వెల్లడి



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 8: మేజర్ న్యూస్ :** నగరంలో వివిధ ప్రాంతాలలో అభివృద్ధి, మరమ్మతు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది ఆయా పనుల్లో నిమగ్నమయ్యారు. రానున్న పైడితల్లి అమ్మవారి జాతర నేపథ్యంలో ఇంజనీరింగ్ పనులను ముమ్మరం చేస్తున్నారు. ఈనెల 20వ తేదీ నాటికి నిర్దేశిత పనులు పూర్తి కావాలని కమిషనర్ పల్లి నల్లనయ్య సిబ్బందికి నిర్దేశించారు. దీంతో పనుల ప్రక్రియ ఊపందుకుంది. స్థానిక రాజారావు మెడ వద్ద బి.టి. రహదారి మరమ్మతు పనులు సాగుతున్నాయి. అలాగే ప్రశాంతి నగర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యొక్క కాంక్రీట్ పని జరుగుతుంది. గాయత్రి నగర్ లో సిసి రోడ్డు నిర్మాణం సాగుతోంది. మయూరి ఎత్తు బ్రిడ్జి వద్ద సిసి బెర్మ్ పనులు చేపట్టారు. కాటవీధి వద్ద కల్వర్టు మరమ్మత్తు పనులు పూర్తి చేశారు. గాయత్రి నగర్లో సిసి రోడ్డు పనులు జరుగుతున్నాయి. కాళీమాత టెంపుల్ ప్రాంతంలో రింగ్ రోడ్డు పరిసరాలలో ఉన్న డివైడర్ గ్రిల్స్ కు రకరకాల రంగులను అద్దుతున్నారు.

ఆయా పనులను డిఈ శ్రీనివాసరావు, ఏఈలు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. ఇది ఇలా ఉంటే నెల్లిమర్ల మాస్టర్ పంప్ హౌస్ ప్రాంతాన్ని డిఈ నరసింహారెడ్డి పరిశీలించారు. కొన్ని ప్రాంతాలలో రహదారులకు ఇరువైపులా ఉన్న లతలను సిబ్బంది తొలగించారు. గుబురుగా ఉన్న ప్రాంతాలను చదును చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ పైడితల్లమ్మ జాతర నాటికి నగర సుందరీకరణలో భాగంగా అవసరమైన అన్ని చర్యలను చేపడుతున్నామన్నారు. ఈనెల 20వ తేదీలోగా పనులు పూర్తి చేసి ప్రజలకు భక్తుల కోసం నగరాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ఈ సంవత్సరం మరింత సమర్థవంతంగా జాతర నిర్వహించేందుకు అందరి సమన్వయంతో కృషి చేస్తున్నామన్నారు.



## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం : జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మడక



**రామభద్రపురం, సెప్టెంబరు 8 (మేజర్ న్యూస్) :** రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మడక తిరుపతినాయుడు అన్నారు. మండల పరిధిలోని బూసాయవలస గ్రామంలో సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలపడానికి ఎన్నో విప్లవాత్మకమైన పథకాలు రూపొందిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశ్యంతో పెద్ద పెద్ద పరిశ్రమలను రాష్ట్రానికి రప్పించడంలో ఎంతగానో శ్రమిస్తున్నారని కొనియాడారు. అలాగే ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చి ప్రజాసంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా ఎంతోమంది మహిళా మనుల ఆదరాభిమానాలు చూరగొన్నారని తెలిపార ఎ. ఈ పథకం మహిళలకు వరమని తెలిపారు. అలాగే రైతుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ మండల క్లస్టర్ ఇన్చార్జ్ గంట సాయి, తెలుగుదేశం నాయకుడు గొర్లె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ శ్రీనివాస మిల్లు భూమిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని కాపాడండి: సిపిఐ



**బొబ్బిలి, సెప్టెంబర్ 08: మేజర్ న్యూస్ :** బొబ్బిలి పట్టణంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ శ్రీనివాస జ్యూట్ మిల్ భూమిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని జూట్ మిల్లు లో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును తొలగించారని సిపిఐ నాయకులు తెలిపారు. ఈ పని కొనుగోలు చేసిన వ్యక్తులు బరితెగించి జూట్ మిల్ భూమిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిలో గతంలో రెవెన్యూ యంత్రాంగం ఏర్పాటు చేసినటువంటి ప్రభుత్వ హెచ్చరిక బోర్డును తొలగించి ఆ స్థలాన్ని కబ్జా చేశారని ఆరోపించారు. కబ్జాకు పాల్పడిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు నమోదు చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని భారతకమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ శ్రీనివాస జూట్ మిల్ భూముల్లో ప్రభుత్వ భూమి కబ్జా జరుగుతుందని గతంలో పలుమార్లు బొబ్బిలి రెవెన్యూ యంత్రాంగానికి ఫిర్యాదు చేసినప్పటికీ. రెవెన్యూ యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వలన ఇదే అదునుగా లక్ష్మీ శ్రీనివాస జూట్ మిల్ భూముల్లో ఉన్న ప్రభుత్వ భూమిని భూ కబ్జాదారులు రెచ్చిపోయి కబ్జా చేసి చదును చేస్తున్నారని తెలిపారు. ఏదైతే శ్రీ లక్ష్మీ శ్రీనివాస భూముల్లో భూకబ్జాలపైన సమగ్ర విచారణ చేపట్టి కబ్జాలకు గురి అయినటువంటి ప్రభుత్వ భూములను రెవెన్యూ యంత్రాంగం స్వాధీనం చేసుకొని ఇల్లు లేని నిరు పేదలకు పంచాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న. మునకాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అభ్యుదయ పాఠశాలలో విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ క్లాసులు





**బొబ్బిలి, సెప్టెంబర్ 08: మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు స్థానిక అభ్యుదయ హైస్కూల్లో విద్యార్థినులకు సోమవారం నుంచి తైక్వాండో మాస్టర్ ముగడ సుధాకర్ గారి ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫెన్స్ క్లాసులు ప్రారంభం అయ్యాయి. ఈ మేరకు బొబ్బిలి డివిజన్ డిఎస్పీ శ్రీమతి భవ్య శ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం డిఎస్పీ గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ఆడ పిల్లల్లో ఆత్మ స్థైర్యం పెరుగుతుందని జాగ్రత్తగా ధైర్యంగా వ్యవహరించమని సూచించారు. ఈ శిక్షణ 10 రోజుల పాటు కొనసాగుతుందని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ విద్యాసంస్థల కరెస్పాండంట్ ఎం. కూర్మి నాయుడు(నాని), ప్రిన్సిపాల్ చింతా శారద, ఉపాధ్యాయులు, తైక్వాండో శిక్షకులు ఉమా మహేశ్వర రావు, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు తక్షణమే యూరియ అందించాలి : సీపీఐ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** యూరియాను తక్షణమే రైతులకు అందించాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ కి సీపీఐ నాయుకులు బుడితి అప్పలనాయుడు విజ్ఞాపన పత్రం అందజేశారు. ఎరువుల కోసం రైతులు మండుటెండల్లో క్యూ లైన్లు కట్టి ఎరువు అందక రైతులు ఆందోళన చెందుతున్న రైతులు రోడ్లకెక్కితే అరెస్టు చేస్తామని బెదిరించడం సిగ్గు చేటని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పాలకొండ నియోజకవర్గ కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ప్రభుత్వ చేతగానితనానికి ఇది నిదర్శనమని ఆయన అరెస్టుకు భయపడేది లేదని ప్రభుత్వానికి హెచ్చరించారు. పాలకొండ నియోజకవర్గ పరిధిలో సుమారు 60 వేల ఎకరాలు ఖరీఫ్ సీజన్లో వివిధ పంటలు సాగు అవుతుండగా తక్షణమే 6 వేల మెట్రిటన్లు యూరియా అవసరమైనప్పటికీ నేటికీ 4000 మెట్రిక్ టన్నులు మించి రాకపోవడంతో రైతులు వేలాది రూపాయలు పెట్టిన పెట్టుబడులు నష్టపోవాల్సి వస్తుందని తక్షణమే కావలసినంత ఎరువు రైతుకు అందించాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పాలకొండ నియోజకవర్గం కార్యదర్శి బుడితి అప్పలనాయుడు తో పాటు మండలం కార్యదర్శి ద్వారపూడి అప్పలనాయుడు పార్టీ సీనియర్ నాయకులు నెల్లి సూర్య నారాయణ,బుడితి భారతి,కిమిడి సత్యం నాయుడు తదితరులు పాలకొండ తహసిల్దార్ గారికి విజ్ఞాపన అందించడం జరిగింది. స్థానిక కోరమండల్ ఫెర్టిలైజర్స్ వారు వద్ద వందలాది మంది రైతులు మండుటెండలో క్యూలు కట్టి ఎరువు కోసం వెంపర్లాడగా స్థానిక వ్యవసాయ శాఖ అధికారి ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఆన్లైన్ చేసి ఎరువు ఇస్తామని చెప్పడంతో విసిగి వేసారిన రైతులు పాలకొండ చెక్ పోస్టు వద్ద రాస్తారోకో ఒక చేసి ఆందోళనకు సిద్ధమవుగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ గారు పోలీస్ సిబ్బందితో వచ్చి సమయమానంతో రైతులకు నచ్చజెప్పి వ్యవసాయ శాఖ అధికారులకు మ్యాన్యువల్‌గా రైతులకు సీట్లు ఇచ్చి వచ్చిన ఎరువును సరఫరా చేయాలని తెలపడంతో రైతులు ఆందోళన విరమించి తదుపరి ఎరువులను తీసుకువెళ్లడం జరిగింది. మండల తహసిల్దార్ పర్యవేక్షణ చేసి వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి కావలసినంత ఎరువు కొరకు పై అధికారులకు డిమాండ్ పంపవలసిందిగా ఆజ్ఞాపించారు. అయినప్పటికీ కావలసినంత ఎరువు లేకపోవడంతో రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తక్షణమే ప్రభుత్వం మీనమేషాలు లెక్కించకుండా ఆందోళన చేసేవారిపై అరెస్టు చేస్తామని బెదిరించకుండా రైతుకు కావలసిన ఎరువును అందించాలని లేకుంటే అరెస్టులకి భయపడే పరిస్థితి లేదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ప్రభుత్వానికి హెచ్చరించారు.

# పార్టీ సిద్ధాంతాలుకు కార్యకర్తలు కట్టుబడి పని చేయాలి

**- జిసిసి చైర్మన్ ఆరుకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్**



**సీతంపేట సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్ :** సీతంపేట మండలం తెలుగుదేశం పార్టీ మండల సంస్థాగత ఎన్నికల సమీక్ష సమావేశం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పడాలభూదేవి అధ్యక్షతన సోమవారం టీడీపీ కార్యాలయం లో సంస్థగత ఎన్నికల సమీక్షా సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం మండలంలోని నాయకులతో మాట్లాడుతూ మన టీడీపీ క్షేత్రస్థాయిలో బలోపేతం చేయుటకు మన ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు గారి ఆదేశాల మేరకు మండలం లో అన్నీ గ్రామ పంచాయతీ లలో గ్రామ కమిటీలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లను నియమించుకోవాల్ని, అలాగే మండల కమిటీ, అనుబంధ రంగాల కమిటీలు నియోజకవర్గ ఇంచార్జ్ గారితో సమన్వయము చేసుకుని వేయాలని కోరారు. పార్టీ సిద్ధాంతాలకూ అందరూ కట్టుబడి క్రమశిక్షణ తో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు సవర మొఖాలింగం, పాలక రాజబాబు, సవర మాలయ్య, అరిక. లచ్చుమయ్య, కూర్మారావు ఏఎంసి డైరెక్టర్లు మూర మోహన్, సవర మంగయ్య, జయలక్ష్మి, హెచ్. ప్రసాదరావు, చంద్రరావు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెంటాడ మండలంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణిసుడిగాలి పర్యటన

**- బడేవలసలో లింగాలగెడ్డ గండిని పరిశీలన జగన్నాథపురం వద్ద చంపావతి నదిపై కలవర్టర్ పరిశీలన - 20 ఎకరాల్లో వరి పంట నీట మునిగింది జగన్నాథపురం వద్ద రాకపోకలకు తీవ్ర అంతరాయం - మంత్రి వద్ద లబోదిబోమంటున్న రైతన్నలు**





**మెంటాడ, సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్ :** మండలంలోని లింగాల గడ్డకు గండిపడి సుమారు 20 ఎకరాల్లో వరి పంట నీట మునిగింది. కొద్ది రోజులుగా కురుస్తున్న మోస్తారు నుంచి భారీ వర్షాలకు గట్టు తెగి గెడ్డ నీరు దిగువనున్న వరి పొలాల్లోకి మోకాళ్ళ లోతున చేరడంతో రైతుల ఆందోళన చెందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్రగిరిజన మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అక్కడ పరిస్థితిని పరిశీలించారు అలాగే అక్కడనుండి జగన్నాథపురం వద్ద చంపావతి నదిపై కొద్దిరోజులగా కురిసిన భారీ వర్షాలు కొట్టుకుపోయిన కల్వర్టు కూడా పరిశీలించారు ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతన్నలను పూర్తిగా గాలికి వదిలేసారని అన్నారు. మాజీ డిప్యూటీ సీఎం రాజన్న దొర రైతులు వద్దకు వచ్చి మసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడు రైతుల పక్షాన ఉంటుందని తెలియజేశారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు, అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గెద్ద అన్నవరం, పిఎసిఎస్ అధ్యక్షులు గొర్లె ముసలి నాయుడు, పెద మేడపల్లి ఎంపీటీసీ రెడ్డి ఎర్రి నాయుడు, తిరుపతి, నాగరాజు, రాము నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సవరణలను త్వరగా పూర్తి చెయ్యాలి: తహసీల్దార్



**చీపురుపల్లి సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్ :** మండలంలో బూత్ స్థాయిలో జరిగే ఓటర్ల సవరణల్లో అధికారులకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని, తద్వారా త్వరతగతిన ఓటర్ల జాబితా పూర్తి చెయ్యాలని తహసీల్దార్ డి ధర్మరాజు కోరారు. ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతినెల మొదటి వారంలో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఆర్డివో ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నియోజవర్గం పరిధిలో ఓటర్లు నమోదు, సవరణలు, తొలగింపు, మైగ్రేషన్ ఓటర్ల సవరణలు వంటి పలు కీలకమైన అంశాలపై నాయకులతో చర్చించారు. ఓటర్ల జాబితా తయారీలో అధికారులతో పాటు రాజకీయ నాయకుల సహకారం ఎంతో అవసరమన్నారు. 18 ఏళ్ళు నిండిన యువతీ యువకులు ఓటర్‌గా నమోదు చేసుకోవచ్చని, సంబంధిత క్షేత్ర స్థాయి ఎన్నికల సిబ్బందిని కలిసి వివరాలు అందజేసి ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ వివరించారు.

# నేడు జరిగే ధర్నాను జయప్రదం చేయాలి



**సీతానగరం సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో ఆర్డిఓ కార్యాలయం వద్ద యూరియా కొరకు వైసిపి తలపెట్టిన నేడు ధర్నాను జయప్రదం చేయాలని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములనాయుడు కోరారు స్థానిక వైసీపీ నాయకులు ధర్నా పోస్టులను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వము పట్టించుకోకుండా ఉందన్నారు జిల్లా అధికారులు యూరియా కొరతలేదని రైతులకు కావలసినంత ఉందని చెప్తున్నా అధికారులు చేతల్లో లేదన్నారు అధికార పార్టీ నాయకుల నాయకులు మాత్రమే యూరియా పుష్కలంగా తిరుగుతుందని రైతులకు దొరకడం లేదన్నారు కూటమి ప్రభుత్వం ఎండగట్టే విధంగా రైతులు రేపు జరిగే ధర్నాలోకి పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా నాయకులు బంకురు శంకర్రావు జడ్పిటిసి ఎం బాబ్జి గాదిలవలస సర్పంచ్ బొన్నాడ సావిత్రి తిరుపతిరావు బి ముకుందరావు ఎం వెంకటరమణ శంకర వెంకటరమణ లచ్చి పేట ఎంపీటీసీ ఏ సింహాచలం మండల నాయకులు మురళి బి అప్పలనాయుడు ఎగిరెడ్డి గోపాలం బి.తిరుపతిరావు పలువురు పాల్గొన్నారు.

# కూలిన కల్వర్టు..

## కోతకు గురైన రోడ్డు....

## ప్రమాదం అంచున ప్రయాణికులు.

## అవస్థల్లో వాహన చోదకులు.

## పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు.



**దత్తిరాజేరు( మేజర్ న్యూస్) :** మండలంలోని గొభ్యాం బస్టాండ్ సమీపంలో ఇటీవల కల్వర్టు కూలి రోడ్డు కోతకు గురైంది. దీంతో మూడు మండలాల ప్రజలు, వాహన చోదకులు ప్రయాణికులు అసౌకర్యానికి గురై అవస్థలు పడుతున్నారు. గత నెల రోజుల క్రితం కల్వర్టు కూలిపోవడంతో ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు డైవర్షన్ కోసం గ్రావెల్ వేసి వాహనాలు మళ్లించే ఏర్పాటు చేసినప్పటికీ ఇటీవల వర్షాలకు సార్వగెడ్డ ఛానల్ ద్వారా నీటి ఉధృతి కారణంగా రోడ్డు పూర్తిగా కోత గురైంది. దీంతో గత రెండు రోజులుగా జాతీయ రహదారి కోమటిపల్లి కూడలి నుండి దత్తిరాజేరు మీదుగా గర్భాం, మెరక ముడదాం, గరివిడి, చీపురుపల్లి, రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ రోడ్డు మీదిగా నిత్యం క్వారీ లారీలు, అలాగే పామాయిల్ పంటను ఓవర్ లోడ్లు వేసి రవాణాలు చేపడుతుంటారని దీంతో కల్వర్టు శిథిలమై రోడ్డు పాడైపోవడం జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా గత నాలుగు ఐదు ఏళ్ల క్రితం కోమటిపల్లి నుండి గర్భాం రోడ్ అభివృద్ధి పనులు చేపట్టినప్పటికీ గోబ్యాం జంక్షన్లో కలవర్టు నిర్మాణం చేపట్టకుండా గతంలో ఉన్న మధుములపైన రోడ్డు నిర్మాణము చేపట్టడంతో ఇంతటి శిథిలావస్థకు కారణమైందని, గతంలో ఆర్ అండ్ బి అధికారులు పర్యవేక్షణ చేసి ఉంటే ఇలా పూర్తిగా నేలమట్టం అయ్యేది కాదని స్థానిక ఎంపీటీసీ సభ్యులు వంగబండి కృష్ణమూర్తి నాయుడు, అలాగే పలువురు గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి తక్షణమే రహదారి కల్వర్టు నిర్మాణం చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అధైర్య పడొద్దు...జిల్లాకు సరిపడా ఎరువులు ఉన్నాయి

**– రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**





**సీతానగరం , సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్ :** జిల్లాలో వ్యవసాయ సాగుకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, కావున రైతులు అధైర్య పడొద్దని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు.సోమవారం సీతానగరం మండలం సూరంపేట గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి రైతుల కష్టసుఖాలు అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల కొరత లేదని, తొందరపడి అధిక ధరలకు కొనుగోలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే జిల్లాలోని రైతులకు ఎరువులను సరఫరా చేశామని, రైతు సేవా కేంద్రాల్లో మరిన్ని నిల్వలు ఉన్నట్లు వివరించారు. రైతుల అవసరాలకు తగిన విధంగా మరిన్ని కంపెనీల నుంచి ఎరువులను తెప్పిస్తున్నామని, అవసరం మేరకు వాటిని పొందవచ్చని సూచించారు. ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న ఎరువుల స్టాకు వివరాలను ప్రజలకు తెలిసేలా బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీచేశామని తెలిపారు. అలాగే అధిక ధరలకు విక్రయిస్తున్న దుకాణాలపై, కృత్రిమ కొరత సృష్టిస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు వివరించారు. రైతుల అవసరాలు తెలుసుకొని, ఎప్పటికప్పుడు ఎరువులను జిల్లాకు రప్పిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రైతులు కూడా ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని అన్నారు. తద్వారా రైతులకు ఖర్చు తగ్గి, అధిక దిగుబడి రాగలదని తెలిపారు. నానో ఎరువుల వినియోగం ద్వారా కూడా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని కలెక్టర్ వివరించారు. అనంతరం సీసీఆర్సీ కార్డులను రైతులకు పంపిణీ చేశారు. మారుమూల గ్రామాల్లోని రైతులకు సైతం సీసీఆర్సీ కార్డులను పంపిణీ చేస్తున్నామని, దీంతో రైతులకు ఎంతో మేలు జరగనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, డిప్యూటీ ఎంపీడీవో కేకే వర్మ, మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్ తో పాటు ఇతర అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత పోరుకు అధిక సంఖ్యలో తరలి రావాలి

**– జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు,వైసీపీ కన్వీనర్ అచ్యుతరావులు – నేడు పార్వతీపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన**

**– కార్యక్రమం విజయవంతంకు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలి**



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ :** ఎరువుల కొరతపై అన్నదాత లకు అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పార్వతీపురం సబ్ కలెక్టర్ కార్యా లయం ఎదుట నిర్వహిస్తున్న అన్నదాత పోరు కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూ జీనాయుడు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావులు పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి యూరియా కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేని కారణంగా వరి పంటలకు యూరి యా వేయలేని పరిస్థితి నెలకొందన్నారు.

ఈనేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రివర్యులు వై యస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు మంగళ వారం నిర్వహిస్తున్న అన్నదాత పోరు కార్యక్రమమును విజయవంతం చేసేందుకు అధిక సంఖ్యలో తరలి రావాలని జడ్పీ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, మండల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుతరావులు కోరారు.

# రైతులకు ఎరువులు అందించడంలో ప్రభుత్వం విఫలం

**– ఎరువుల కొరత పాలకులకు కనిపించడం లేదా.? – ఎరువుల కొరతకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి**

**– ఎరువులను దాచిపెట్టి 300 కోట్లు స్వాహా .. – ఎరువులు సమస్యపై నేడు ఆర్డీవోకి వినతి పత్రం సమర్పణ**



**మక్కువ, సెప్టెంబర్ 8, (మేజర్ న్యూస్) :** ఆరుగాలం శ్రమించే రైతన్నకు కావలసిన ఎరువులు అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలం అయింది. ఇందుకు బాధ్యత వహించి వ్యవసాయ శాఖ మంత్రి రాజీనామా చేయాలని సాలూరు నియోజకవర్గం పరిధిలో గల మక్కువ మండలం వైసీపీ నాయకులు మావుడి రంగునాయుడు డిమాండ్ చేశారు. సోమవారం నాడు మక్కువ పద్మశ్రీ థియేటర్ ఆవరణలో రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల సమస్యపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులు యూరియా తో పాటు కావలసిన ఎరువులు అందక రోడ్డు ఎక్కుతుంటే..? ఎరువుల కొరత లేదని ప్రభుత్వ పెద్దలు చెప్పడం ఆస్యాస్పదంగా ఉందని ఆయన విమర్శించారు. ఎరువులను నల్ల బజార్ తరలించి 250 కోట్లు నుండి 300 కోట్ల వరకు ప్రభుత్వ పెద్దలు స్వాహా చేశారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో రైతులు ఎరువుల సంక్షోభంతో అల్లాడిపోతుంటే.? అధికారి పార్టీ ఎరువులు కొరతలేదని అధికారులతో ప్రకటన చేయడంపై ఆయన ఘాటుగా విమర్శించారు. ఈ ఏడాది ఖరీఫ్ సాగు విస్తీర్ణం తగ్గినప్పుడు , రైతులు కావలసిన మేరకు ఎరువులు ఎందుకు అందించడం లేదని ఆయన ప్రశ్నించారు.? రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడే రైతులకు ఎరువులు కొరత ఏర్పడడానికి కారణం ఏమిటని ఆయన ప్రశ్నించారు.? రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయాలు, ఆర్బీకేల సిబ్బంది ప్రతీ గ్రామంలో ఉన్నప్పటికీ , కూటమి ప్రభుత్వం వారి సేవలను ఎందుకు వినియోగించుకోవడంలేదని ఆయన ప్రశ్నించారు.? వైసీపీ ప్రభుత్వం అధికారం ఉన్నప్పుడు రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు కావలసిన ఎరువులు పూర్తిస్థాయిలో సక్రంగా పంపిణీ చేయడం జరిగి సంగతి ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం ఎరువులు నల్ల బజార్ కి తరలించడంతో, కృత్రిమ ఎరువుల కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నా , ప్రభుత్వ చర్యల శూన్యమని ఆయన దుయ్యబట్టారు. రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల సమస్యపై , రైతన్నకు అండగా నిలబడి పోరాట సాగిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఎరువులు సమస్యకు నిరసనగా నేడు అనగా మంగళవారం నాడు పార్వతీపురం ఆర్డీవోకు వైసిపి ప్రభుత్వం తరఫున వినతి పత్రం సమర్పించినట్టు మండల పార్టీ అధ్యక్షులు మావుడి రంగనాయుడు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశానికి మండలానికి చెందిన అనేకమంది వైసీపీ నాయకులు , కార్యకర్తలు, సర్పంచ్ లు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

**ఒకటి, రెండు తరగతి విద్యార్థులకు**

# ఫైలేరియా టెస్టులు నిర్వహణ



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 8 (మేజర్ న్యూస్) :** పార్వతీపురం జిల్లా మలేరియా నివారణ అధికారిని మణి ఆదేశాల మేరకు సోమవారం స్థానిక చింతలగూడ వీధి గెఎటెడ్ ప్రాథమిక పాఠశాలలో ఒకటి, రెండు తరగతి విద్యార్థులకు ఫైలేరియా రక్త పరీక్షలను నిర్వహించినట్లు హెల్త్ సూపర్వైజర్ భారతి తెలిపారు. ట్రాన్స్మిషన్ ఎస్సెస్మెంట్ సర్వే ప్రకారం ఈ సర్వేను చేపట్టామని అన్నారు.పాఠశాలలో ఒకటి రెండో తరగతి విద్యార్థులు 15 మందికి ఫైలేరియా టెస్టులను నిర్వహించగా అందరికీ నెగిటివ్ రిపోర్టు వచ్చిందన్నారు. 2004 వ సంవత్సరం నుండి 2021 వరకు ప్రతి ప్రతి పాఠశాలలో విద్యార్థులకు బోదకాలు వ్యాధి రాకుండా ఉండేందుకు డిఈసి మాత్రలను విద్యార్థులకు అందించామని అన్నారు. అయితే డిఇసి మాత్రలు ప్రస్తుతం లేనందున ఒకటి రెండు తరగతి విద్యార్థులకు ఈ ఫైలేరియా రక్త పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఈ పరీక్షలు స్లయిడ్ ద్వారా రాత్రి పూట తీసేవారని కాని, ఇప్పుడు పగటి పూట చేయడానికి పారాచెక్స్ వచ్చాయని వాటి ద్వారా ప్రస్తుతం విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్స్ ఎన్.రత్న ప్రసాద రావు, జె.అజయ్, ల్యాబ్ టెక్నీషియన్ ఎం. కేశవరావు, ఏఎన్ఎముడు కృష్ణమ్మ, సావిత్రమ్మ, వర్షాల ప్రధానోపాధ్యాయులు బి.కుమారస్వామి, వాలంటీర్లు సునీత ప్రశాంతి తదితరులు ఉన్నారు.

## తాడంగి మిన్నారావు నిబద్ధత కలిగిన పార్టీ కార్యకర్త

**మిన్నారావు కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం – మాజీ డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి**



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 8 (మేజర్ న్యూస్) :** కేదారిపురం పంచాయతీ సర్పంచ్ భర్త తాడంగి మిన్నారావు మరణం వైసిపి పార్టీకి తీరని లోటని మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్ప శివాని అన్నారు. మిన్నారావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఉండేవాడని అన్నారు. ఈయన అకాల మరణం పార్టీకి పెద్ద లోటు అన్నారు. మిన్నారావు కుటుంబ సభ్యులకు తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈయన అనంతరం భిన్నా రావు భౌతిక ఖాయానికి నివాళులు అర్పించారు. కురుపాం నియోజకవర్గం గుమ్మలక్ష్మీపురం మండలం, కేదారిపురం విలేజ్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత, క్రమశిక్షణ కలిగినటువంటి పార్టీ వీరాభిమాని తాడంగి మిన్నారావు (కేదారిపురం సర్పంచ్ భర్త)అకాల మరణం చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని తెలియ చేసిన మాజీ డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి అలాగే ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల నాయకులు పరామర్శించడం జరిగింది.

## ఇనుప కుర్చీలు వితరణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రయాణికులకు నిలబడకుండా కూర్చునే కుర్చీలు తన సొంత నిధులతో పాలకొండ పట్టణ టిడిపి నేత పల్లా కొండలరావు ఏర్పాటు చేశారు. తన తల్లిదండ్రుల పేర్లు పల్లా బాబ్జి సూరమ్మ దంపతుల పేర్లు చిరస్థాయిగా నిలవాలని దృఢ సంకల్పంతో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నానని దాత పల్లా కొండలరావు అన్నారు. సుమారుగా కుర్చీల విలువ 15 వేల రూపాయలు ఉంటాడని ఆర్టీసీ సిబ్బంది వి.రమేష్ తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న పల్లా కొండలరావుకి డిపో మేనేజర్ వెంకటేశ్వరరావు, భాసూరు కృష్ణ మూర్తి, రాజేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# యూరియా కోసం అన్నదాతలకు ఇక్కట్లు

- అధికారుల ప్రకటనలకు,యూరియా పంపిణీకి పొంతన లేదు - గొట్టివలస,తోటపల్లిలో పోలీస్ బందోబస్తు నడుమ యూరియా పంపిణీ
- గొట్టివలస ఆర్ ఎస్ కెలో ఇద్దరు రైతులకు ఒక యూరియా బస్తా - అధికారుల తీరు పట్ల ఆయా గ్రామాల రైతులు తీవ్ర అసంతృప్తి
- యూరియా సరఫరా చేయకపోతే పంటలు ఎలా పండిస్తాం - పనులు మానుకొని అర బస్తా లేదా ఒక బస్తా కోసం గంటల కొలదీ క్యూ లైన్‌లో



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కి సంబంధించి మండల పరిధిలోని గొట్టివలస, తోటపల్లి గ్రామాల రైతు సేవా కేంద్రాల పరిధిలో సోమవారం పోలీస్ బందోబస్తు నడుమ వ్యవ సాయ శాఖ అధికారులు రైతులకు యూరియా పంపిణీ చేశారు.గొట్టి వలస రైతు సేవా కేంద్రం పరిధిలో వచ్చిన యూరియా బస్తాలు తక్కువ రైతులు ఎక్కువ మంది కావడంతో ఇద్దరు రైతులకు ఒక యూరియా బస్తా చొప్పున పంపిణీ చేశారు.అర బస్తా యూరియా కోసం గంటల కొల దీ నిలబడటం ఉన్నామని అటువం టప్పుడు ఎందుకు అరకొరగా యూరి యా సరఫరా చేయాలని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇప్ప టికే రైతులకు ఎరువులు కొరత లేకుండా చూడాలని ఇటీవల మండ ల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లో జరిగిన సర్వ సభ్య సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులకు మండల పరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారావుతో పాటు, నాగూరు ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) తది తర ఎంపీటీసీలు కోరినప్పటికీ ఎరువుల సరఫరాలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలమయ్యారు. దీంతో ఎన్నో ప్రయాసలకు ఓర్చి వరి పంటలు పండిస్తున్న అన్నదాతలకు యూరియా కోసం ఇక్కట్లు తప్పడం లేదు. ఒకవైపు అధికారులు ప్రకటన లకు, క్షేత్రస్థాయిలో యూరియా పంపిణీకి పొంతన లేదు.ఉన్నతాధి కారులు మాత్రం సరిపడా యూరి యా నిల్వలు ఉన్నాయి రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదని ప్రకటనలు చేస్తున్నప్పటికీ రైతులకు మాత్రం సరిపడా యురియా అంద డం లేదనే చెప్పాలి.మండల వ్యవ సాయ శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికలు తయారు చేయడంలో విఫలం కావడంతో ప్రస్తుతం యూరి యా కోసం పాట్లు తప్పడం లేదని రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈఏడాది రైతులు యూరి యా కోసం పనులు మానుకొని వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అయినప్పటికీ యూరియా సకాలం లో దొరికే పరిస్థితి ప్రస్తుతం కనబడ డం లేదని ఆయా గ్రామాల రైతులు పేర్కొంటున్నారు.గొట్టివలస తోటపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలో యూరి యా పంపిణీ ప్రారంభించడంతో తోటపల్లితో పాటు నందివానివలస, గిజబ గ్రామాలకు చెందిన దాదాపు 400 మంది రైతులు యూరియా కోసం వచ్చారు.అయితే రెండు వందల యూరియా బస్తాలు మాత్ర మే రావడంతో యూరియా కోసం వచ్చే రైతులు ఎక్కువ కావడంతో గందరగోల పరిస్థితి నెలకొంది.ఉన్న మేరకు యూరియా పంపిణీ చేసిన వ్యవసాయ శాఖ అధికారులు మిగి లిన పలువురు రైతులకు యూరియా అందకపోవడంతో



నిరాశతో వెనుతి రిగారు.ఎక్కువ భూమి ఉన్న రైతుకు నాలుగైదు మూటలు యూరియా బస్తాల అవసరమైనప్పటికీ ఒక బస్తా కోసం గంటల తరబడి క్యూ లైన్ లో ఉండవలసి వస్తోందని ఆయనప్ప టికీ అందుతుందో లేదో తెలియని పరిస్థితి నెలకొనడంతో కర్షకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటి కైనా ప్రభుత్వం స్పందించి రైతులకు అవసరమైన యూరియాను పూర్తి స్థాయిలో సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## అన్నదాత పోరు కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ

- ఎరువులు కొరతపై నేడు నిరసన కార్యక్రమం





**గరుగుబిల్లి, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ :** ఎరువులు కొరతపై అన్న దాతకు అండగా నిలిచేందుకు మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాల యం ఎదుట నిర్వహించనున్న అన్నదాత పోరు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈమేరకు మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో సోమవారం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుత రావుతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెర్లి ఎల్లము నాయుడు, అంబటి గౌరునాయుడు, శెట్టి శ్రీనివాసరావు, భూరి రమేష్ నాయుడు,గుంట్రెడ్డి చంద్రశేఖర రావు,నక్కెర్ల చిన్నారావు,రౌతు రమేష్, గుజ్జల ఈశ్వరరావు, బోగా పురం సింహాచలం ,పాలెల తిరుపతి రావు, మఱ్రాపు కృష్ణ తదితరులు అన్నదాత పోరుకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు మాట్లాడుతూ అన్న దాతలకు అండగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు అన్నదాత పోరు కార్యక్రమమును నిర్వహిస్తున్నామన్నారు.

## దివ్యాంగుల పట్ల మానవత్వం చాటుకున్న కలెక్టర్





**పార్వతీపురం, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ :** జిల్లాలోని దివ్యాంగుల పట్ల జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తన మాన వత్వాన్ని చాటుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్య క్రమానికి విచ్చేసిన దివ్యాంగుల సమస్యలను అడిగి తెలుసుకొని, అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్య క్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సీతానగరం మండలం చినబోగిల నుంచి చుక్క సత్యనారాయణ కలెక్టరుకు అర్జీని అందజేస్తూ, తనకు చేతి కర్రలు ఇప్పించాలని కోరారు. తక్షణమే కలెక్టర్ స్పందిస్తూ చేతికర్రలను పంపిణీ చేశారు. అలాగే సాలూరులోని బంగారమ్మ కాలనీకి చెందిన చలమల రజనీ శతశాతం దివ్యాంగురాలు అయినందున ప్రస్తుతం మంజూరు చేస్తున్న రూ. 6వేల పింఛనును రూ.15వేలకు పెంపుదల చేయాలని ఆమె తల్లి సీహెచ్.గౌరీ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ తదుపరి చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె.హేమలత, ఎస్డిసీ పి.ధర్మచంద్రారెడ్డి, డిఆర్డిఏ పీడీ ఎం.సుధారాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, జిల్లా ఎన్సీడి ప్రోగ్రాం అధికారి డా. టి.జగన్మోహనరావు, ఇతర జిల్లా అధికారులు, వికలాంగుల సంక్షేమ శాఖ అధికార ప్రతినిధి రమణ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్





**పార్వతీపురం, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం ఉండాలని హితవు పలికారు.కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ వినతుల స్వీకరణ కార్యక్రమం సోమవారం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమ లత, ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి, డిఆర్డిఏ పీడీ ఎం.సుధారాణితో కలిసి ప్రజల నుంచి వినతులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల వినతులపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసిన అనంతరం పరిష్కారం చూపాలని తెలిపారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కారం కావాలని తేల్చిచెప్పారు. ఈ విధమైన చర్యలతో అర్జీలు పెండింగ్ ఉండవని, నాణ్యతా లోపంతో అర్జీలు రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు. దిగువ స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లి పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశగా అధికారులు నడుచుకోవాలని పేర్కొన్నారు. ప్రతి అర్జీకి ఎండార్స్ ఇవ్వాలని, ఇచ్చిన అర్జీలపై జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. పార్వతీపురంలోని పాత్రుడు గారి కోనేరు చుట్టూ పర్యాటక శాఖ నిధులతో సుందరమైన పార్కు, వాకింగ్ ట్రాక్, నాలుగు ప్రవేశ మార్గాలను నిర్మించాలని ఆర్.వి.ప్రసాద్ అర్జీని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మక్కువ ఇంచార్జ్ ఎంపీడీవోగా నాలి అర్జునరావు



**మక్కువ/గరుగుబిల్లి, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ :** మక్కువ మండలం ఇంచార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో పరిపాలన అధికారిగా పనిచేస్తున్న నాలి అర్జునరావును జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వహణ అధికారి నియమిస్తూ ఉత్తరులు జారీ చేశారు. మక్కువ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న డిడి స్వరూపరాణి సెలవుపై వెళ్లడంతో ఇంచార్జ్ మండల పరిషత్ అభివృద్ధి కారిగా నాలి అర్జునరావును ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్తు ముఖ్య కార్య నిర్వహణ అధికారి నియమించారు. ఈమేరకు తక్షణమే ఇంచార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా తక్షణ మే బాధ్యతలు స్వీకరించాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి పంపిన ఉత్తర్వుల్లో పేర్కొన్నా రు.మక్కువ ఇంచార్జ్ మండల పరి షత్ అభివృద్ధి అధికారిగా నాలి అర్జునరావు మంగళవారం లేదా బుధవారం బాధ్యతలు చేపట్టనున్నారు.

# అంగరంగ వైభవంగా డాక్టర్ ఉలాల కోదండ రామ్ గారాలపట్టి 'గేష్ణవర్షిణి' ఆఫ్ శారీ ఫంక్షన్ వేడుకలు

**గేష్ట వర్షిణి కి ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రి అప్పలరాజు, ఇచ్చాపురం ఎమ్మెల్యే అశోక్.**
**జన సాగరంగా మారిన ఇచ్ఛాపురం ప్రధాన రహదారి**
**ఉత్తరాంధ్ర నలుమూలల నుంచి భారీగా హాజరైన ప్రముఖులు.**
**ఆకట్టుకున్న పలు సాంస్కృతిక సాంప్రదాయ కార్యక్రమాలు**



**పలాస/ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 8,మేజర్ న్యూస్**

ప్రముఖ వైద్యులు,కే జి హెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్, సంఘ సేవకులు డాక్టర్ ఉలాల కోదండ రామ్ గారాలపట్టి కూతురైన 'గేష్ణ వర్షిణి' ఆఫ్ సారీ ఫంక్షన్ వేడుకలు ఆదివారం ఇచ్ఛాపురంలో గల ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ప్రాంతంలో మునుపెన్నడూ లేని విధంగా దక్షిణ భారతాది సంస్కృతి ఉట్టిపడేలా ఎంతో వైభవంగా ఆఫ్ శారీ ఫంక్షన్ జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఇచ్ఛాపురం ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్, వైయస్సార్ సిపి రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు,శ్రీకాకుళం జడ్పీ చైర్ పర్సన్ పిరియ విజయ,ఎమ్మెల్సీ నర్తు రామారావు యాదవ్ హాజరై డాక్టర్ ఊలాల కోదండరాం,సతీమణి జ్యోతి దంపతుల కూతురైన గేష్ణ వర్షిణి కి ఆశీర్వాదం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్తు రామారావు యాదవ్ మాట్లాడుతూ.. ఆఫ్ సారీ ఫంక్షన్ అనేది స్త్రీ జీవితంలో ఒక పరిణామ ప్రక్రియ అని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర నలుమూలలకు చెందిన ప్రముఖులకు వివిధ రకాలైన ప్రత్యేక వంటకాల తో ఆతిథ్యం ఇచ్చారు. ఈ వేడుకల్లో భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా 'శ్రీకృష్ణతత్వం' తో కూడిన చిన్నారుల నృత్య రూపకం ప్రదర్శించారు. అలాగే యాదవ వంశ విశిష్టత వివరించే విధంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రాజకీయ కురువృద్ధుడు ఉలాల బాలయ్య యాదవ్,కవిటి ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్,కంచిలి ఎంపీపీ, దేవదాస్ రెడ్డి, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శి , వైయస్సార్సిపి సీనియర్ నేత నర్తు నరేంద్ర యాదవ్,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అందాల శేషగిరి యాదవ్, ఇచ్ఛాపురం జడ్పిటిసి ఉప్పాడ నారాయణమ్మ, వైఎస్సార్ సీపీ నేతలు ఎస్. శ్యాం ప్రసాద్ రెడ్డి, ఇచ్ఛాపురం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉలాల భారతి దివ్య, వైఎస్ఆర్ సిపి జిల్లా అధికార ప్రతినిధులు బమ్మిడి దుర్యోధనరావు,పూడి నేతాజీ, సోంపేట జడ్పిటిసి ప్రతినిధి తడక జోగారావు, సోంపేటకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ శివాజీ,డాక్టర్ కృష్ణమూర్తి,సోంపేట మాజీ ఎంపీపీ మంగి ధనలక్ష్మి గణపతి దంపతులు, కంచిలి జడ్పిటిసి ప్రతినిధి ఇప్పిలి కృష్ణారావు, సామాజిక కార్యకర్తలు భాషా మాస్టారు,సాలిన నరసింహులు,ధర్మాన శేఖర్, విశాఖ పట్నం కేజీహెచ్ కి చెందిన పలువురు ఉన్నత వైద్యులు,ఇచ్ఛాపురం నియోజకవర్గ వైయస్సార్ సిపి నేతలు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# అన్నదాతల పోరుబాట ను విజయవంతం చేయండి



**మెలియాపుట్టి. సెప్టెంబర్ 8. మేజర్ న్యూస్**

టెక్కలిలో మంగళవారం ఉదయం 10 గంటలకు పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వ ర్యంలో నిర్వహిం చనున్న అన్నదాత పోరుబాట నిరసన కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల వైసీపీ కన్వీనర్ పోలాకి జయముని రావు కోరారు. సోమవారం మెలియాపుట్టి మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహం వద్ద అన్నదాత పోరుబాట పోస్టర్ లను వైసీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఎరువులు అందించడంలో పూర్తిగావిఫలమైందన్నారు. రాష్ట్రంలో రైతులు యూరియా, డిఏపి కొరకు రోడ్లెక్కిన నాయకులు అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేయాలని కోరారు.రైతులకు పంట గిట్టుబాటు ధర కల్పించి, ఉచిత పంట బీమా పథకాన్ని పునరుద్ధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి బైపోతు ఉదయ్ కుమార్, వైస్ ఎంపీపీ సవర ఆది నాయుడు, వైసిపి నాయకులు యు. బాలరాజు ,అలికాన మాధవరావు నక్క బాబురావు కె. శశి భూషణ్ రెడ్డి ,ఎస్. భాస్కరరావు, పి. అప్పారావు, రాము మజ్జి ,ఎస్ .జనార్ధన, ఎస్ .సుభాష్, యు .ఋషి ,నాగేశ్వరరావు ,ఎస్ .రాజారావు ,భాస్కర్దాస్ , పరపటి యోగేశ్వరరావు, డి .జమ్మయ్య ,కుర్మారావు పాల్గొన్నారు.

# పరువు తీసిన ఎరువు కరువు!

- ఆందోళనలో రైతులు..
- ఎరువులు నిల్వలు ఉన్నాయి అధికారులు..

నరసన్నపేట సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్ : నరసన్నపేట నియోజకవర్గంలో ఎరువులకై రైతులు పరుగులు తీస్తున్నారు. వ్యవసాయ అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం మన గ్రోమోర్ ఎరువుల దుకాణం వద్ద గంటల తరబడి వరుసలో నిల్చున్న రైతులు పరస్పరం తోపులాటకు దిగారు. 300 యూరియాబస్తాలు వచ్చాయన్న సమాచారం మేరకు ఉదయం 7 గంటల నుండి క్యూలైన్లో వేచి ఉన్నారు. రైతులకు సరిపడా ఎరువు లేదని ఎక్కువమంది రైతులు వచ్చారంటూ షాపు యజమాని షట్టర్ క్లోజ్ చేశాడు. దానికి నిరసనగా రైతులు ఆందోళన బాట పట్టారు. అక్కడికి చేరుకున్న పోలీసులు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. వ్యవసాయ అధికారులు ఇచ్చిన టోకెన్లు, ఆధార్ సీడింగ్ వల్ల గందరగోల పరిస్థితిలు ఏర్పడుతున్నాయని రైతులు అంటున్నారు. గతంలో ఎన్నడూ ఎరువు కోసం ఈ పరిస్థితి తాము చూడలేదని వాపోతున్నారు. ప్రభుత్వం రైతుకు అవసరమైన ఎరువుని సరఫరా చేయడంలో విఫలమైందని అంటున్నారు. రైతే రాజు అన్న నినాదం ఏమైందని, సకాలంలో ఎరువులు అందించలేని ప్రభుత్వాలు తమకేం మేలు చేస్తాయని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఎరువుల కొరతను దృష్టిలో పెట్టుకుని దుకాణ యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, తమకు నచ్చిన వారికి ఎరువులు సప్లై చేస్తున్నారని, అధిక ధరలకు విక్రయిస్తున్నారని, దానికి వ్యవసాయ అధికారుల సహకారం కూడా ఉంటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అహర్నిశలు శ్రమించి వ్యవసాయం చేస్తున్న రైతుకు తీవ్ర ఆవేదన మిగులుతుందని, ఎరువుల కోసం పరుగులు తీయవలసిన పరిస్థితి ఏర్పడిందని, ఉదయము నుంచి మధ్యాహ్నం వరకు క్యూలైన్లో వేచి ఉండవలసిన పరిస్థితి దాపురించిందని, అప్పటికి కూడా ఎరువు దొరకడం లేదని




రైతులు తెలియజేశారు.

**ఎరువులు కొరతే లేదంటున్న అధికారులు:**

వ్యవసాయ అధికారులు,ప్రజాప్రతినిధులు ఎరువులు కొరతలేదని ప్రకటిస్తున్నారు. ఖరీఫ్ సీజన్లకు సరిపడా ఎరువులు నిల్వలు ఉన్నాయని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రకటిస్తున్నారు. అధిక ఎరువులు వాడవద్దని రైతులకు విజ్ఞప్తి చేస్తున్నారు. వాస్తవ పరిస్థితులు దీనికి భిన్నంగా ఉన్నాయి. మొదటి విడత రెండో విడత మూడో విడత ఎరువులకు రైతులు ఎదురు చూడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రైవేట్ దుకాణాలు బాట పట్టవలసి వస్తుంది. ప్రైవేటు దుకాణ యజమానులు ఎరువుల తో పాటు అదనముగా అవసరము లేని మందులు కొనుగోలు చేయాలని ఒత్తిడి తేవడం కూడా జరుగుతుందని, ప్రభుత్వ పెద్దలు, వ్యవసాయ అధికారులు, ప్రకటనలకే పరిమితం అవుతున్నారని వాస్తవంగా ఎరువులు దొరకడం లేదని రైతుల ఆందోళన చేస్తున్నారు.

# మెట్టూరు మండలం ఏర్పాటు కు కృషి చేయండి

యంపిడిఓ నీరజకు మెట్టూరు నేతలు విజ్ఞప్తి.

కొత్తూరు సెప్టెంబర్ 08(మేజర్ న్యూస్ )పాతపట్నం నియోజకవర్గం లో నూతనం గా మెట్టూరు మండలం గా ఏర్పాటుకు కృషి చేయండని, సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి నీరజ ను మెట్టూరు నేతలు చుక్కా రాంబాబు, బర్రె గోవిందరావు, సర్పంచ్ నాగల్ల అప్పన్న కలసి వినతి పత్రం అంద జేశారు. అభివృద్ధి లో వెనుకబడిన మెట్టూరు ప్రాంతం అభివృద్ధి చెంద డానికి నూతన మండల ఆవశ్యకత ఉందని వారు పేర్కొన్నారు. మండల ఏర్పాటుకు పూర్తి భౌగోలిక పరిస్థితులతో కూడిన నివేదిక ప్రభుత్వానికి పంపించాలని మెట్టూరు నేతలు యంపిడిఓ కు విజ్ఞప్తి చేశారు. ఇరవై ఒక్క పంచాయితీ లు మెట్టూరు మండలం కావాలని కోరుకొంటున్నారని తెలిపారు. పూర్తిస్థాయి నివేదిక రూపొందించి ప్రభుత్వానికి పంపించాలని వారు కోరారు. యంపిడిఓ కో వినతి పత్రం అం దజేసిన వారిలో చుక్కా రాంబాబు,సర్పంచ్ నాగల్ల అప్పన్న, మాజీ సర్పంచ్ బర్రె గోవిందరావు పాల్గొన్నారు.



# ఎరువులకై రైతులు ఆందోళన చెందొద్దు...

## - అవసరమైన ఎరువులు అందిస్తాం - అధిక మొత్తంలో ఎరువులు వినియోగించవద్దు.
## - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్:** రైతులు ప్రతిపక్ష పార్టీల మాటలతో గందరగోళంలోకి వెళ్ళొద్దని, సమన్వయం పాటించాలని ఖరీఫ్ సీజన్ కు అవసరమైన ఎరువుల నిల్వలు ఉన్నాయని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్లో రైతులకు సకాలంలో యూరియా అందించేందుకు చర్యలు తీసుకుంటుందని నరసన్నపేట మండలం, కరగాం రైతు సేవా కేంద్రంలో ఎరువుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యూరియా కొరత అన్ని రాష్ట్రాల్లోనూ ఉందని, దేశం మొత్తం ఈ పరిస్థితులే ఉన్నాయని, విదేశాల నుండి రావలసిన ఎరువులు సకాలంలో దేశానికి చేరుకోకపోవడం ప్రధాన సమస్యగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇతర దేశాలలో జరుగుతున్న స్వల్ప వివాదాల వల్ల యూరియా దిగుమతి పై ప్రభావం పడిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎరువుల కొరత తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, మొదటి విడత రెండో విడత మూడో విడతకు సరిపడే ఎరువు నిల్వలను అన్ని జిల్లాలలోనూ ఉన్నాయని, శ్రీకాకుళం జిల్లా కూడా ప్రత్యేకంగా ఎరువులు చేరుకుంటాయని, అధిక మొత్తంలో రైతులు ఎరువులు వినియోగించేందుకు చేస్తున్న ప్రయత్నం సరి కాదని, ఒక రైతుగా తనకు వ్యవసాయం మీద అవగాహన ఉందని, రైతులకు వివరించారు. తాను ఎమ్మెల్యే అయినప్పటికీ ఎరువుల వాడకం పట్ల అవగాహన ఉందని ఎక్కువ యూరియా వేస్తే దిగుబడులు రావని అన్నారు. తాను సొంత అనుభవంతో తెలియజేస్తున్నానని యూరియా తక్కువ మోతాదులో వాడుకోవాలని సూచించారు. ఏది ఏమైనప్పటికీ రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటామని, ఎరువుల కోసం రైతులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, తహశీల్దార్ సత్యనారాయణ, పోలాకి పిఎసిఎస్ చైర్మన్ భైరి భాస్కరరావు , సర్పంచ్ పంగ బాబాజీ నాయుడు , నీటి సంఘం అధ్యక్షులు శిమ్మ లక్ష్మణరావు , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాధు ఆనంద్ ,పీస మోహన్ స్థానిక నాయకులతో పాటు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

## -సూపర్ సిక్స్ పథకాలతో లబ్ది
## -స్త్రీ శక్తి బహిరంగసభలో ఎమ్మెల్యే కూన రవికుమార్

**ఆమదాలవలస, సెప్టెంబర్ 8, (మేజర్ న్యూస్)**

మహిళ సాధికారత సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, స్త్రీ శక్తి పథకం మహిళలకు ఒక వరం అని ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ స్పష్టం చేశారు. ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో తెలుగుదేశం ఆధ్వర్యంలో సోమవారం జరిగిన స్త్రీ శక్తి సూపర్ సిక్స్... సూపర్ హిట్ కార్యక్రమంలో రవికుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 30 ఏళ్ల రాజకీయ ప్రస్థానం, ముఖ్యమంత్రిగా ఆయన చూపిన దూరదృష్టి, అంకితభావం, అభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటు భారత రాజకీయ చరిత్రలో ప్రత్యేకమైన స్థానం సంపాదించారని అన్నారు. టిడిపి పాలనలో మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని అందులో భాగంగా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక ప్రగతికి బాటలు వేశారన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లోనే మహిళలకు పురుషులతో సమానంగా ఆస్తులు హక్కులు కల్పించడం ద్వారా మహిళా సాధికారతకు పునాది వేశారన్నారు. అప్పట్లో రెండు రూపాయల కిలో బియ్యం వంటి విప్లవాత్మక పథకాల అమలుచేసి పేదల జీవితాల్లో వెలుగు నింపిన మహా వృక్షం తెలుగుదేశం పార్టీ అని అన్నారు. అదే దారిలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళా శక్తి, ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచారన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు సదుపాయం వల్ల లక్షలాది ఆడబిడ్డలు, మహిళలు,చిన్న వ్యాపారస్తులు కూలీలు ప్రయోజనం పొందుతున్నారని వివరించారు. ఆడబిడ్డకు విద్య, ఉపాధి, ఆర్థిక స్వతంత్రం కల్పించడం ద్వారానే నిజమైన సమాజ పురోగతి సాధ్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపించారని అన్నారు. అప్పటి టిడిపి హయాంలో ప్రతి ఇంట్లో గ్యాస్ కనెక్షన్ ఉండేదని, మహిళలు పొయ్యల పొగతో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని గుర్తించి దీపం పథకం ద్వారా 10 లక్షల ఉచిత గ్యాస్ కనెక్షన్ ఇచ్చి అప్పట్లో చరిత్ర సృష్టించారని మహిళలకు వివరించారు. ఆ పథకం ద్వారా నేడు దీపం-2 క్రింద ఏడాదిలో 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే సాధ్యమన్నారు. ఆనాడు ఎన్టీఆర్ చూపిన మార్గంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా సాధికారత కుటుంబాన్ని కోసం, సామాజిక న్యాయం కోసం, అభివృద్ధి కోసం,ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని మహిళలకు వివరించారు. గత వైకాపా పాలన మొత్తం అరాచకాలతో కొనసాగిందన్నారు. రాష్ట్రాన్ని దోచుకుని నష్టాలు ఊబిలో కూరుకుపోయిందని అన్నారు. ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాడిలో పెడుతున్నారని వివరించారు. అప్పటి వైకాపా పాలనలో ప్రతి పథకాన్ని కుంభకోణాల మయంగా మార్చారని వివరించారు. రానున్న ఎన్నికల్లో వైకాపా పార్టీ బంగాళాఖాతంలో




కలిసిపోతుందని, జగన్మోహన్ రెడ్డి జైలుకెళ్లడం ఖాయమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళల పట్ల తీసుకుంటున్న చర్యలు చరిత్రలో నిలిచిపోతాయని ఎమ్మెల్యే వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా వితంతువులకు పెన్షన్ పెంపు, తల్లికి వందనం పథకం, ఆడబిడ్డలు భవిష్యత్తు కోసం ప్రత్యేకమైన సంక్షేమ చర్యలు, అలాగే గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేయబడిన అంగన్వాడీలు సౌకర్యాలతో పాటు జీతాల పెంపుదల, అలాగే గ్రాడ్యుటీ అమలు, మహిళల కోసం ప్రత్యేకంగా ఇంజనీరింగ్ కళాశాలలు స్థాపించి విద్యలో సమాన అవకాశాలు కల్పించడం ఇవన్నీ తెలుగుదేశం పార్టీ మహిళలు సంక్షేమంపై చూపుతున్న అంకిత భావానికి నిదర్శనమని తెలిపారు. రానున్న యువతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన రాష్ట్రానికి అవసరమని తెలిపారు. మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్దిక స్థితి మెరుగుపరుచుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అంతకుముందు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, పిఎసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి సూపర్ సిక్స్ పథకాలపై మహిళలకు వివరించారు. అంతకుముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పి .విశ్వప్రసాద్, డిసిసిబి చైర్మన్ శివాల సూర్యనారాయణ, మార్క్ఫెడ్ డైరెక్టర్ అనెపు రామకృష్ణ, బిజెపి నాయకులు పేడాడ సూరపు నాయుడు, జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మొదలవలస రమేష్, తమ్మినేని విద్యాసాగర్, ఎన్ని శ్రీదేవి, బోయిన సునీత, జనసేన మండల నాయకులు వీరగొట్టపు బాలమురళి, సరుబుజ్జిలి మండల నాయకులు పైడి మురళీమోహన్, పొందూరు టిడిపి మండల నాయకుడు చిగురుపల్లి రామ్మోహన్ రావు, కింజరాపు సుప్రియ, రెడ్డి గౌరీ, కూన సత్యనారాయణ, కూన ఆంజనేయులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీఐ సత్యనారాయణ పర్యవేక్షించారు. భారీ బహిరంగ సభకు వచ్చిన ప్రజలకు, మహిళలకు భోజన సదుపాయం కల్పించారు. దీంతో ఈ కార్యక్రమం విజయవంతం అయ్యింది.

# వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేకత చూపండి



నరసన్నపేట సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్ : నరసన్నపేట మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు గొట్టిపల్లి, జమ్ము ప్రాథమిక పాఠశాలలో సోమవారం తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థికి చదవడం రాయడం తప్పనిసరిగా రావాలని అన్నారు. పాఠశాల రికార్డులను పరిశీ లించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి నాణ్యతతో రుచి శుచి పాటిస్తూ విద్యార్థులకు భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచిం చారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వంట నిర్వాహకులు పాల్గొన్నారు..

# ఈ నీటికి దారేది మా ఊరికి త్రోవేది..?



నరసన్నపేట సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్ : నరసన్నపేట పట్టణానికి ఆనుకొని ఉన్న గొట్టిపల్లి అండర్ పాసేజ్ వద్ద వర్షపు నీరు నిలవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. సోమవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి గొట్టిపల్లి బ్రిడ్జ్ వద్ద భారీగా నీరు చేరింది. సుమారు 15 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించే ఈ మార్గము నీటితో నిండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ నీటిలోనే ప్రయాణాలు సాగించారు. వర్షం పడిన ప్రతిసారి ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని వారన్నారు. వర్షం నీరు వెళ్లేందుకు అవసరమైన డ్రైనేజీలు ఆక్రమణలకు గురి కావడంతో ఈ పరిస్థితి ఏర్పడుతుందని, గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అనుమతులు లేని నిర్మాణాలు, అక్రమ కట్టడాలు ఈ ప్రాంతంలో అధికంగా ఉన్నాయని, కనీస నియమాలు పాటించకుండా సాగునీటి మురుగునీటి కాలువలను కూడా ఆక్రమించుకోవడం ఈ ప్రాంతానికే చెల్లిందని, దానివల్ల ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయని ప్రయాణికులు వాహనదారులు, విజయలక్ష్మి నగర్ వాసులు, గొట్టిపల్లి, రెడ్డికి పేట, బసివలస, బాలసీమ, ఉర్లాం, సుందరాపురం మొదలగు ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారులు, పంచాయతీ అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు..

# విద్యతోనే సంపూర్ణ దేశాభివృద్ధి

**మెలియాపుట్టి. ఆగస్టు 8. మేజర్ న్యూస్**

సంపూర్ణ అక్షరాస్యతతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని నలంద పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ జేఎస్ ప్రతాప్ అన్నారు. సోమవారం మెలియాపుట్టి గ్రంథాలయములో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బడి ఈడు పిల్లలను బడిలోనే ఉంచాలని అన్నారు. నిరక్షరాస్యత వలన సమాజానికి ఎంతో చెడు ఏర్పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారి అనురాధ, ధర్మారావు, హరి, శ్రావణి, శ్వేత,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత పోరు బాట పోస్టర్లు మండల పార్టీ అధ్యక్షుడు ప్రదీప్ ఆవిష్కరణ



**పాతపట్నం మేజర్ న్యూస్: సెప్టెంబర్ 8:**

రాష్ట్ర వ్యాప్తంగా వైయస్సార్ పార్టీ చేపడుతున్న అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం పాతపట్నంలో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదేశాల మేరకు వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవి రిగాన ప్రదీప్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు పాతపట్నం మెయిన్ రోడ్డుపై రైతులు మరియు వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలతో పోస్టర్ల ఆవిష్కరింపజేశారు ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ అన్నదాతకు ఎరువుల అందించడంలో ఈ ప్రభుత్వం విఫలమైందని బ్లాక్ మార్కెటుకు ఎరువులు తరలించి రైతులకు ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తుందని విమర్శించారు ఎరువులని పక్కదోవ పట్టించి బ్లాక్ మార్కెట్ కి తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు రైతులకు పంట గిట్టుబాటు ధర కల్పించి ఉచిత పంట బీమా పథకాన్ని పునరుద్దించాలని అన్నారు అదేవిధంగా రేపు మంగళవారం టెక్కలి ఆర్డిఓ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో జరగబోవు అన్నదాత పోరుబాట కార్యక్రమం పై ఆర్డీవోకి వినతిపత్రం అందజేయడం జరుగుతుందని రైతులు వైసీపీ కార్యకర్తలు తరలివచ్చి రైతన్నకు బాసటగా నిలవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్ టి ఐ నియోజకవర్గ అధ్యక్షులు ఏనుగుతల సూర్యం నియోజవర్గ కల్చరల్ అధ్యక్షులు పడ్డ నేతాజీ సర్పంచులు తూలుగు ప్రవీణ్ కుమార్ డక ర చిన్నారావు పాతపట్నం మండలం వైసిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు గోకవలస రాము పనుకు మోహన్ రావుతో పాటు వైసిపి నాయకులు బెజ్జి పల్లి శ్రీధర్ ఎర్లెంకి కాంతారావు పెద్దింటి సుందర్రావు పెద్దింటి నాగేశ్వరరావు పైల భోగిరాజు మజ్జి వరదరాజు టంకాల సుధాకర్ మజ్జి ఆఫీసు డ క ర ప్రకాష్ రావు లు గలాపు లక్ష్మణరావు ఎజ్జల పురుషోత్తం యజ్జల విశ్వనాథం పిన్నింటి పాల్గొనరావు కంటుబోతు గోపి దాసరి సోమేశ్వరరావు బచ్చల భాస్కరరావు శిష్టు షణ్ముఖరావు మాస్టర్ శివాల మాధవరావు శ్రీనివాసరావు గేదెల బాబ్జి కుప్పిలి జానకమ్మ రైతులు నడిమింటి సుగ్రీవులు పూర్జన రామారావు తోపాటు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 8 కిలోలు గంజాయి తో ముగ్గురు నిందితులు అరెస్ట్

### కాశీబుగ్గ డిఎస్పీ వి.వెంకట అప్పారావు

**పలాస, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్:** అక్రమంగా తరలిస్తున్న 8 కిలోలు గంజాయి స్వాధీనం చేసుకుని ఈ నేరానికి పాల్పడిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసామని కాశీబుగ్గ డిఎస్పీ వి.వెంకట అప్పారావు తెలిపారు.కాశీబుగ్గ పోలీసు స్టేషన్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు.ఒక కేసులో నెల్లూరుకు చెందిన నయ్యద్ సుల్తాన్, బడ్డిపూడి అరుణ్ కుమార్ పర్లాఖిమిడిలో షేక్ గఫూర్ వద్ద నుంచి ఆరు కిలోల గంజాయిని కొనుగోలు చేసి నెల్లూరులో విక్రయించేందుకు పలాస రైల్వే స్టేషన్ వద్ద సిద్దంగా ఉండగా వారిని అరెస్టు చేయడం జరిగిందని, మరో కేసులో ఒరిస్సా గజపతి జిల్లా శాంతినగర్ కు చెందిన విసిత్రాదేవి రెండు కిలోల గంజాయిను నెల్లూరు తరలించేందుకు ప్రయత్నిస్తుండగా పలాస రైల్వే స్టేషన్ వద్ద అరెస్టు చేశామని, ఈ రెండు కేసులలో ఎనిమిది కిలోల గంజాయిని స్వాదీనం చేసుకొని, ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రెండు సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ, ఎస్.ఐ ఎన్.నర్సింహమూర్తి పాల్గొన్నారు.



## మహిళలకు రక్షణ - శక్తి మొబైల్ యాప్

### కాశీబుగ్గ సిఐ సూర్యనారాయణ

**పలాస, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్:**

మహిళలకు రక్షణగా శక్తి మొబైల్ యాప్ ఉపయోగపడుతుందని కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ అన్నారు.కాశీబుగ్గ లో గల సూర్యతేజ జూనియర్ కళాశాలలో ఆయన శక్తి యాప్ ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మీ మొబైల్స్ లో శక్తి యాప్ నునిక్షిప్తం చేసుకోవాలని, ఆపద, అత్యవసర సమయంలో ఈ యాప్ ద్వారా పోలీసులు సహాయం పొందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత,రక్షణ కోసం ఈ యాప్ ను అందుబాటులోనికి తీసుకువచ్చిందన్నారు. మహిళలు అత్యవసర సమయంలో పోలీసు స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా డయల్ 112, ఎస్డీ ఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేసుకోవచ్చన్నారు.శక్తి యాప్ మహిళలకు ఆయుధంగా పనిచేస్తుందని, ప్రతీ విద్యార్థి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్టాండెంట్ దానేటి పద్మజ కామేశ్వరరావు, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎరువులు కొరత లేకుండా పటిష్ట చర్యలు

### పలాస తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి



**పలాస, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్.**

ఖరీఫ్ సీజన్లో రైతులు అవసరాల మేరకు ఎరువులు ఎక్కడా కొరత లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని పలాస తహశీల్దార్ టి.కళ్యాణ చక్రవర్తి అన్నారు. పలాస మండలం మాకన్నవల్లి,బొడ్డపాడు, అల్లుకోల సచివాలయాల్లో సోమవారం రైతులకు అధికారులు ఆధ్వర్యంలో ఎరువులు పంపిణీ చేశారు. ఇటీవల కాలంలో రైతాంగానికి సకాలంలో ఎరువులు అందడం లేదనే ఫిర్యాదుపై జిల్లా ఉన్నతాధికారులు తో చర్చించి రైతాంగానికి అవసరాలకు సరిపడే ఎరువులను అందుబాటులో ఉంచడం జరిగిందని, ఎరువులు కోసం ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుతం ఉన్న ఎరువులు నిండుకున్నా గాని తక్షణమే ఎరువులు తెప్పించి రైతులకు ఎకరాకు 25 కిలోల బస్తాను అందించడం జరుగుతుందన్నారు.అన్ని రైతు సేవా కేంద్రాలలో ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.అలాగే కాశీబుగ్గ ప్రైవేటు ఎరువులు దుఖాణాలకు వచ్చిన ఎరువులను తాము పరిశీలించి క్రమబద్ధంగా రైతులు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఆయనతో పాటు ఇన్చార్జి ఎంపిడిఓ మెట్ట వైకుంఠరావు, ఎఓ పోలారావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ మంత్రి జిల్లాలో తీవ్ర స్థాయిలో ఎరువులు సంక్షోభం

### వైసీపీ నేత కోపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ చింతాడ



కొత్తూరు సెప్టెంబర్ 08(మేజర్ న్యూస్ )వ్యవసాయ శాఖ మంత్రి స్వంత జిల్లాలో ఎరువులు దొరకక రైతాంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని కోపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ , వైసీపీ నేత చింతాడ సూర్యనారాయణ తీవ్ర స్థాయిలో విమర్శించారు. జిల్లా లో ఎరువులు కొరత లేదని, ఎక్కడైనా సమస్య వస్తే తన దృష్టికి తీసుకొని వస్తే తక్షణమే పరిష్కరిస్తామని చేస్తున్న ప్రకటన కు పొంతన లేదన్నారు. శ్రీకాకుళం జిల్లాకు 30 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిందని కేంద్ర మంత్రి ప్రకటన విడుదల చేశారని ఇందులో ఏది వాస్తవమని చింతాడ ఆరోపించారు.ప్రభుత్వ ధరలు కంటె అదనంగా బస్తాకు ఐదు వందల రూపాయలు చెల్లిస్థామన్నా ఎరువులు దొరకడం లేదని అన్నారు. కొత్తూరు , సంత బొమ్మాలి మండలాల్లో ఎరువు షాపుల ఎదుట చేస్తున్న ఆందోళణ లే కూటమి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. రోడ్లు మీదకు రైతాంగం వచ్చిన పరిస్థితులు వచ్చినా ఎరువులు కూటమి ప్రభుత్వం సరఫరా చేయలేకపోయిందని ఆరోపించారు. ప్రభుత్వం తమ అసమర్థత కప్పి పుచ్చుకోడానికి గ్రామాల్లో వ్యవసాయ అధికారులు ఎరువులు వాడకం తగ్గించు కోవాలని అవగాహన సదస్సులు వీర్వహించడం హాస్యాస్పదం ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరచి రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేయాలని ప్రభుత్వానికి చింతాడ డిమాండ్ చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న 11 టన్నులు రేషన్ బియ్యం పట్టివేత




**పలాస, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్**

అక్రమంగా తరలిస్తున్న 11 టన్నులు రేషన్ బియ్యంను పలాస మండలం లక్ష్మీపురం టోల్గేట్ వద్ద ఆదివారం రాత్రి కాశీబుగ్గ పోలీసులు పట్టుకున్నారు.వివరాలు లోనికి వెళితే టెక్కలికి చెందిన శ్రీ సోమేశ్వర మోడరన్ రైస్ మిల్లు వే బిల్లులతో 11 టన్నులు బియ్యం బస్తాలు లారీలో టెక్కలి నుంచి బరంపురం వైపు వెళుతున్నాయి.దీనిపై పోలీసులకు రేషన్ బియ్యం అక్రమంగా తరలుతున్నాయని సమాచారం రావడంతో టోల్ గేట్ వద్ద తనిఖీలు నిర్వహించగా రవాణా అవుతున్న బియ్యం లారీని పట్టుకొని కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ కు తరలించారు.సోమవారం ఉదయం సివిల్ సప్లై అధికారులు ఈ బియ్యం బస్తాలను పరిశీలించగా పౌరసరఫరాల కు సంబందించిన బియ్యంగా నిర్ధారించారు.11 టన్నులు బియ్యం ఉన్నట్లు గుర్తించి దీనిపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని సివిల్ సప్లై అధికారి తిరుపతిరావు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ తెలిపారు.

## విద్యతోనే సంపూర్ణ దేశాభివృద్ధి



మెలియాపుట్టి. ఆగస్టు 8. మేజర్ న్యూస్..

సంపూర్ణ అక్షరాస్యతతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని నలంద పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ జేఎస్ ప్రతాప్ అన్నారు. సోమవారం మెలియాపుట్టి గ్రంథాలయములో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బడి ఈడు పిల్లలను బడిలోనే ఉంచాలని అన్నారు. నిరక్షరాస్యత వలన సమాజానికి ఎంతో చెడు ఏర్పడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారి అనురాధ, ధర్మారావు, హరి, శ్రావణి, శ్వేత,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## హైస్కూల్ కు వరద నీరు



**మెలియాపుట్టి. ఆగస్టు 8. మేజర్ న్యూస్.....**

మెలియాపుట్టి మండలంలోని జాడుపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ కు కొండ వరద నీరు చేరడంతో పాఠశాల గదులన్నీ జలమయం అయ్యాయి. మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురవడంతో కొండ ప్రాంతం నుండి భారీ వరద నీరు పాఠశాలలోకి చేరడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనకు గురయ్యారు. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పాఠశాలకు వరద నీరు రాకుండా తగు చర్యలు చేపట్టాలని ఎంపీటీసీ ప్రతినిధి. కదంబల పైడిరాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## పిల్లల పట్ల తల్లిదండ్రుల్లా ప్రవర్తించాలి

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్:**

విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు తల్లిదండ్రుల్లా ప్రవర్తించి, వారిని మంచి విద్యోన్నతులుగా తీర్చిదిద్దాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు సూచించారు. సోమవారం ఆయన మురపాకలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పేదలు, అట్టడుగు వర్గాలు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వెనుకబడిన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందించడం, అలాగే పిల్లలకు అవసరమైన చట్టాలపై అవగాహన కల్పించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలు గురించి వివరించారు. విద్యాలయ పరిసరాలను పరిశీలించిన ఆయన, విద్యార్థినులకు శుచి శుభ్రతతో కూడిన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జి.ఇందిరా ప్రసాద్, ఇంచార్జి ప్రిన్సిపల్ పి.చాముండేశ్వరి, ఏఎన్ఎమ్ బి.ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# "ఎరువులు"కోసం రోడ్డెక్కిన రైతన్న

### ఎరువులు దొరకక రోడ్డు పై బైఠా యించిన రైతాంగం.
### గ్రోమోర్ సెంటర్ కు చేరుకోని పరిస్థితి సమీక్షించిన అధికార్లు




కొత్తూరు సెప్టెంబర్ 08(మేజర్ న్యూస్ ) ఎరువులు కోసం రైతులు రోడ్డు పై బైఠాయించిసోమవారం ఆందోళన చేపట్టి తమ నిరసన తెలియ జేశారు.

శ్రీకాకుళం రోడ్డు లో గ్రోమోర్ సెంటర్ ఎదుట రైతులు బైఠాయించి తమకు అవసరం మైన ఎరువులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కొత్తూరు కు చెందిన ఒక వ్యాపారి కి ఆదివారం యూరియా లోడు వచ్చినా అధిక ధరలకు అమ్మడం జరిగిందని రైతులు ఆరోపించారు. శ్రీకాకుళం రోడ్డు లో గ్రోమోర్ సెంటర్ కు 800 వందలు బస్తాలు యూరియా వచ్చిందని సమాచారం తెలుసు కొన్న రైతులు గ్రోమోర్ విక్రయ కేంద్రానికి రైతులు పెద్ద ఎత్తున చేరుకొన్నారు. ఐతే ఒక్క కొత్తూరు మండలం రైతులు కాకుండా ప్రక్కన ఉన్న మన్యం జిల్లా భామిని, సీతంపేట, మండలాలు నుండి రైతులు చేరుకొన్నారు. ఎరువు కోసం ఆందోళన చేయడం తో శ్రీకాకుళం రోడ్డు లో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం చోటు చేసుకోవడం తో పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సి హెచ్ ప్రసాదరావు, సబ్ ఇన్స్పెక్టర్ అమీర్ అలీ పరిస్థితిని సమీక్షించారు. తహసీల్దార్ బాలకృష్ణ, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరక్టర్ రాజగోపాల్, ఎ ఓ స్వర్ణలత గ్రోమోర్ సెంటర్ కు వచ్చి, ఇతర మండలాల నుంచి వచ్చిన రైతులను పంపించి వేసి కొత్తూరు రైతులకు స్లిప్పులు అందజేశారు. ముందు రోజు బమ్మిడి, మదనాపురం, మహర్తాపురం, మాఖవరం గ్రామ రైతులు ఇచ్చిన తర్వాత మిగిలిన రైతులకు పంపిణీ స్లిప్పులు ఇచ్చారు.

# ఇవి చెరువులు కాదు వీధి రోడ్డే ..!

నరసన్నపేట సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్: నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని పలు వీధులలో నిలిచిన వర్షము నీటికి స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బొంతల వీధి వద్ద మోకాళ్ళ లోతు నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు తెలియజేశారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద వర్షపునీరు నిలిచిపోవడంతో గాంధీనగర్ ప్రాంతవాసులు, వివిధ పనులపై ఉప ఖజానా కార్యాలయానికి వచ్చే ఉద్యోగులు, పెన్షనర్స్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసము నడిచేందుకు మార్గం కూడా లేకపోవడంతో మురుగు నీటిలో దిగి ప్రయాణం చేయవలసి వస్తుందని వారన్నారు. ప్రధాన కార్యాలయాలు చెంత ఇలా మురుగునీరు నిలిచిపోయినా కనీసం పట్టించుకోవడంలేదని రోజుల తరబడి ఈ నీటిలోనే రాకపోకలు సాగిస్తున్నామని, గతంలో వర్షం తగ్గిన తర్వాత నిలిచిననీటిని తొలగించే ఏర్పాట్లు పంచాయితీ ఆధ్వర్యంలో చేసేవారిని ప్రస్తుతం పట్టించుకోవడం మానేశారని వీరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఇబ్బందుల మేరకు వీధులలో నీరు నిలిచిన చోట్ల గతంలో గ్రామపంచాయతీ సిబ్బంది తొలగించే వారిని ప్రస్తుతం అటువంటి



చర్యలు కానరావడం లేదని పట్టణవాసులు అంటున్నారు.

# జెమ్స్ ఆసుపత్రిలో నేత్రదానంపై అవగాహన ర్యాలీ




శ్రీకాకుళం, సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్: జాతీయ అంధత్వ, దృష్టిలోప నివారణ కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా అంధత్వ నివారణ సంస్థ, జెమ్స్ మెడికల్ కాలేజ్ సంయుక్త ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కార్యక్రమం, ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన మెడికల్ డైరెక్టర్ డా. ఎ. హేమంత్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వారి మరణానంతరం నేత్రదానం చేయడాన్ని ఒక సంప్రదాయంగా మలచాలని ఆకాంక్షించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ డా. ఎస్. పుష్పలత మాట్లాడుతూ, విద్యార్థులు నేత్రదానంపై అవగాహన కలిగి ఉండడమే కాకుండా, తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు నేత్రదానం ఆవశ్యకతను వివరించి, వారిని ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలని కోరారు. అనంతరం, ఆమె విద్యార్థులచే నేత్రదాన ప్రతిజ్ఞ చేయించారు. జెమ్స్ నేత్ర విభాగాధిపతి డా. సతివాడ లక్ష్మీ విద్యార్థులకు నేత్రదాన ప్రక్రియ గురించి, దాని ప్రాముఖ్యత గురించి వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా. ఎస్. శ్రీనాథ్ రెడ్డి, జనరల్ మేనేజర్ డా. డి. ప్రవీణ్, డీజీఎం ఎస్. విజయభాస్కర రావు, ఇతర సిబ్బందితో పాటు వైద్య, నర్సింగ్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఈఓఐ పేరుతో స్టీల్ ప్లాంట్ అమ్మకం ఆపాలి




**గాజువాక,సెప్టెంబర్ 07మేజర్ న్యూస్ :**ఈఓఐ పేరుతో స్టీల్ ప్లాంట్ అమ్మకం ఆపాలని స్టీల్ సిఐటియు గౌరవ అధ్యక్షులు జె అయోధ్యరామ్ డిమాండ్ చేశారు. సోమవారం స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ కొవ్వొత్తుల జంక్షన్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 11 వ తారీఖున జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా జె అయోధ్య రామ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, స్థానిక స్టీల్ యాజమాన్యం అనైతికంగా స్టీల్ కార్మికులకు చెల్లించాల్సిన జీతాలను చెల్లించకుండా అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. నెల ప్రారంభమై ఎనిమిది రోజులు గడుస్తున్నా జీతాలు చెల్లించకుండా ఒక పక్క మంత్రి గారు అసత్యాలను వల్లే వేస్తున్నారని ఆయన వివరించారు. జీతాలు లేక కార్మిక వర్గం అనేక ఆర్థిక ఇబ్బందులు గురి అవుతున్న అవి ఏవి పట్టనట్లుగా స్థానిక స్టీల్ యాజమాన్యం మీన మేషాలు లెక్కించడం కార్మికులకు మరింత ఆగ్రహానికి గురి చేస్తుందని ఆయన అన్నారు. కనుక ఇప్పటికైనా యాజమాన్యం బకాయిపడిన వేతనాన్ని, వేతనాలను సకాలంలో చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి మాట్లాడుతూ ఒకపక్క స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు మంత్రి మీడియా ముందు ప్రైవేటీకరణ లేదని చెబుతూ పార్లమెంట్లో అదే మంత్రి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోలేదని చెప్పడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఒకపక్క స్టీల్ ప్లాంట్లో ఈఓఐ పేరుతో టెండర్లకు యాజమాన్యం ఆహ్వానించిందని ఆయన అన్నారు. కనుక ఈ ఈ ఓ ఐ ని తక్షణం రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్టీల్ సిపిఎం కార్యదర్శి పి శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో ఈఓఐ కి వ్యతిరేకంగా పాదయాత్రలు, బహిరంగ సభలు నిర్వహించి ప్రజలను చైతన్యపరిచామని ఆయన అన్నారు. అందులో భాగంగానే ఈనెల 11 వ తారీఖున సాయంత్రం పాద గాజువాక జంక్షన్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దీనిలో ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎంఏ బేబీ పాల్గొని తమ నిరసన తెలియజేస్తారని ఆయన అన్నారు. కనుక ఈ బహిరంగ సభలో పెద్ద ఎత్తున స్టీల్ కార్మిక వర్గంతో పాటు తమ కుటుంబ సభ్యులతో కూడా పాల్గొనవలసిందిగా ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు అధ్యక్షులు వై టి దాస్, స్టీల్ సిఐటియు నాయకులు పుల్లారావు, శ్రీనివాసరెడ్డి, రామ్ శేఖర్, శ్రీనివాస్, సూర్యనారాయణ, బి ఎన్ మధుసూదన్ తదితరులతో పాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## 9వ వార్డులో మంచినీటి బోరు ప్రారంభం - ఇంచార్జ్ బుడుమూరి గోవింద్



**ఆరిలోవ, సెప్టెంబర్ 07మేజర్ న్యూస్ :** కొండవాలు ప్రాంతం లో నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు సోమవారం 9 వ వార్డు హనుమంతువాక కొండవాలు ప్రాంతం లో వాటర్ పైలెట్ స్కీం పెట్టేందుకు 9 వ వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్ మంచినీటి బోరును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా బుడుమూరి మాట్లాడుతూ భవిష్యత్ లో కొండవాలు ప్రాంత ప్రజలకు మంచినీటి కొరత ఉంటుందని ముందుగానే గ్రహించిన ఎమ్మెల్యే కు వార్డు తరుపున కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జి హనుమాన్ గ్రామ సేవ సంఘం అధ్యక్షులు బాదరు బాలరాజు, 9 వ వార్డు మహిళా అధ్యక్షురాలు బుడుమూరి భూలక్ష్మి, సీనియర్ నాయకులు ఒమ్మి రాజు, తదితరులు పాల్గొన్నారు.




## ఐటియు అఖిల భారత మహాసభలను విజయవంతం చేయండి

తగరపువలస సెప్టెంబర్ 8 మేజర్ న్యూస్ :తగరపువలస నవ్యాంధ్ర లో తొలి సారిగా విశాఖ నగరంలో 2025 డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4 వ తేదీ వరకు జరుగనున్న సి ఐ టి యు అఖిలభారత మహా సభలను జయప్రదం చేయాలని సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు ఎం జగ్గునాయుడు కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు.సి ఐ టి యు భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో చిట్టి వలస జ్యూట్ మిల్ కళ్యాణ మండపంలో సోమ వారం వివిధారంగాల కార్మికులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాసభల కు దేశం నలుమూలల నుంచి కార్మిక నేతలు హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సదస్సులు, సెమినార్లు, చర్చా గోష్ఠి లాంటి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 4 న నగరంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందని, వీటన్నింటినీ జయప్రదం చేయాలని కోరారు.94 శాతం గా ఉన్న అసంఘటిత కార్మికులకు ఈ ఎస్ ఐ, పి ఎఫ్ లాంటి సదుపాయాల కోసం, వారి హక్కుల కోసం సమగ్ర చట్ట సాధన కై మహాసభల్లో ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ పేరిట కార్మికులను యజమానులకు బానిసలుగా చేయడానికి చూస్తోందని అన్నారు. వీటి అమలుకు గత వైసిపి ప్రభుత్వం ముందుకు రాగా కార్మిక వర్గం జరిపిన పోరాటాలకు వెనక్కి తగ్గిందని అన్నారు.కూటమి ప్రభుత్వం వీటి అమలుకు ముందుకొచ్చిందనిఇందులో భాగంగా నే 8 గంటల పని దినాన్ని 10 గంటల కు పెంచుతూ క్యాబినెట్ నిర్ణయం చేసిందన్నారు. ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వం కార్మిక వర్గం పై దాడి ఎక్కు పెట్టిందన్నారు.స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారికి ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాలు అమలయ్యేలా పోరాటాలు చేయాల్సిఉందన్నారు.ఈ మహాసభల్లో ఇందుకోసం ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఎలక్ట్రీషియన్లుగా, ప్లంబర్లుగా,భవన నిర్మాణ కార్మికులుగా పని చేస్తున్న వారికి ప్రత్యేక హక్కులు, చట్టాలు అవసరమని అన్నారు.ఇందుకోసం పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు.

## పీకేఎల్ ఆఫ్ ది మ్యాట్ గీతం యూనివర్సిటీలో కబడ్డీ సందడి





**విశాఖపట్నం, సెప్టెంబర్ 08, మేజర్ న్యూస్:** ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్ సందర్భంగా గీతం యూనివర్సిటీలో కబడ్డీ సందడి నెలకొంది. పీకేఎల్ నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, అభిమానులు తెలుగు టైటాన్స్ ఆటగాళ్లను కలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి పీకేఎల్ టెక్నికల్ డైరెక్టర్ ఇ.ప్రసాద్ రావు, గీతం అసిస్టెంట్ డీన్ అరుణ్ కార్తీక్ కూడా హాజరయ్యారు.ప్రసాద్ రావు, అరుణ్ కార్తీక్ కబడ్డీ ఆట అభివృద్ధి, యూనివర్సిటీ స్థాయిలో క్రీడల ప్రాముఖ్యత, యువ క్రీడాకారులను ప్రోత్సహించడంలో పీకేఎల్ పాత్ర గురించి ఆసక్తికరంగా మాట్లాడారు.లిపీకేఎల్ టెక్నికల్ డైరెక్టర్ ఇ. ప్రసాద్ రావులి మాట్లాడుతూ, “కబడ్డీ కేవలం ఆట మాత్రమే కాదు, ఇది మన సంస్కృతి, మన అస్తిత్వం. ఒకప్పుడు చిన్న పల్లెటూరి ఆటగా మొదలైన కబడ్డీ, ఇప్పుడు పీకేఎల్ కారణంగా ప్రపంచ వేదికపై ఒక గొప్ప క్రీడగా మారింది. బీచ్‌ల నుంచి ఇండోర్ అరేనాలకు, ఆసియా గేమ్స్ నుంచి ప్రపంచ వేదికకు ఈ ఆట పూర్తిస్థాయిలో రూపాంతరం చెందింది. భారతదేశం కబడ్డీలో తొలి ఒలింపిక్ స్వర్ణ పతకం సాధించే రోజు ఎంతో దూరంలో లేదు.” అని అన్నారు. చివర్లో ఆయన, “మీరు కోటీశ్వరులు కావాలంటే, ప్రో కబడ్డీ లీగ్‌లో చేరండి!” అని సరదాగా వ్యాఖ్యానించారు.అనంతరం విద్యార్థులు, యూనివర్సిటీ కబడ్డీ క్లబ్ సభ్యులు ఆటగాళ్లతో నేరుగా ముఖాముఖి నిర్వహించారు. వృత్తిపరమైన క్రీడాకారుల జీవితం గురించి విద్యార్థులు ఎన్నో ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.తెలుగు టైటాన్స్ కెప్టెన్ విజయ్ మాలిక్‌లి మాట్లాడుతూ, “నేను ఒక చిన్న గ్రామం నుంచి వచ్చాను, కానీ కబడ్డీ నా జీవితాన్ని మార్చేసింది. ఈ ఆట వల్ల భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా మమ్మల్ని కబడ్డీ ఆటగాళ్లుగా గుర్తించడం ఒక కల నిజమైనట్లు అనిపిస్తుంది. ఇంతకంటే ముఖ్యంగా, కబడ్డీ మా కుటుంబాలకు అండగా నిలబడే శక్తిని ఇచ్చింది. ఇదే అతిపెద్ద విజయం అని నేను నమ్ముతాను. మీరు అంకితభావంతో కృషి చేస్తే, చిన్న స్థాయి నుంచి కూడా ప్రపంచ వేదికపైకి చేరుకోగలరని నా ప్రయాణం నిరూపిస్తుంది” అని అన్నారు.ఆటగాళ్లతో సరదా ఆటలు, క్విజ్ సెషన్స్ నిర్వహించడంతో ఈ కార్యక్రమం మరింత ఉత్సాహంగా సాగింది. అభిమానులకు కబడ్డీ క్రీడను మరింత దగ్గర చేయాలనే, అలాగే కొత్త తరానికి కబడ్డీ పట్ల ఆసక్తి పెంచాలనే పీకేఎల్ నిబద్ధతను ఈ కార్యక్రమం మరోసారి చాటింది.

## భీమిలీలో రైతన్నకు బాసటగా - అన్నదాత పోరు”




### భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ శ్రేణులు కు నిరసన పిలుపు

భీమిలి, సెప్టెంబర్ 08 మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం 2:00 గం లకు “రైతన్నకు బాసటగా ‌ణ అన్నదాత పోరు” కు సిద్ధమవలని భీమిలీ సమన్వయ కర్త మజ్జి శ్రీనువాసురావు కోరారు.

రైతు లకు సకాలంలో ఎరువులు, యూరియా, డి.ఏ.పి సరఫరా చేయాలని అనే నిరసన కార్యక్రమం నిర్వహించి చెప్పారు. అనంతరం భీమిలి ఆర్డీవో కి వినతి పత్రం సమర్పించడం జరుగుతుందని చెప్పారు.భీమిలీ నియోజకవర్గవార్డు కార్పొరేటర్‌లు, ఎంపీపి లు, జెడ్పిటిసి లు,వైస్ యంపిపి లు, పార్టీ అద్యక్షులు, ప్రెసిడెంట్‌లు, సర్పంచ్ లు, యంపిటిసి లు,ఆయా ఆయా అనుబంద కమిటీ పదవుల్లో ఉన్న వారు కార్యకర్తలు, అబిమానులు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని ఇల్లాపు వెంకట్ జగన్ విశాఖ జిల్లా యువజన విభాగం ప్రదాన కార్యదర్శి విజ్ఞప్తి చేశారు.

# ‘ఘర్ ఘర్ సోలార్’ కార్యక్రమం ప్రారంభించిన టాటా పవర్ రెన్యువబుల్స్

## ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా రూఫ్‌టాప్ సోలార్‌కి ప్రోత్సాహం




**విశాఖపట్నం, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** భారతదేశపు పునరుత్పాదక విద్యుత్ రంగంలో అగ్రగామి, టాటా పవర్ యొక్క అనుబంధ సంస్థ అయిన టాటా పవర్ రెన్యువబుల్స్, విశాఖపట్నంలో తమ ఫ్లాగ్‌షిప్ ‘ఘర్ ఘర్ సోలార్’ కార్యక్రమాన్ని ఆవిష్కరించింది. విశ్వసనీయమైన సర్వీసు మరియు కస్టమర్ కేర్ దన్నుతో, అత్యంత నాణ్యమైన, చౌకైన, సోలార్ సొల్యూషన్స్‌ను అందించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌వ్యాప్తంగా రూఫ్‌టాప్ సోలార్ వినియోగానికి ఊతమివ్వడం ఈ ప్రోగ్రాం యొక్క లక్ష్యం అని టాటా పవర్ ఎండీ డాక్టర్ ప్రవీర్ సిన్హా, టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ డైరెక్టర్ సంజయ్ బంగా వెల్లడించారు. ప్రత్యేకంగా రాష్ట్రం కోసం పండుగ సీజన్ స్కీమ్‌ను టాటా పవర్ సోలారూఫ్ ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో పలు ఆకర్షణీయమైన ఫీచర్లు ఉన్నాయని, ముందుగా కేవలం రూ. 999 చెల్లించి సోలార్ సిస్టంను ఇంటికి తీసుకెళ్లవచ్చు అన్నారు. సిస్టమ్ వ్యయానికి సంబంధించి 100 శాతం రుణాన్ని పొందవచ్చు అని, రూ. 2,203 నుంచి ప్రారంభమయ్యే అఫోర్డబుల్ ఈఎంఐల వెసులుబాటును పొందవచ్చు అని చెప్పారు. ఈ స్కీము కింద సరళతరంగా 60 నెలల వరకు కాలవ్యవధి, వేగవంతమైన ప్రాసెసింగ్ కోసం తక్షణ డిజిటల్ రుణ అప్రూవల్స్, అలాగే బోనస్‌గా రెసిడెన్షియల్ కస్టమర్లందరికీ టాటా ఏఐజీ నుంచి 1 ఏడాది పాటు సోలార్ ఇన్సూరెన్స్ పాలసీ కాంప్లిమెంటరీగా లభిస్తుందన్నారు. దశాబ్దకాలం పైగా భారత్‌లో దిగ్గజ రూఫ్‌టాప్ సోలార్ ప్రొవైడర్‌గా సేవలందిస్తున్న, టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ లిమిటెడ్ (టీపీఆర్ఈఎల్) విభాగమైన టాటా పవర్ సోలారూఫ్ ఈ సమగ్రమైన ప్రయోజనాలను తమ కస్టమర్లకు అందిస్తోందని తెలిపారు. రెసిడెన్షియల్ కస్టమర్లు మరింత సరళంగా రుణాలు పొందేందుకు వీలు కల్పించేలా, కస్టమర్ల సౌకర్యార్థం టీపీఆర్ఈఎల్ 15 దిగ్గజ ఆర్థిక సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుందన్నారు. ఎస్‌బీఐ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఇండియన్ బ్యాంక్ వీటిలో ఉన్నాయి. టాటా పవర్ సోలారూఫ్ అందించే కీలక ప్రయోజనాల్లో, సోలార్ మాడ్యూల్స్‌పై 25 ఏళ్ల వారంటీ, పరిశ్రమలోనే అత్యుత్తమమైన నాణ్యత భరోసా, దేశవ్యాప్తంగా 450 పైగా జిల్లాల్లో విస్తృతమైన ఎక్స్‌క్లూజివ్ సేల్స్, సర్వీస్ కవరేజీ, ప్రత్యేకంగా ఆఫ్టర్-సేల్స్ సపోర్ట్, సరళతరమైన ఫైనాన్సింగ్ సొల్యూషన్స్, రూఫ్‌టాప్ సోలార్ ఇన్‌స్టాలేషన్ల కోసం సమగ్ర బీమా కవరేజీ మొదలైనవి ఉన్నాయని చెప్పారు.

## వ్యాస రచన పోటీల్లో విజేతలకు ప్రశంస పత్రాలు

# అందజేసిన చేసిన కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 40వ నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా నేత్రదాన అవశ్యకత మరియు నేత్రదాన ప్రాముఖ్యత గురించి జిల్లాలోని ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో పాల్గొని విజేతలైన విద్యార్థులకు సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మరియు సంయుక్త కలెక్టర్ జాహ్నవి చేతులు మీదుగా ప్రశంస పత్రాలు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అనకాపల్లి జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ టి డేవిడ్ కుమార్, బోడ మోహన్ రావు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## జీవీఎంసీ 81వ డివిజన్‌లో

# ఎమ్మెల్యే కొణతాల పర్యటన



**అనకాపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్:** పట్టణం లో గల జీవీఎంసీ 81వ డివిజన్లో అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పర్యటన చేశారు. జీవీఎంసీ కమిషనర్ చక్రవర్తితో మరియు వారి సిబ్బంది తో కలిసి ఇండోర్ స్టేడియం మరియు నూకాంబిక అమ్మవారి ఆలయ సమీపంలో ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న మరిడిమాంబ అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాలలో రోడ్లు డ్రైనేజీలు నిర్మాణాలు, ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం పరమేశ్వరి పార్క్ అభివృద్ధి చేయుటకు , పరమేశ్వరి పార్క్ అనుకొని ఉన్న వాటర్షెడ్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇండోర్ స్టేడియంలో అసంపూర్తిగా మిగిలి ఉన్న పనులను పూర్తి చేయమని అధికారులను ఆదేశించారు. మరిడిమాంబ అమ్మవారి ఆలయ పరిసరాలలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో రైతులతో మాట్లాడి రోడ్లు డ్రైనేజీ నిర్మాణానికి సహకరించవలసిందిగా కోరారు. అనంతరం గవరపాలెం పరమేశ్వరి పార్కులో మౌలిక వసతులకు త్రాగనీరుకు, ఆర్వో ప్లాంట్, టాయిలెట్ శుభ్రపరచాలని, పార్కు చివర్లో లైట్లు సరిగ్గా పనిచేయట్లేదని వెంటనే వాటిని మరమ్మత్తు చేసి పార్కును అభివృద్ధి చేయాలని అధికారులను సూచించారు. పార్కు ను ఆనుకొని ఉన్న వాటర్ ట్యాంక్ సమీపంలో ఉన్న స్థలంలో జీవీఎంసీ వారి ఆధ్వర్యంలో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేయాలని సూచించారు. స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వారంలో ఆర్వో ఆఫీసులో జరిగిన జీవీఎంసీ అధికారులతో రివ్యూ కార్యక్రమం సందర్భంగా పట్టణ పరిధిలో గల అభివృద్ధి పనుల గురించి చర్చించడం జరిగిందని అన్నారు. గతంలో ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని ఆయన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ చక్రవర్తి, ఏసిపి, టిపిఓ , సిబ్బంది స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ట్రాక్టర్ డ్రైవర్ మృతి

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కొయ్యూరు ఎస్ఐ



**కొయ్యూరు, సెప్టెంబరు 9, మేజర్‌న్యూస్:** ట్రాక్టర్ నడుపుతున్న సమయంలో ఫిట్స్ వచ్చి వ్యాధి కారణంగా ప్రమాదవశాత్తు డ్రైవర్ చంద్రు సింహాచలం మృతి చెందినట్లు కొయ్యురు ఎస్ఐ కిషోర్ వర్మ తెలిపారు. నిమ్మలపాలెం గ్రామానికి చెందిన డ్రైవర్ సింహాచలం అతని చిన్నాన చంద్రు కృష్ణ ట్రాక్టర్ డ్రైవర్గా కొంతకాలంగా పనిచేస్తున్నాడు. డాక్టర్ యజమాని చంద్రు కృష్ణ పొలములో సోమవారం ట్రాక్టర్ తో దుక్కు దున్నిన అనంతరం రాజేంద్రపాలెం ట్రాక్టర్ యజమాని ఇంటికి వస్తున్న సమయంలో మార్గమధ్యలో మొట్టడం గోవింద్ ఇంటి వద్ద కు వచ్చేసరికి డ్రైవర్ సింహాచలానికి డ్రైవింగ్ చేస్తుండగా ఫిట్స్ వచ్చింది. దీంతో ట్రాక్టర్ చక్రం కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మంప, ఎస్ఐ శంకర్రావు, కొయ్యూరు ఎస్ఐ కిషోర్ వర్మ సంఘటనా స్థలాన్ని సందర్శించారు. దర్యాప్తు అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టంకి తరలించి, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ తెలియజేశారు.

# అనుమతి లేకుండా విక్రయిస్తున్న 100 బస్తాలు ఎరువులు స్వాధీనం



**రావికమతం, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** ఎటువంటి అనుమతులు లేకుండా రసాయన ఎరువులు విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదుచేసి 100 బస్తాల ఎరువుల స్వాధీనం చేసుకున్నామని విజిలెన్స్ ఎస్సై రవికుమార్ సోమవారం తెలిపారు. మండలంలో తట్టబంద గ్రామం సాయి నగర్ లో కే అప్పారావు అను వ్యక్తి ఇటువంటి అనుమతులు లేకుండా రసాయనక ఎరువులు అమ్ముతున్నారని సమాచారం మేరకు విజిలెన్స్ ఎస్ఐ రవికుమార్, రావికమతం ఎస్ఐ రఘువర్మ, మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు లు ఆకస్మికంగా అప్పారావు గోడౌను చుట్టూముట్టేరు .ఈ సమయంలో ఎస్ ఎస్ పి గ్రాన్యూల్ 42 బస్తాలు, ఎస్ఎస్పి పౌడర్ 9 బస్తాలు, యూరియా 18 బస్తాలు, రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన17-17-17 ఎరువు 25 బస్తాలు, నిమ్ కేక్ రెండు బస్తాలు, ఎం ఓ పి నాలుగు బస్తాలు ఉన్నాయని తెలిపారు వీటి అమ్మకాలకు సంబంధించి ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేనందున ఈ ఎరువులు మొత్తాన్ని స్వాధీనం చేసుకొని తదుపరి చర్యలకు రావికమతం తాసిల్దార్, ఎస్ఐలకు అప్పగించమని ఎస్సై రవికుమార్ తెలిపారు.

# ఆవిట్‌లో అడిపోలి 4.0 ఒణం పండుగ

**విశాఖపట్నం, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** చాన్సలర్ డాక్టర్ ఏఎస్ గణేశన్ దార్శనికతతో వినాయక మిషన్స్ రీసర్చ్ ఫౌండేషన్ చెన్నై క్యాంపస్ ప్రతీ ప్రధాన పండుగను అన్ని క్యాంపస్లలో వేడుకగా జరుపుకుంటూ, సమగ్రత, సాంస్కృతిక వైభవాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఆరుపడై వీడు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, వీఎంఆర్ఎఫ్ లో ఒక భాగంగా ‘అడిపోలి 4.0’ ఒణం పండుగను జరుపుకుంది. ఆవిట్ ఫైన్ ఆర్ట్స్ క్లబ్ ఈ కార్యక్రమాన్ని నిర్వాహించారు. కేరళా నుంచి వచ్చిన విద్యార్థులు కూడా తమ ఇష్టమైన పండుగ ఆత్మీయతను ఇక్కడ అనుభూతి చెందేలా చూసుకున్నారు. వేడుక పూకొలం రూపొందించడం నుంచి ప్రారంభమైంది. పండుగ రోజున, వివిధ రాష్ట్రాల విద్యార్థులు సంప్రదాయ కేరళా వేషధారణలో వచ్చి పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచారు.

## నేడు ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు



**మునగపాక, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు 9వ తేదీ మంగళవారం అనకాపల్లి జిల్లా పార్టీ కార్యాలయం నుండి ఆర్ డి ఓ కార్యాలయం వరకు చేపట్టనున్న శాంతియుత రైతు ర్యాలీ కార్యక్రమం కోసం అరకు పార్లమెంటు పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ క్యాంప కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు , నియోజకవర్గం మేధావులు ఫోరం ప్రెసిడెంట్ పిట్ట చిన్న మంగారెడ్డి ,మండల రైతు సంఘం అధ్యక్షులు మళ్ళ బాపు నాయుడు, సర్పంచులు బొడ్డేడ శ్రీనివాసరావు , కర్రి పెద్దబ్బాయి, ఎంపీటీసీలు కాండ్రేగుల కిరణ్ కుమార్ మద్దాల వీర నాయుడు, వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధ్యక్షులు కాండ్రేగుల జగన్ , ద్వారం జానకీరామ్, పెంటకోట సత్యనారాయణ , ఆడారి కాశిబాబు , శరగడం జగన్నాథరావు , బుద్ధ రమేష్ నాయుడు , ఆడారి గణేష్ కన్నుమనాయుడు , ఆడారి రమణ బాబు , పెంటకోట శ్రీను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూలపేటలో జెర్సీ డైరీ వారి సరుకులు




**మునగపాక, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** మండలం లో మూలపేట గ్రామంలో శ్రీ గంగాలమ్మ అమ్మ వారి పండగ సందర్భంగా జెర్సీ డైరీ పాల కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం, అనకాపల్లి ఆవకాలో సంఘం చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆడారి జగన్నాథరావు జెకె బ్రదర్స్ చేతుల మీదగా కేజీ శనగపప్పు, కేజీ పంచదార', కేజీఆయిల్ ప్యాకెట్ పాలు పోసే రైతులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవు పాలకు లీటర్ కి 50 రూపాయలు గేద పాలకి 100 రూపాయలు అలాగే ఆరు నెలలకు ఒకసారి లీటర్ 1రూపాయి చొప్పున రెండుసార్లు బోనస్ ఇస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కోయిలాడ శివాజీ. రైతులు. పెంటకోట పరిశినాయుడు, కాండ్రేగుల సూర్యనారాయణ డీలర్, కోయిలాడ చిన్న అప్పలనాయుడు నాయుడు, కాండ్రేగుల శ్రీను మరియు పాలు పోసే రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

**తాసిల్దార్ చిన్ని కృష్ణ**



**సబ్బవరం, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం, అమృతాపురం గ్రామం నందు గౌరవ తహాసిల్దార్ బి.చిన్ని కృష్ణ ఆదేశాల ప్రకారం, ఆర్ ఐ వీరయ్య, రెవెన్యూ సిబ్బంది అమృతపురం రెవెన్యూ సర్వేనెంబర్.379-విస్తీర్ణం. 35.64 సెంట్లు గయాళ్ళు ప్రభుత్వ భూమి నందు ఆక్రమణలను తొలగించి భూమి స్వాధీన పరుచుకొని ప్రభుత్వ హెచ్చరిక బోర్డు పాతడమైనది. సదరు ప్రభుత్వ భూమి ఆక్రమించినచో లేదా హెచ్చరిక బోర్డు తొలగించినచో వారిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

## అవీ మేకల మంద కాదండోయ్.. కుక్కల గుంపు



- నడిరోడ్డుపై మకాం వేసి మరి భయపిస్తున్నాయ్..!
- కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి

**దేవరాపల్లి, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** అన్ని ఒకే చోట కనిపిస్తున్న అవీ మేకల మంద కాదండోయ్.. కుక్కల గుంపు. నడిరోడ్డుపై దర్జాగా ముఖం వేసి కనిపిస్తున్న ఈ గ్రామ సింహాలు మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను హడాలెత్తిస్తున్నాయి. పలు ప్రాంతాలలో గుంపులు గుంపులుగా తిరుగుతున్న శునకాలు దాడి చేస్తాయాన్న భయం స్థానికులను వెంటాడుతుంది. ఇప్పటికే పలువురు పెద్దలు, చిన్నారులు కుక్కల దాడికి గురై గాయపడిన సందర్భాలు ఉన్నాయి. గుంపులుగా రోడ్లపై తిరుగుతూ రహదారి వెంట వెళ్తున్న వారిపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. వీటి సంచారం చూస్తుంటే జనసంచారం స్తంభించేలా కనిపిస్తుంది. ఇప్పటికైనా వీటికి సంబంధించిన అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మూలపేటలో జంగిల్ క్లియరెన్స్



**మునగపాక, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో మూలపేట గ్రామంలో 11వ తేదీ గురువారం శ్రీ గంగాలమ్మ తల్లి అమ్మవారి పండుగ సందర్భంగా అనకాపల్లి - మూలపేట వెళ్లే రోడ్డు నుంచి మూలపేటగా పాటిపల్లి బ్రిడ్జ్ వరకు రోడ్డుకి ఇరువైపుల ఉన్న తుప్పలను, జెసిబి సహాయంతో సర్పంచ్ బి శెట్టి గంగ అప్పలనాయుడు ఆధ్వర్యంలో సోమవారం జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు, అలాగే గ్రామంలో పలు వీధుల్లో,అమ్మవారికి గుడికి వెళ్లే ప్రాంతంలో ఉన్న గడ్డి తుప్పలకు గడ్డి మందు తో పిచికారి చేయించారు, అలాగే వీధిలైట్లు, త్రాగునీరు, పారిశుధ్యం పై మా పాలకవర్గం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని గంగ అప్పలనాయుడు తెలిపారు, సెక్రటరీ మొల్లేటి గంగాధర్, వార్డు మెంబర్లు కాండ్రేగుల వరలక్ష్మి శ్రీనివాసరావు, ఎల్లపు హైమావతి నాయుడు, మొల్లేటి గోవిందరావు,నాయకులు బీసెట్టి నాగేశ్వరరావు, ఎల్లపు రాజేష్, బొడ్డేడ ఆదికుమార్, బొడ్డేడ నాగరాజు,ఆడారి చిరంజీవి,కాండ్రేగుల ఈశ్వరరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేకుల షెడ్డు విధ్వంసం



**సబ్బవరం, సెప్టెంబర్ 8, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం అమృతపురం గ్రామంలో సర్వేనెంబర్ 305/10 నందు స్థలం విస్తీర్ణం 120 చ." గ". తేదీ 22-9-2003న తైనాన కాసు బాబు అను వ్యక్తి ఆ స్థలమును కొనుగోలు చేసి ఉన్నారు. కాసు బాబు మరణించిన తర్వాత ఆ స్థలంలో అతని భార్య తైనాన సత్యవతి రేకుల షెడ్డు వేసుకొని నివసిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు వచ్చి దౌర్జన్యంగా రేకుల షెడ్డు మొత్తం ధ్వంసం చేశారు. వారిపై దౌర్జన్యంగా కర్రలు కత్తులతో వారిని భయభ్రాంతులను చేశారు. వారి పేర్లు. గండి ముత్యాల నాయుడు %ం/శీ% రాము నాయుడు, అతని భార్య గండి రమణమ్మ, సూర్యనారాయణమ్మ ముత్యాల నాయుడు వీరందరి మీద తేదీ 7-9-2025 నాడు ఈ సబ్బవరం పోలీస్ స్టేషన్ లో తైనాన సత్యవతి కుమారుడు తైనాన చైతన్య కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. పోలీసు వారు వీరికి రసీదు నెంబర్ :4 ఇవ్వడం జరిగింది. సబ్బవరం సీఐ వారందరినీ పిలిపించి ఎంక్వయిరీ జరిపించి వారిపై చర్య తీసుకుంటామని ఫిర్యాదు దారుడికి చెప్పడం జరిగింది.

## నేషనల్ గేమ్స్‌కు పాటి పెల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని



**మునగపాక, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో పాటిపల్లి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని వి వినీల స్టేట్ సబ్ జూనియర్ ఎంట్ర డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింషన్ ఛాంపియన్షిప్ లో ఎంపికైంది, ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న వినీల డిస్టిక్ లెవెల్ లో ఆడి, స్టేట్ లెవెల్లో మెడల్ సాధించి, నేషనల్ గేమ్ కి సెలక్ట్ కి ఎంపిక కావడం పట్ల ఎస్ఎంసి చైర్మన్ బి శెట్టి జోగినాయుడు, ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, ఫిజికల్ ట్రైనర్ బి మహాలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు హర్షం వెలిబుచ్చారు, వినీల అచ్యుతాపురం మండలం నునపర్తి గ్రామానికి చెందిన వినీల, తండ్రి కూలి పనులు చేసుకుంటూ సరస్వతి పుత్రికైన వినీల నేషనల్ గేమ్స్ కి సెలెక్ట్ అవ్వడం పట్ల మునగపాక అచ్యుతాపురం మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# యూరియా పంపిణీపై సమగ్ర వివరాలు

- వెల్లడించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- వ్యవసాయం గురించి తెలియని వారు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరం స్పీకర్
- 18న జరిగే అసెంబ్లీ సమావేశాలకు జగన్మోహన్ రెడ్డి హాజరు కావాలి స్పీకర్ సలహా



**నర్సీపట్నం, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో చింతకాయల అయ్యన్నపాత్రుడు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండవ రిజర్వాయర్ చైర్మన్ కరక సత్యనారాయణ, గొలుగొండ మండలం పార్టీ సీనియర్ నాయకులు అడిగర్ల నాని బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ సకాలంలో వర్షం పడటంతో ఎప్పుడూ లేని విధంగా రైతులు వరి నాట్లు వేసుకున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని చివరి రైతు వరకు నీరు అందేలా కాలవలు శుభ్రపరిచే చర్యలు చేపట్టినట్లు చెప్పారు. కొంతమంది రైతులను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవసాయం గురించి తెలియని వారు కూడా వ్యవసాయం గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. నర్సీపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 10,274 హెక్టార్లలో పంటలు సాగుతున్నాయని, వాటికి 25,685 ఎకరాల మేరకు యూరియా అవసరమని వివరించారు. ఒక ఎకరానికి సగటు 75 కిలోల యూరియా అవసరం ఉంటుందని, నిర్ణీత స్థాయిలో మూడు విడతలుగా రైతులకు పంపిణీ చేస్తామని చెప్పారు. విత్తనం వేసిన 15 రోజులకు 25 కేజీలు, గడ్డి నివృత్తి చేసిన తర్వాత మరో 25 కేజీలు, పంట పండిన సమయంలో మూడో విడతగా 25 కేజీలు ఇవ్వబడతాయని తెలిపారు. మొత్తం 25,685 ఎకరాల కోసం 1,926 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతుందని చెప్పారు. ఇప్పటివరకు రైతు భరోసా కేంద్రాలు. పిఎసిఎస్, లకు 1,055 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశామని, అందులో 902 మెట్రిక్ టన్నులను రైతులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం స్టాక్‌గా 152 మెట్రిక్ టన్నులు ఉండగా, మరో 15 రోజుల్లో అదనంగా 270 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. యూరియా అందుబాటులో ఉన్న కేంద్రాల వివరాలను కూడా వెల్లడించారు. నాతవరం మండలంలో శృంగవరం, గునుపూడి, గొలుగొండపేట, మన్యపు ఊరట్ల, గుమ్మడిగొండ, సరుగుడు, నాతవరం వైడిపేట, చార్లోపాలెం, ఎమ్‌బి పట్నం, నర్సీపట్నం మండలంలో అమలాపురం, వేములపూడి-1, వేములపూడి-2, చెట్టుపల్లి, ధర్మసాగరం, గురందరపాలెం, యెరకన్నపాలెం, గొలుగొండ మండలంలో చోద్యం, కొత్త మల్లంపేట, పాత మల్లంపేట, కొత్త ఎల్లవరం, మాకవరపాలెం మండలంలో బూరుగుపాలెం, కొండల అగ్రహారం, గిడుతూరు, మాకవరపాలెం, తామరం, జి.కోడూరు గ్రామాలలో యూరియా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు, రాజ్మా విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

**పీ ఏ సీ ఎస్ చైర్మన్ అబ్బాయి నాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యశ్వంత్**



**చింతపల్లి, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ స్మార్ట్ కార్డులు, రాజ్మా విత్తనాలను అటు రేషన్ లబ్ది దారులు, ఇటు రైతులు సద్విని యోగం చేసుకోవాలని పీ ఏ సీ ఎస్ చైర్మన్ గెమ్మెల అబ్బాయి నాయుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రొబ్బా యశ్వంత్ అన్నారు. గొందిపాకల సర్పంచ్ సాగిన వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన రేషన్ స్మార్ట్ కార్డులు, రాజ్మా విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు కూటమి ప్రభుత్వం రూపొందిం చిన రేషన్ స్మార్ట్ కార్డులు మరియు రైతులకు రాజ్మా విత్తనాలు పంపిణీ కార్యక్రమం లో లబ్ది దారులకు వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రేషన్ లబ్ది దారులకు రేషన్ సరుకులు పారదర్శకంగా అందించాలనే సదుద్దేశంతో రూపొందించిన రేషన్ స్మార్ట్ కార్డులు, అదే క్రమంలో సకాలంలో రైతులకు రాజ్మా విత్తనాలు, ఎరువులు అందించాలనే లక్ష్యంతో పని చేస్తుందన్నారు. ప్రభుత్వం అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు రేషన్ స్మార్ట్ కార్డులు, రాజ్మా విత్తనాలు, ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు తాంబేలి మోహన్ రావు, వార్డ్ సభ్యులు, డీ ఆర్ డిపో సేల్స్ మాన్, సచివాలయ సిబ్బంది అధిక సంఖ్యలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలి

**వైద్యాధికారిణి సురేఖ**



**రావికమతం, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** మరుగుదొడ్లు శుభ్రంగా లేకపోవడం వ్యాధులకు కారణం కావచ్చని కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి సురేఖ అభిప్రాయపడ్డారు సోమవారం అమే కొత్తకోట బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పలువురకు జ్వరాలు ఉండడంతో వైద్య సహాయం అందచేసేరు.. అనంతరం కిచెన్, మరుగుదొడ్లు ను ఆమె పరిశీలించారు. మరుగుదొడ్లు తీవ్ర దుర్వాసన వెదజల్లడం అపరిశుభ్రంగా ఉండడం పట్ల ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు తక్షణం పరిశుభ్రం చేయించాలని వసతి గృహం అధికారులకను కోరారు.

## టవర్ వీధి లైట్లు ఏర్పాటుకు శంకుస్థాపన



**పెదబయలు, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో అంబేద్కర్ జంక్షన్ వద్ద టవర్ వీధిలైట్లు ఏర్పాటుకు వైఎస్ఆర్ సీపీ నాయకులు సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ. అరకు పార్లమెంటు సభ్యు రాలు డాక్టర్ గుమ్మతనుజ రాణి సహకారంతో నిధులతో 30 లక్షలు తో ఏజెన్సీ ప్రాంతం లో 27 సోలార్ వీధి దీపాలను మంజూరు చేశారని తెలిపారు. దానిలో భాగంగా లక్ష పదివేల రూపాయలు నిధులతో పెదబయలు మండల కేంద్రంలో వివిధ ప్రదేశాలలో మూడు వీధి టవర్ దీపాలు నిర్మించడానికి శంకుస్థాపన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కూడా బొంజుబాబు, వైసీపీ సీనియర్ నాయకులు గంపరాయి సూరయ్య గోమంగి మాజీ సర్పంచ్,పాంగి సింహాచలం , కొమ్ము అనంత పద్మనాభం వైసిపి విద్యార్థి విభాగం, రుడ లక్ష్మణరావు , కొమ్ము బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## తాజంగి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**తాజంగి సర్పంచ్ మహేశ్వరి**



**చింతపల్లి, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ స్మార్ట్ కార్డులను రేషన్ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తాజంగి సర్పంచ్ వంతల మహేశ్వరి అన్నారు. మండలంలోని తాజంగి గ్రామంలో రేషన్ లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ కార్డులను పంచాయతీ వార్డు సభ్యుడు కిలో సదాశివ తో కలిసి ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేశ్వరి మాట్లాడుతూ తాజంగి పంచాయతీ లోని సచివాలయం - 1 లో 842 స్మార్ట్ కార్డులు, సచివాలయం - 2లో 719 స్మార్ట్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేసింద న్నారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రేషన్ లబ్దిదారులు స్మార్ట్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో సచివాలయం సిబ్బంది ధనలక్ష్మి, వార్డు సభ్యులు తో పాటు కూటమి నాయకులు పురుషోత్తం. సోలభం నారాయణరావు, సిరిగం మల్లేష్ ,పలాస రామారావు సుందర రావు ,విశ్వనాథం అధిక సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## అక్షరాస్యతతోనే దేశ అభివృద్ధి

## : ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** సంపూర్ణ అక్షరాస్యతతోనే దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందన్నారు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్. సోమవారం సింగుపురం జడ్పీహెచ్ పాఠశాలలో 59వ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే, సర్పంచ్ గుండ ఆదిత్య నాయుడు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నిరక్షరాస్యత సమాజానికి పెద్ద మైనస్ అని, బడి ఈడు పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ బడుల్లోనే ఉంచాలని సూచించారు. చదువును మధ్యలో ఆపేసినవారికి మళ్లీ చదువును కొనసాగించేలా ప్రోత్సహించాలన్నారు. అక్షరాస్యత ఉన్నప్పుడే మన హక్కులు, విధులు అర్థమవుతాయని, అవగాహన పెరుగుతుందని చెప్పారు. వయోజనులకూ విద్య అవసరం ఉందని, వారిని అక్షరాస్యులను చేయడం ద్వారా ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందుతుందని తెలిపారు. ఉప సంచాలకులు (వయోజన విద్య) అల్లు సోమేశ్వరరావు 'ఉల్లాస్-అక్షర ఆంధ్ర' కార్యక్రమంపై వివరాలు అందించారు. మండల అభివృద్ధి అధికారి బి.శైలజ మండలంలో ఉల్లాస్ అమలు తీరును వివరించారు. గ్రామ ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు అక్షరాస్యత ప్రాధాన్యతను వివరించారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. చివరగా ఎమ్మెల్యే అక్షరాస్యత ప్రతిజ్ఞ చేయించి, విద్యార్థులు, గ్రామ ప్రజలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్, మ్యాథ్స్ ల్యాబ్‌లను కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి బి.బాలచందర్, సూపర్వైజర్ ఎల్.రమణమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## హ్యాండ్ బోర్ లేక పాఠశాల విద్యార్థులు ఇక్కట్లు




**అనంతగిరి, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** అనంతగిరి మండలం శివలింగపురం ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాలలో నీటి సదుపాయం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో కనీసం చేతులు కడుక్కోడానికి కూడా నీటి సౌకర్యం లేదని విద్యార్థులు గ్రామ సమీపంలో గల బోరు దగ్గరికి వెళ్తున్నారని గ్రామ ప్రజలు చెప్తున్నారు, కాలకృత్యాల కోసం దగ్గర్లో గల వాగుల వంకలు వైపు విద్యార్థులు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. ఈ వర్షాలు పడుతున్న కాలంలో విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం జరుగుతుందో అని వాగు దగ్గరకు వెళ్లవద్దని గ్రామ పెద్దలు పలుమార్లు హెచ్చరించడం జరిగింది. దయచేసి సంబంధిత అధికారులకు హ్యాండ్ బోరును ఏర్పాటు చేసి ఈ సమస్యను పరిష్కరించాలని పలువురు గ్రామ పెద్దలు కోరుచున్నారు.



యూరియాపై రైతులకు అవగాహన కల్పించిన ఏపీవో

కోటబొమ్మాళి-సెప్టెంబర్ 8, మేజర్ న్యూస్ : మండలం జీయన్నపేట గ్రామంలోని రైతులకు యూరియా వడకం పై ఉపాధిహామీ ఏపీవో జి. హరిప్రసాద్ సోమవారం అవగాహన కల్పించారు. అధిక యూరియా

# "అన్నదాత పోరు" పోస్టర్ ఆవిష్కరణ

**అచ్యుతాపురం, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** మండల పార్టీ ఆధ్వర్యంలో అచ్యుతాపురం వైఎస్సార్సీపీ మండల కార్యాలయంలో రైతన్నకు బాసటగా "అన్నదాత పోరు" పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రైతులకు యూరియా సహా అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉచిత పంటల బీమాను పునరుద్ధరించి అందరికీ వర్తింపజేయాలని, వర్షాల వల్ల దెబ్బతిన్న రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోనా సంధ్య బుజ్జి, లచ్చన్న నాయుడు, జడ్పిటిసి నర్మాలా కుమార్, ఎంపీటీసీ శనివాడ జువ్వాలనాయుడు, ఎలమంచిలి నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు బలిరెడ్డి శ్రీను, సర్పంచ్ గొర్లె అశ్విని నూకరాజు, సర్పంచ్ లాలం వాణి వాసు, సర్పంచ్ కూండ్రపు సత్యరావు, యువజన నియోజకవర్గ అధ్యక్షులు సియ్యద్రి బుజ్జి, మాడెం సూరి అప్పారావు, పంచదార పైడిరాజు, కోమోజీ ఈశ్వరరావు, పంచదార్ల రవి, పంచదార్ల చిన్న, ఎస్ ఈ జెడ్ నాయకులు మోటూరు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మండల తెలుగు యువత అధ్యక్షుడిగా మోహన్ రావు



మునగపాక సెప్టెంబర్ 9 మేజర్ న్యూస్ మండల కేంద్రమైన మునగపాక మండల తెలుగు యువత అధ్యక్షుడిగా పోలమరశెట్టి మోహన్ రావు ను నియమించినట్లు మండల దేశం పార్టీ అధ్యక్షుడు పెంటకోట విజయ్ తెలిపారు, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా, గ్రామంలో, మండలంలో టిడిపి సభ్యత్వాలు పార్టీలో చేర్పించడంలోనూ, కీలక పాత్ర పోషించిన పోలమరశెట్టి మోహన్రావును మండల తెలుగు యువత అధ్యక్షుడిగా నియమించినట్లు పెంటకోట విజయ్ తెలిపారు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు,రాష్ట్ర కార్యదర్శి కర్రిసాయి కృష్ణ, మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్ ఆశీస్సులతో అధ్యక్షుడిగా నన్ను నియమించినందుకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పోలమర శెట్టి మోహన్రావు తెలిపారు.

# కైకలూరు ఎస్సీ యువకులకు న్యాయం చేయాలి

### - అంబేద్కర్ ఆశయ సాధన సంఘం ఆధ్వర్యంలో నిరసన

**దేవరాపల్లి, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** కైకలూరు ఎస్సీ యువకులపై జనసేన రౌడీ మూకలు మారణాయుధాలతో దాడి చేయడాన్ని మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఆ సంఘ సభ్యులు దేవరాపల్లిలో సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మండల అధ్యక్షులు కాటపల్లి అప్పారావు మాట్లాడారు. దాడిలో గాయపడిన కైకలూరు నియోజకవర్గంలోని దాన గూడెం ఎస్సీ యువకులకు న్యాయం చేయాలని, దాడి చేసిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రోజురోజుకు ఎస్సీ ఎస్టీలపై దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా ఎస్సీ ఎస్టీలకు సరైన న్యాయం జరగలేదన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇలాకాలో దళితులను గ్రామ బహిష్కరణ చేయడం దారుణమన్నారు. వరుస సంఘటనలో జనసేన రౌడీ మూకలు దాడులకు తెగబడుతుంటే కనీసం ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్పందించకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ప్రభుత్వం పట్టిష్టంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ఎస్సీ ఎస్టీల పై దాడులు అరికట్టడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం కోరింది. ఈ కార్యక్రమంలో సంఘం సమన్వయకర్త సబ్బవరపు మాలిబాబు, సంఘం కోశాధికారి కంచిమాల అప్పారావు, కంకడాల సన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఏ కొత్తపల్లిలో పిడుగుపాటుకు గేదె మృతి



**దేవరాపల్లి, సెప్టెంబర్ 8 మేజర్‌న్యూస్:** మండలంలోని ఏ. కొత్తపల్లి గ్రామం పరిసర ప్రాంతంలో సోమవారం సాయంత్రం భారీ ఉరుములతో కూడిన వర్షం కురిసింది. అదే సమయంలో పిడుగు పాటుకు గురై ఏ. కొత్తపల్లి పంచాయతీ కొప్పాక చెరువు కల్లాలు మెంటే తాతబాబు కుమార్తె శతపతి ఈశ్వరమ్మ సూడిగేద మృతి చెందడంతో బాధిత రైతులు లబోదిబోమంటున్నారు సుమారు లక్ష రూపాయలు విలువ గల గేదె చనిపోవటం వలన జీవనాధారం కోల్పోయామని బాధ్యత రైతు మహిళ ఈశ్వరమ్మ బోరున విలపించింది. పేద వితంతుకు జరిగిన నష్టాన్ని గుర్తించి ప్రభుత్వం చేయూత అందించాలని ఏ. కొత్తపల్లి సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ కోరారు.

### సమాజంలో దీర్ఘకాలిక వ్యాధులు నియంత్రణ కోసం

## "కో .డిజైన్ వర్క్ షాపు"నిర్వహణ

### టెలి మెడిసన్‌పై అవగాహన కార్యక్రమం




**నర్సీపట్నం, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో సెంటర్ ఫర్ క్రానిక్ డిసీజ్ కంట్రోల్ వారు డాక్టర్ కె.వి జ్యోతి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ మరియు డాక్టర్ సుదాశారద సూపరింటెండెంట్ ఏరియా ఆసుపత్రి నర్సీపట్నం సహకారంతో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే రోగులతో, రోగులకు సంరక్షణ చేసేవారు, పీహెచ్సీ డాక్టర్లు . ఎం ఎల్ హెచ్ పి లు, ఏ ఏ ఎన్ ఎం,ఆశాలతో వ్యాధుల నియంత్రణ గూర్చి సలహాలు తీసుకొని టెలిమెడిసిన్ ద్వారా ఆరోగ్య సేవలు ఎలా పొందుకోవచ్చు అనేదాని పై "కో డిజైన్ వర్క్ షాపు"నిర్వహించడమైనది. ఇందులో సెంటర్ ఫర్ క్రానిక్ డిసీజ్ కంట్రోల్ నుండి డాక్టర్ బాలాజీ,నిక్కీపాండే, డాక్టర్ స్వాతి, డాక్టర్ శిశిరెండు మరియు టీం పాల్గొనడం జరిగినది.

### సమస్యలు పరిష్కారం చూపకుండా

# మిట్టల్ స్టీల్ ప్లాంట్ ప్రజాభిప్రాయ సేకరణ ఎలా నిర్వహిస్తారు?





**నక్కపల్లి, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** వివాహం అయిన ఆడ పిల్లలకు ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ నిర్వాసితులలో వివాహం అయిన ఆడపిల్లలు, వారు తల్లులు ధర్నా నిర్వహించారు.సోమవారం నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ నరసింహామూర్తికి వినతి పత్రం అందజేసారు.ఈ సందర్భంగా తహశీల్దార్ నరసింహామూర్తి వెంటనే వివాహం అయిన ఆడ పిల్లలకు సంబంధించిన ప్యాకేజీ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం చేయకుండా సెప్టెంబర్ 27 ప్రభుత్వం ఆర్సెలార్ మిట్టల్,నిప్పన్ స్టీల్ ప్లాంట్ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. నిర్వాసితులకు అందరికీ ప్యాకేజీ చెల్లించలేదన్నారు. ప్యాకేజీ పెంచమని నిర్వాసితులు పోరాడుతున్న ప్రభుత్వం స్పందించకుండా నిర్వాసితులతో సంప్రదించండి ఏక పక్షంగా నిర్ణయం తీసుకుని 8,98,000 రూపాయలు మాత్రమే ప్యాకేజీ ప్రకటించడం 2013 భూ సేకరణ చట్టాన్ని ఉల్లంఘించి దమేనని,వివాహమైన ఆడ పిల్లలకు ప్యాకేజీ ఇస్తామని ఆనాడు భూ సేకరణ గ్రామ సభలలో హామీ ఇచ్చిన అధికారులు మాటలు నేటి అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేద న్నారు. ఈ సమస్యలు పరిష్కారం చేయకుండా సెప్టెంబర్ 27 ఆర్సెలార్ మిట్టల్,నిప్పన్ స్టీల్ ప్లాంట్ కొరకు ఏవిధంగా ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలోయు.రమేష్,పి.వాణి,టి.వెంకటలక్ష్మి,పి.శ్రీదేవి, ఎం.నాగదుర్గ, ఎం.కుమారి,ఎస్.నూకరత్నం,పి.సూర్యవతి తదితరులు పాల్గొన్నారు

# హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందాలు రద్దు చేయాలి

## - బడా మెగా కంపెనీ దిష్టిబొమ్మ దగ్ధం
## - అడవి జోలికి వస్తే ఖబడ్దార్



**అరకులోయ, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం అదాని,నవయుగ మెగా కంపెనీలతో కుదుర్చుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేసింది. అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకులోయ మండలం, లోతేరు,తోరడంవలస మారుమూల గ్రామాల్లో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా ఆదివాసులు పెద్ద ఎత్తున సోమవారం ర్యాలీ నిర్వహించారు.ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో తోరడంవలస గ్రామం వద్ద ప్రారంభమైన భారీ ర్యాలీ నినాదాలతో లోతేరు గ్రామపంచాయతీ కేంద్రం వరకు కొనసాగింది. ర్యాలీ అనంతరం లోతేరు గ్రామంలో ఆదివాసులు మానవహారంగా ఏర్పడి అదాని,నవయుగ కంపెనీల దిష్టిబొమ్మలకు పాదరక్షలతో కొట్టి దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పోరాట కమిటీ కో కన్వీనర్ కిల్లో.నోబో అధ్యక్షతన జరిగిన సభలో ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పాచిపెంట.అప్పలనరస,ఈ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో. సురేంద్ర,అల్లూరి జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ మాట్లాడుతూ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కార్పొరేట్ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలు రద్దు చేయకపోతే ఆదివాసుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. రాజ్యాంగబద్ధంగా ఆదివాసులకు సంక్రమించిన హక్కులు,చట్టాలను ఉల్లంఘించి అడవి,భూమి, గ్రామాలను జల సమాధి చేయవద్దని వారు విజ్ఞప్తి చేశారు.అనంతగిరి మండలం లోని గుజ్జెలిలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ప్రభుత్వం ఏకపక్షంగా కార్పొరేట్ కంపెనీలతో ఒప్పందం చేసుకోవడం రాజ్యాంగ విరుద్ధమని వారు పేర్కొన్నారు.ఆదివాసుల మనుగడనే ప్రశ్నించే ఈ హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల ఆదివాసులంతా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మొండిగా గుజ్జలి లో హైడ్రో పవర్ ప్రాజెక్టు 1400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 2400 మెగావాట్లకు పెంచడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివాసుల మనోభావాలకు కనీసం గౌరవం ఇవ్వకుండా,గ్రామసభ తీర్మానం లేకుండా,పెసా కమిటీ ఆమోదం తీసుకోకుండా హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఎలా నిర్మిస్తారని వారు ప్రశ్నించారు.గుజ్జెలి పేరుతో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మించే ఎగువ డ్యామ్ వల్ల మండలంలోని లోతేరు, ఇరిగాయి పంచాయతీలకు చెందిన లోతేరు,కాగువలస, తోరడంవలస,దూద్కొండి, ముసిరిగుడ,అంటిపర్తి,దడ దడ వలస,అడారి,ధనసాని వలస,తాంగులబెడ్డ, ఒల్డి పనస,మొర్రిగుడ తదితర గ్రామాలతో పాటు మన్యం పార్వతీపురం జిల్లా, పాచిపెంట ప్రాంతంలోని వందలాది గ్రామాలు సర్వ నాశనమవుతాయని వారు వాపోయారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణంపై ఆదివాసులు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో కార్పొరేట్ కంపెనీలతో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దుచేసి అభం శుభం తెలియని అమాయక గిరిజనులను కాపాడాలని అప్పలనరస,సురేంద్ర, బాలదేవ్ కోరారు.

## పీజీఆర్ఎస్ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

### ఆర్డీవో వివి రమణ



**నర్సీపట్నం, సెప్టెంబరు 8, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో భాగంగా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు పరిష్కారం చూపడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సమస్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని న్యాయబద్ధంగా డాక్యుమెంట్స్ కలిగివున్న వ్యక్తులకు న్యాయం జరిగేలాగా చర్యలు తీసుకోవాలని అధికారులను లను ఆర్డిఓ వి వి రమణ ఆదేశించారు. వచ్చిన ప్రతి ఫిర్యాదుకు జవాబు చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. నర్సీపట్నం డి డి ఓ నాగలక్ష్మి తో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు. పరిష్కార వేదికకు 22 ఫిర్యాదులు వచ్చాయని అధికారులు తెలిపారు . భూ సమస్యలు సరిహద్దు తగాదాలు పై ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. గొడవలతో ఉన్న భూములు పరిష్కారం కాని సమస్యలు తరచుగా వస్తున్నాయని వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రజలు అందించే వినతులను సమస్య పూర్వాపరాలు తెలుసుకొని ఫిర్యాదుదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆర్డీవో అధికారులను ఆదేశించారు. కాగా సోమవారం నాటి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులలో భూ సమస్యలు. సరిహద్దు తగాదాలు ఉన్నాయి. రోడ్డు అక్రమణా. రేషన్ కార్డులు తప్పులు కుటుంబ గొడవలు. సంక్షేమ పథకాల కోసం ఫిర్యాదులు స్వల్పంగా వచ్చాయి. పి జి ఆర్ ఎస్ కు. దిగువ స్థాయి సిబ్బందిని పంపించి అధికారులు డుమ్మా కొడుతున్నట్లు తెలుస్తుంది కొన్ని డిపార్ట్మెంట్లు అధికారులు రాకుండా వారి అసిస్టెంట్లను పంపించి తూతూ మంత్రంగా హాజరవుతున్నారు అని తెలిసింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్టీ కమిషన్ సభ్యుడికి అభినందనల వెల్లువ



**అరకులోయ, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో. సాయిరాంకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తెలుగుదేశం పార్టీనే నమ్ముకుని ఆపార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న తెలుగు యువత గిరిజన నాయకుడు కిల్లో. సాయిరాంను కూటమి ప్రభుత్వం ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడిగా నియమించింది.ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడికి తెలుగుదేశం,జనసేన, భారతీయ జనతా పార్టీల నాయకులు,గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయులు,ప్రజా సంఘాల నిర్వాహకులు, గిరిజనులు అభినందనలతో ముంచెత్తుతున్నారు.ప్రతిరోజు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడికి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సన్మానించడం కనిపిస్తోంది.ఇందులో భాగంగానే ఆదివాసీ పరిరక్షణ సమితి అధ్యక్షుడు చట్టు. మోహన్ సమితి కార్యనిర్వహక సభ్యులతో కలిసి రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కిల్లో. సాయిరాంకు సోమవారం ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా గిరిజనుల హక్కులు,చట్టాలను పరిరక్షించాలని, రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన చట్టాలు. హక్కులను సమర్ధవంతంగా అమలయ్యేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడిని ఆదివాసీ పరిరక్షణ సమితి అధ్యక్షుడు చట్టు.మోహన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ పరిరక్షణ సమితి కార్యనిర్వాహక సభ్యులు సమర్ధి.నరేష్,కొర్రా.ప్రసన్న కుమార్,మొష్య,రాజు, మొష్యా.దాసు,సుంకరి. కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులందరికీ యూరియా అందిస్తాం

### - మండల ప్రత్యేక అధికారి మంజులా వాణి



**దేవరాపల్లి, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** రైతులందరికీ యూరియా అందిస్తామని, ఎటువంటి ఇబ్బందులు పడవద్దని మండల ప్రత్యేక అధికారి మంజులవాణి అన్నారు. ముందుగా ఇచ్చిన టోకెన్ల ప్రకారం మండలం లోని ఏ. కొత్తపల్లి, తారువ గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల వద్ద సోమవారం యూరియా పంపిణీ చేశారు. మండల వ్యవసాయ అధికారి ఎల్వైకాంతమ్మ తో కలిసి సోమవారం రైతులు యూరియా బస్తాలు తీసుకుంటున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం వ్యవసాయ అధికారి ఎల్ వై కాంతమ్మ రైతులతో మాట్లాడుతూ మీకు ఇంకా ఎంత యూరియా కావాలి, ఇంకా యూరియా తీసుకోలేని వారు ఎంతమంది ఉన్నారు, ఒక రైతు ఎకరానికి ఎన్ని దఫాలు ఎన్ని కేజీల యూరియా వేస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. తారువ లో నాలుగు టన్నులు, ఏ. కొత్తపల్లిలో ఆరు టన్నులు యూరియా పంపిణీ చేయడం జరిగిందన్నారు. తిమిరాం, మామిడిపల్లి, రైవాడ, కాశీ పురం గ్రామాల్లో రైతులందరికీ టోకెన్లు ఇవ్వడం జరుగుతుంది అని, చిననందిపల్లి గ్రామంలో రైతులకు టోకెన్లు ఇవ్వడం పూర్తయిందని మంగళవారం నుంచి యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. విడతల వారీగా అన్ని గ్రామాల రైతులకు యూరియా అందించడం జరుగుతుందన్నారు.

## అచ్చుతాపురం నుండి సిఐటియు జిల్లా కమిటీకి ఆరుగురు ఎన్నిక




**అచ్చుతాపురం, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా సిఐటియు మహాసభలో అచ్చుతాపురం మండలం నుంచి ఆరుగురు ప్రతినిధులు జిల్లా కమిటీలో ఎన్నికైనారు.ఈ నెల 6, 7 చోడవరంలో జరిగిన మహాసభలో ఈ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. నూతన జిల్లా కార్యదర్శిగా ఆర్. రాము ఎన్నికైనారు. జిల్లా కమిటీ సభ్యులుగా కే. సోమునాయుడు, కర్రీ నాయుడు (ఆటో), ఏ. నాగేశ్వరరావు (పంచాయతీ), రాజన్న సత్తిబాబు (ముఠా), పి. నారాయణమ్మ (అంగన్వాడి) ఎన్నికైనారు. కొత్త కమిటీ రాబోయే మూడు సంవత్సరాల పాటు అచ్చుతాపురం ఎస్.ఈ.జెడ్ మరియు సమీప ప్రాంతాలలోని బ్రాండిక్స్, ఫార్మా, ఇతర పరిశ్రమల కార్మికులు, అసంఘటిత రంగం వారు, వలస కార్మికులు మరియు స్కీం వర్కర్ల సమస్యలపై దృష్టి సారించనుంది. వారి సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు మరియు పోరాటాలు నిర్వహించడానికి కమిటీ నాయకులు ప్రతిపాదించారు.

## భవ్యంగా కోటబొమ్మాళి కొత్తమ్మ తల్లి జాతర

### మంత్రి అచ్చెన్నాయుడు



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళిలో కొలువైన కొత్తమ్మ తల్లి జాతరను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించిన నేపథ్యంలో ఈసారి కూడా సెప్టెంబర్ 23 నుంచి 25 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డి సమక్షంలో జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ – “అమ్మవారి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రముఖ ఆలయాల తరహాలో క్యూలైన్లు ఏర్పాటు చేయాలి. ఉచిత దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు ఉండాలి. శోభాయాత్ర, గ్రామీణ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎగ్జిబిషన్, ఫైర్వర్క్స్, హెలికాప్టర్ రైడింగ్ వంటి కార్యక్రమాలను భవ్యంగా నిర్వహించాలి. ఆలయానికి రంగులు వేయడం నుంచి కొత్తపేట వరకు విద్యుత్ అలంకరణ ఆకర్షణీయంగా ఉండాలి. ఆహ్వానాలు అందరికి చేరేలా చూడాలి. రోజూ 25 వేల మందికి అన్నదానం మజ్జిగతో కలిపి నిర్వహించాలి. చిన్నపిల్లలకు పాలు, భక్తులకు మంచినీరు అందించాలి. క్యూలైన్లు, బారికేడ్లు, టెంట్లు, లౌడ్‌స్పీకర్లు, డ్రోన్ కెమెరాలు, ఎల్‌ఈడి స్క్రీన్లు, ఆన్‌లైన్ సిస్టమ్, శానిటేషన్, మెడికల్ క్యాంపులు, ఫైర్ ఇంజిన్లు, ఆర్టీసీ ప్రత్యేక బస్సులు, పోలీసు బందోబస్తు అన్నీ విభాగాల సమన్వయంతో జరిగేలా చూడాలి. జాతరలో నిర్బంధ వసూళ్లు జరగకుండా దేవాదాయ శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. గత సంవత్సరం లాగానే ఈసారి కూడా భక్తులకు ఏ మాత్రం ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలి” అని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ జాతర విజయవంతం కావడానికి విభాగాల వారీగా అధికారులకు బాధ్యతలు కేటాయించినట్లు వివరించారు. మొత్తం కార్యక్రమానికి టెక్కలి ఆర్డీవోను ఇన్‌చార్జ్‌గా నియమించామని, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పర్యవేక్షణ బాధ్యతలు టెక్కలి ఎస్డీపీవోకు అప్పగించినట్లు తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ కింజరాపు హరిప్రసాద్, బోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో శక్తి యాప్‌తో ఆసరా..




**టెక్కలి, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** టెక్కలి మండల కేంద్రంలోని విశ్వ జ్యోతి డిగ్రీ కళాశాలలో సోమవారం శక్తి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టీం ఇన్చార్జ్ హెచ్ సి గిరిధర్ ఆధ్వర్యంలో శక్తి ఆప్ ఉపయోగాలు పనిచేయు విధానాన్ని విద్యార్థులకు వివరించారు. శక్తి యాప్ డౌన్లోడ్ కార్యక్రమం విద్యార్థులచే నిర్వహించారు. సైబర్ క్రైమ్, పోక్సో చట్టం, ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శక్తి యాప్ ప్రతి మహిళా చరవాణిలో ఉండాలని విజ్ఞప్తి చేశారు. మహిళలకు ఆపద సమయంలో ఆసరాగా నిలుస్తుందని టీం సభ్యులు వివరించారు. టోల్ ఫ్రీ నెంబర్లు పనితీరు అవి పని చేయు విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, పోలీసు అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదాత పోరు పోస్టర్‌ను ఆవిష్కరణ



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** ఈనెల 9 వ తేదీ మంగళవారం టెక్కలిలో రైతు సమస్యలపైన యూరియా కొరతపై జరుగు రైతు ర్యాలీకి సంబంధించి అన్నదాత పోరు పోస్టర్ ను సోమవారం కోటబొమ్మాళి మండల వైఎస్సార్సీపీ నాయకులు ఆవిష్కరించారు. వైయస్సార్సీపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గం ఇంచార్జ్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10 గంటలకు టెక్కలి అంబేద్కర్ జంక్షన్ నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఆర్డిఓ కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందని, రైతు సమస్యల పైన యూరియా కొరత పైన రైతాంగానికి అండగా ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్సీపీ నాయకులు తెలిపారు. కోటబొమ్మాళి మండలంలోని రైతులు, వైఎస్సార్ సీపీ నాయకులు, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు, బూత్ కమిటీ కన్వీనర్లు, పంచాయితీ కమిటీ నాయకులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీ అనుబంధ విభాగాల సభ్యులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు అన్నెపు రామారావు , మండల పార్టీ అధ్యక్షులు హేమ సుందర్ రాజు , యంపీపీ ఉమా మల్లయ్య , జెడ్పీటీసీ దుబ్బ వెంకట్రావు , నియోజకవర్గ బూత్ కమిటీల అధ్యక్షులు వినోద్, బిసి సెల్ అధ్యక్షులు పేడాడ వెంకటరావు, వాలంటీర్లు విభాగం అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, వైస్ యంపీపీ దుక్క రోజా రామకృష్ణ, జిల్లా సెక్రటరీలు, సర్పంచ్లు, ఎమ్పీటీసిలు, మండల విభాగాల అధ్యక్షులు కాళ్ళ సంజీవ్, కవిటి రామరాజు, విశ్వనాథ రెడ్డి, గణపతి స్వామి, పంకు రామం చిరంజీవి , తలగాన గణపతి , శివారెడ్డి , సతీష్ , పొన్నాడ మోహన్ , కొండాల సిమ్మయ్య , తులసి నాయుడు , దామోదర్ , రాము తదితరులు పాల్గొన్నారు.

## రైతు పోరు విజయవంతం చేయండి

### - జడ్పిటిసి పాల వసంత రెడ్డి



**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వైఎస్సార్సీపీ టెక్కలి నియోజకవర్గం ఇంచార్జ్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్న రైతు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైయస్సార్సీపి సంతబొమ్మాళి జడ్పిటిసి పాల వసంత రెడ్డి వైయస్సార్సీపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వసంత రెడ్డి మాట్లాడుతూ రైతులకు సకాలంలో యూరియా అందించలేని స్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రైతులకు ఏ కష్టం రాకుండా జగన్మోహన్ రెడ్డి అండగా నిలచారన్నారు. రైతుల సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేందుకే రైతు పోరు నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించి ఆర్డీవోకు వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, గ్రామ కమిటీ సభ్యులు, రైతులు,వైయస్సార్సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# రైతు ప్రయోజనమే ప్రభుత్వ ప్రాధాన్యం

### : వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు
### - ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు
### - ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 8, మేజర్‌న్యూస్:** రైతులు ఎరువుల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన తెలిపారు. తండేం వలసలోని రైతు సేవా కేంద్రంలో ఎరువులు పంపిణీ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి ఈ మేరకు మాట్లాడారు. ప్రస్తుతం జిల్లాలో 23 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని, త్వరలో మరో 3 వేల మెట్రిక్ టన్నులు రానున్నాయని తెలిపారు. రాబోయే రబీ సీజన్‌కు కూడా రాష్ట్రానికి 9.50 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను కేటాయించడానికి కేంద్రం అంగీకరించిందని, కాబట్టి రబీ కోసం ఇప్పుడే ఎరువులు నిల్వ చేసుకోవాల్సిన అవసరం లేదని రైతులకు సూచించారు.

యూరియా వాడకంపై హెచ్చరికలు

వరి పంటలో యూరియా వాడకంపై మంత్రి అచ్చెన్నాయుడు కీలక సూచనలు చేశారు. పంటకు మూడు సార్లు, ఒక్కోసారి 25 కిలోలకు మించి యూరియా వేయకూడదని హెచ్చరించారు. అధికంగా వాడితే ఆరోగ్యపరమైన ప్రమాదాలు ఉంటాయని చెప్పారు. దీనికి ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వాడాలని, ముఖ్యంగా రెండో దశలో దీనిని ఉపయోగించాలని సూచించారు. ఎవరైనా ప్రైవేట్ డీలర్లు ఎరువులతో పాటు ఇతర వస్తువులను బలవంతంగా అమ్మడానికి ప్రయత్నిస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని రైతులకు మంత్రి పిలుపునిచ్చారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక ఫోన్ నెంబర్ ఏర్పాటు చేశామని తెలిపారు. కర్నూలులో ఉల్లి ధరలు పడిపోకుండా కిలో రూ.12కి ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని, ఇది రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తే అధిక దిగుబడి సాధించవచ్చని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ గందరగోళం సృష్టించే వారి మాటలు నమ్మకూడదని హెచ్చరించారు. ప్రతి హామీని నెరవేర్చుతున్న ప్రభుత్వం మాదే. గత ఏడాది కాలంలోనే తండెం వలస గ్రామంలో కోట్ల రూపాయలతో రహదారులు వేశామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో సాయి ప్రత్యూష, పీఎసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరిప్రసాద్, జిల్లా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాథ స్వామి, తహసీల్దార్ గణపతి, ఎంపీడీవో శైలజ, మాజీ ఎంపీపీ గొండు జగన్నాథరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.